# మన నేషనలిస్ట్ వాయిస్

తెలుగు దిన పత్రిక

RNI : TGTEL/25/A4284

www.manananationalistvoice.com epaper.manananationalistvoice.com

ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 206 | 01 శనివారం, ఆగస్టు 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-

హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ణ, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం



రిపోర్టర్లు కావలెను

మన నేషనలిస్ట్ వాయిస్ తెలుగు దిన పత్రిక

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న నేషనలిస్ట్ వాయిస్ మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది. రిపోర్టర్లు కావాలి.

ఇంకెందుకు ఆలస్యం...

9666023180.8096660656 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.




## ఆయిల్ పామ్ విస్తరణలో అలసత్వం సహించం

లక్ష్య సాధనలో విఫలమైన కంపెనీలపై కఠిన చర్యలు

ఇప్పటికే కంపెనీలకు పలుమార్లు నోటిసులు

పురోగతి లేని కంపెనీలను తొలగించడానికైనా ప్రభుత్వం సిద్ధం.

ప్రతి రైతుకు సకాలంలో మొక్కల పంపిణీ

క్షేత్రస్థాయిలో సాంకేతిక సహాయం అందాలి

కంపెనీల పనితీరుపై మంత్రి తీవ్ర అసంతృప్తి

**హైదరాబాద్,జూలై31నేషనలిస్ట్ వాయిస్**

తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఆయిల్ పామ్ సాగు విస్తరణ కార్యక్రమంలో నిర్లక్ష్యం, అలసత్వానికి ఎట్టి పరిస్థితుల్లోనూ తావులేదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల సాధనలో విఫలమవుతున్న ఆయిల్ పామ్ కంపెనీలపై కఠిన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ సెక్రటరీ కె. సురేంద్ర మోహన్‌ను ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలో ఆయిల్ పామ్ కంపెనీల ప్రతినిధులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు.

## తానొక ఆప్త మిత్రున్ని, ఉద్యమ సహచరున్ని కోల్పోయా

పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం పట్ల కేసీఆర్ సంతాపం

పార్టీ అండగా ఉంటుందని చెప్పిన బీఆర్ఎస్ అధినేత

**హైదరాబాద్,జూలై31నేషనలిస్ట్ వాయిస్**



పెద్ది మృతితో తానొక ఆప్త మిత్రున్ని ఉద్యమ సహచరున్ని కోల్పోయానని బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేసారు. కుటుంబ సభ్యులకు పార్టీ కార్యకర్తలకు పెద్ది అభిమానులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. పెద్ది కుటుంబానికి పార్టీ అండగా ఉంటుంది...

మిగతా 2లో

## ఆగస్ట్ చివరలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణాలకు శ్రీకారం

ఇందిరమ్మ టవర్స్‌కు టెండర్ ప్రారంభం

రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**హైదరాబాద్,జూలై31నేషనలిస్ట్ వాయిస్**



ఇందిరమ్మ టవర్స్ నిర్మాణాలకు ఆగస్టు చివరి వారంలో శ్రీకారం చుడతామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. క్యూర్ లో ఇందిరమ్మ టవర్స్ టెండర్ పక్రియ ప్రారంభం చేస్తామన్నారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. తొలి విడతలో 16 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇళ్ల నిర్మాణం చేపడతామని తెలిపారు. మరో 4 నియోజకవర్గాల్లో స్థలాల గుర్తింపు పూర్తయిందని చెప్పారు. లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని పునరుద్ఘాటించారు. ఆగస్టు 10వ తేదీ తర్వాత ఈ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం లేదన్నారు.

మిగతా 2లో



## తెలంగాణలో ఫ్యామిటీ సర్టిఫికెట్ జారీని ప్రారంభించిన డిప్యూటి సిఎం భట్టి

**హైదరాబాద్,జూలై31నేషనలిస్ట్ వాయిస్**

తెలంగాణ ప్రజలకు ప్రభుత్వం కొత్త సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. రాష్ట్రంలో ఫ్యామిలీ సర్టిఫికెట్ జారీ పక్రియ ప్రారంభమైందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. ఇకపై కుటుంబ సభ్యుల సమాచారం.. వారి పూర్తి వివరాలతో కూడిన ఫ్యామిలీ ధ్రువపత్రాలను తహశీల్దార్ కార్యాలయాలు, మీ సేవా కేంద్రాల ద్వారా పొందవచ్చని తెలిపారు.

మిగతా 2లో

## ప్రధాని మోడీ వీడియో మార్ఫింగ్

మెటాపై సైబర్ క్రైమ్ పోలీసుల కేసు

పులువురు సోషల్ మీడియా యూజర్లపైనా కేసు

**హైదరాబాద్,జూలై31నేషనలిస్ట్ వాయిస్**

భారత ప్రభుత్వం, ప్రముఖ సోషల్ మీడియా దిగ్గజం 'మెటా' మధ్య కొనసాగుతున్న వివాదం మరింత ముదిరింది. కేంద్ర మంత్రిత్వ శాఖ గురువారం మెటాకు మరోసారి నోటీసులు జారీ చేయగా,




తాజాగా హైదరాబాద్ పోలీసులు కూడా రంగంలోకి దిగారు. మెటా ఇండియా హెడ్ అరుణ్ శ్రీనివాస్‌తో పాటు పలువురు సోషల్ మీడియా యూజర్లపై హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమో దు చే శారు.

మిగతా 2లో

## కొత్తగా రూ.4.5 లక్షల కోట్ల విలువైన పథకాలు, ప్రాజెక్టులు

ప్రధానమంత్రి సూర్య సరోవర్ యోజనకు 5,070 కోట్లు

పిఎం కిసాన్ సమ్మాన్ నిధికి 3,15,614 కోట్ల రూపాయలు

కేబినేట్ నిర్ణయాలను వెల్లడించిన అశ్వినీ వైష్ణవ్

**న్యూఢిల్లీ,జూలై31నేషనలిస్ట్ వాయిస్**

కేంద్ర కేబినెట్ నేడు రూ.4.5 లక్షల కోట్ల విలువైన పథకాలు, ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. ఈ వివరాలను మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. మొత్తం 4,50,988 కోట్ల రూపాయల కేటాయింపునకు కేబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు. ప్రధాన మంత్రి సూర్య సరోవర్ యోజనకు 5,070 కోట్ల రూపాయలు కేటాయించామని చెప్పారు. ఇప్పటికే తలసరి సౌర విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంలో భారత్ మొదటి స్థానంలో ఉందని మంత్రి అన్నారు. ఈ పథకం కింద డ్యామ్‌లు, సరస్సులపై ఫ్లోటింగ్ సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసి 5000 మెగా వాట్స్ విద్యుత్ ఉత్పత్తి చేసేలా లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామని అన్నారు.



రాబోయే ఐదేళ్లల్లో ఎలోటింగ్ సోలార్ ప్యానెల్ విద్యుత్ ఉత్పత్తిని 7 రెట్లు పెంచుతామని చెప్పారు.

## పివోకెలో పాక్ ఆర్మీ దాడులు

తీవ్రంగా ఖండించిన భారత్

**న్యూఢిల్లీ,జూలై31నేషనలిస్ట్ వాయిస్**

పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లో పాకిస్థాన్ ఆర్మీ దాడులపై భారత్ తీవ్ర స్థాయిలో స్పందించింది. పౌరులపై పాకిస్థాన్ అరాచకాలను భారత్ ఖండించింది. పీఓకేలో దాడులను అంతర్జాతీయ సమాజం పరిశీలించాలని విజ్ఞప్తి చేసింది. పాకిస్థాన్‌ను జవాబుదారీగా చేయాలని భారత్ పిలుపునిచ్చింది. స్థానిక మానవ హక్కుల సంఘాలు, జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ తెలిపిన వివరాల మేరకు.. జులై 27, 28 తేదీల్లో రావల్‌కోట్, మీర్‌పూర్, కోట్లి, ముజఫరాబాద్ సహా పలు ప్రాంతాల్లో ప్రజలు శాంతియుతంగా లాంగ్ మార్చ్ నిర్వహిస్తుండగా పాక్ ఆర్మీ విచక్షణారహితంగా కాల్పులు జరిపింది. ఈ కాల్పుల్లో 40 మందికి పైగా నిరసనకారులు ప్రాణాలు కోల్పోయారు. 100 మందికి పైగా గాయపడ్డారు. పాక్ ఆర్మీ వందలాది మందిని అక్రమంగా అరెస్ట్ చేసి జైళ్లకు తరలించింది.

## అమెరికా మార్కెట్ చరిత్రలో మైక్రోసాఫ్ట్ రికార్డు

450 బిలియన్ డాలర్లు పెరిగిన మార్కెట్ విలువ

**న్యూయార్క్,జులై31నేషనలిస్ట్ వాయిస్**



అమెరికా మార్కెట్ చరిత్రలోనే మునుపెన్నడూ లేని ఒక అద్భుతమైన రికార్డు నమోదైంది. టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ ఏకంగా ఒక్క రోజులోనే తన మార్కెట్ విలువకు దాదాపు 450 బిలియన్ డాలర్లు అంటే సుమారు రూ.39 లక్షల కోట్లు పెంచుకుని సరికొత్త చరిత్ర సృష్టించింది.వాల్ స్ట్రీట్ ట్రేడింగ్ చరిత్రలో ఏ ఒక్క నమోదిత కంపెనీ కూడా ఒక్క రోజు ఈ స్థాయిలో మార్కెట్ విలువను పెంచుకోలేదు. ఈ సంచలన ర్యాలీతో మైక్రోసాఫ్ట్.. ప్రముఖ ఏఐ చిప్‌మేకర్ 'ఎన్విడియా' ను వెనక్కి నెట్టి ప్రపంచంలోనే అత్యంత విలువైన పబ్లిక్ లిస్టెడ్ కంపెనీగా మళ్లీ తన స్థానాన్ని కైవసం చేసుకుంది. త్రైమాసిక ఆర్థిక ఫలితాల వెల్లడి తర్వాత మైక్రోసాఫ్ట్ షేర్లు ఒక్కసారిగా 9 శాతం పెరిగాయి.

మిగతా 2లో



## ఉపాధి, ఉద్యోగాల కల్పనపై దృష్టి

టామ్‌కాంకు కొత్త బాధ్యతలు అప్పగింత

డ్రైవింగ్, విదేశీ ఉద్యోగాలకు ప్రత్యేక శిక్షణ

స్కిల్ యూనివర్సిటీలో రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు

అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్,జూలై31నేషనలిస్ట్ వాయిస్**

టామ్‌కాంకు కొత్త బాధ్యతలు అప్పగిస్తున్నట్లు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. పాస్‌పోర్టు నుంచి ఉద్యోగం వరకు సేవలు అందజేయాలని సూచించారు. విదేశీ ఉద్యోగాల కోసం టామ్‌కాం, మ్యాన్‌పవర్ కంపెనీలతో ఒప్పందాలు చేసుకున్నట్లు తెలిపారు. యువత ఉపాధి, నైపుణ్యాలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో యువత ఉపాధి, నైపుణ్యాలపై శక్తి శాఖ అధికారులతో సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు పలు అంశాలపై కీలక ఆదేశాలు జారీ చేశారు. విదేశాలకు వెళ్లే కార్మికుల పూర్తి వివరాలను నమోదు చేయాలని సీఎం మార్గనిర్దేశం చేశారు. టామ్‌కాంకు మాజీ ఐఎఫ్ఎస్ అధికారిని సీఈవోగా నియమిస్తామని అన్నారు.డ్రైవింగ్, విదేశీ ఉద్యోగాలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. జర్మన్, జపనీస్, కొరియన్ సహా విదేశీ భాషలకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.



## నాంపల్లి ఎసిబి కోర్టుకు హాజరైన కెటిఆర్

ఫార్ములా ఈ రేస్ కేసు తదుపరి విచారణ 25కు వాయిదా

**హైదరాబాద్,జూలై31నేషనలిస్ట్ వాయిస్**

ఫార్ములా-ఈ రేస్ కేసు విచారణలో భాగంగా నాంపల్లి ఏసీబీ కోర్టులో శుక్రవారం విచారణ జరిగింది.

మిగతా 2లో



## మీ రాక కోసం ఎదురుచూస్తున్నాం మోదీజీ

ప్రధాని ట్వీట్‌ను రీ ట్వీట్ చేసిన చంద్రబాబు

**అమరావతి,జులై 31నేషనలిస్ట్ వాయిస్**

ఉత్తరాంధ్ర అభివృద్ధిలో కీలక మైలురాయిగా నిలవనున్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి.

మిగతా 2లో

# శాకాంబరి దేవీగా దర్శనమిచ్చిన వాసవీమాత

- కూరగాయలతో అమ్మవారి విశేష అలంకరణ

- భక్తిశ్రద్ధలతో ఆషాఢ మాసం మూడో శుక్రవారం వేడుకలు

**పెబ్బేరు జులై31 నేషనలిస్ట్ వాయిస్**

వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలోని శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఆషాఢ మాసం మూడో శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అమ్మవారిని శాకాంబరి దేవీ అలంకరణలో విశేషంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. దీంతో ఆలయం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడింది. ఆలయ అర్చకులు కిట్టు స్వామి ఆధ్వర్యంలో తెల్లవారుజామునే అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి మహా మంగళహారతి సమర్పించారు. ఆషాఢ మాసంలో శాకాంబరి దేవీ అలంకరణకు ఉన్న ప్రత్యేకతను దృష్టిలో ఉంచుకుని పట్టణ ఆర్యవైశ్యులు పెద్ద ఎత్తున కూరగాయలను ఆలయానికి తీసుకువచ్చారు. వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలు, పండ్లతో అమ్మవారి ఉత్సవమూర్తిని అత్యంత సుందరంగా అలంకరించారు. ముఖ్యంగా ఆర్యవైశ్య మహిళలు, యువతులు భక్తిశ్రద్ధలతో పాల్గొని కూరగాయలను కళాత్మకంగా అమర్చి చిన్నమ్మవారికి శాకాంబరి దేవీ రూపాన్ని తీసుకువచ్చారు. కూరగాయలతో చేసిన ప్రత్యేక అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. అమ్మవారి దర్శనం కోసం వచ్చిన భక్తులు అలంకరణను వీక్షిస్తూ ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారు. సాయంత్రం ఆలయంలో ప్రత్యేకంగా కుంకుమార్చన, లలితా సహస్రనామ పారాయణం, వాసవి మాతా పారాయణం నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఉత్సవమూర్తిని పల్లకిలో కొలువుదీర్చి ఆలయ పరిసరాల్లో పల్లకీసేవ నిర్వహించారు. అర్చకులు అమ్మవారికి మహా మంగళహారతి ఇచ్చి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా అర్చకులు ఆషాఢ మాసం, శాకాంబరి దేవీ అలంకరణకు ఉన్న ఆధ్యాత్మిక ప్రాధాన్యతను భక్తులకు వివరించారు. ప్రకృతి, పంటలు, ఆహార సమృద్ధికి ప్రతీకగా శాకాంబరి దేవిని ఆరాధించడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని అమ్మవారిని ప్రార్థించారు.



కార్యక్రమంలో మహిళలు, యువతులు, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు, భక్తులు కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# మరో వారం రోజుల్లో పెద్దమందడివనపర్తి రూ.40 కోట్ల రహదారి పనులు ప్రారంభం

సాంకేతిక కారణాలతో ఇన్నాళ్లు జాప్యం

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో జాప్యం సహించం...

మహిళా సంఘాల రుణాల మంజూరులో నిర్లక్ష్యంపై ఏపీఎంపై ఎమ్మెల్యే ఆగ్రహం

కేవలం 30 నెలల్లో విద్యుత్ శాఖ ద్వారా రూ.140 కోట్ల అభివృద్ధి పనులు... మరో రూ.40 కోట్ల పనులకు శ్రీకారం

ఇంకుడు గుంతలు, ఫామ్ పాండ్లు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

ప్రభుత్వం ప్రజల కోసం చిత్తశుద్ధితో పనిచేస్తోంది... అధికారులు కూడా అదే నిబద్ధతతో పనిచేయాలి

**నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి**

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను గ్రామస్థాయిలో ప్రజలకు సకాలంలో అందించడంలో నిర్లక్ష్యం ప్రదర్శించే అధికారులను ఉపేక్షించబోమని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి హెచ్చరించారు. ప్రతి శాఖ ప్రజలకు జవాబుదారీతనంతో పనిచేయాలని, ప్రభుత్వ పథకాల అమలులో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు శుక్రవారం పెద్దమందడి మండల రైతువేదికలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే శాఖల వారీగా సమీక్ష నిర్వహించి అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.రూ.40 కోట్ల పెద్దమందడివనపర్తి రహదారి పనులు వారం రోజుల్లో ప్రారంభం పెద్దమందడివనపర్తి ప్రధాన రహదారి నిర్మాణానికి రూ.40 కోట్లు మంజూరైనప్పటికీ పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ శాఖల మధ్య నెలకొన్న సాంకేతిక కారణాల వల్ల పనుల్లో జాప్యం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. సంబంధిత శాఖలతో సమన్వయం చేసి సమస్యలను పరిష్కరించినట్లు వెల్లడించిన ఆయన, మరో వారం రోజుల్లో రహదారి నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని ప్రకటించారు.వ్యవసాయ శాఖ రైతులకు మరింత చేరువ కావాలి వ్యవసాయ శాఖ సమీక్షలో రైతులు యూరియా బుకింగ్ సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సభ్యులు ప్రస్తావించారు యాప్‌లో బుక్ చేయగానే కొన్ని సెకన్లలోనే "నో స్టాక్" అని చూపించడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొంటూ, ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు రైతులకు అవసరమైన ఎరువులు, సేవలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని వేగవంతం చేయాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు లబ్ధిదారులకు మట్టి, ఇసుక సరఫరాలో ఎలాంటి ఆటంకాలు కలగకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.్యమహిళా సంఘాల రుణాల మంజూరులో జాప్యం జరగడంపై ఏపీఎంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల విషయంలో నిర్లక్ష్యాన్ని సహించబోమని హెచ్చరించారు.నియోజకవర్గంలో గత 30 నెలల్లో విద్యుత్ శాఖ ద్వారా రూ.140 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారుప్రస్తుతం మరో రూ.40 కోట్ల విలువైన పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారురాష్ట్రంలోనే విద్యుత్ రంగంలో వనపర్తి మూడో స్థానంలో నిలవడం గర్వకారణమన్నారు.విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా అధికారులు పనిచేయాలని, లైన్‌మెన్‌లు ప్రజల ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని ఆదేశించారు.గ్రామాల్లో నిరంతరాయంగా వీధిలైట్లు వెలుగు తున్నాయనీ వాటి పై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు పనిచేయని వీధిలైట్లను వెంటనే మరమ్మతు చేయాలని, నిర్లక్ష్యం వహిస్తున్న గ్రామపంచాయతీలను గుర్తించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సూచించారు.అవసరమైతే సంబంధిత గ్రామపంచాయతీల బిల్లులను నిలిపివేసే చర్యలు కూడా తీసుకోవాలని అధికారులకు సూచించారు ఇంకుడు గుంతలు ఫామ్ పాండ్ల నిర్మాణాలను చేసిన వేగవంతం చేయాలన్నారు నీటి సంరక్షణకు ఉపయోగపడే ఇంకుడు గుంతలు, ఫామ్ పాండ్ల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు భూగర్భ జలాల పెంపు, వ్యవసాయానికి మేలు చేసే ఈ పనులను యుద్ధ ప్రాతిపదికన చేయాలని సూచించారు.విద్యా రంగంలో సమూల మార్పులు జరుగుతున్నాయనితెలంగాణలో విద్యా రంగంపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారనీఎమ్మెల్యే పేర్కొన్నారు. రాబోయే మూడేళ్లలో ప్రభుత్వ పాఠశాలలను పూర్తిస్థాయిలో ఆధునికీకరించి, విద్యార్థులకు అత్యుత్తమ విద్యను అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలపై కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టి వాటిని మరింత బలోపేతం చేయాలని అధికారులకు సూచించారు.ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా ఆసుపత్రిలో మూడు నెలలకు సరిపడా మందులను ముందుగానే అందుబాటులో ఉంచేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఎమ్మెల్యే తెలిపారుప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఎలాంటి లోటు ఉండకూడదన్నారు భూభారతితో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం అవుతుంది ధరణి పోర్టల్ కారణంగా ప్రజలు ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి ద్వారా ఆ సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు ప్రజలకు పారదర్శకమైన భూ సేవలు అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీఅర్హులైన ప్రతి కుటుంబానికి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని ఎమ్మెల్యే తెలిపారు.వారం రోజుల్లో కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.అలాగే ప్రతి కుటుంబానికి సన్నబియ్యం పంపిణీ ప్రభుత్వం కొనసాగిస్తోందన్నారు.ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తోందని, అదే నిబద్ధతతో అధికారులు కూడా పనిచేయాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి స్పష్టం చేశారుమీకే ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేసే అధికారులను ఉపేక్షించేది లేదని, ప్రతి సమావేశంలో శాఖల పనితీరును సమీక్షించి బాధ్యత నిర్ధారిస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో పెద్దమందడిఖిల్లా ఘనపురం మండల మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు నవనీత, ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి & జిల్లా హార్టికల్చర్ అధికారి విజయభాస్కర్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి యాదయ్య, ఎంఈఓ మంజుల, ఎంపీడీవో పరిణత, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కృష్ణానది నదీతీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- మత్స్యకారులు మరియు ఎవరూ కూడా నది తీరానికి వెళ్లవద్దు

- పెబ్బేరు ఎస్ఐ వెంకటేష్ గౌడ్

**పెబ్బేరు జూలై31 నేషనలిస్ట్ వాయిస్**





కృష్ణానది నదీతీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,భారీ వర్షాలు మరియు వరదల కారణంగా రంగాపురం, రాంపూర్ గ్రామ ప్రజలు పుష్కరఘాట్ సమీపాన ఉన్న కృష్ణానది నదీతీర ప్రాంత ప్రజలు, మత్స్యకారులు మరియు ఎవరూ కూడా నది తీరానికి వెళ్లవద్దని పెబ్బేరు ఎస్ఐ వెంకటేష్ గౌడ్ హెచ్చరించారు. ముఖ్యంగా చేపల వేటకు వెళ్లేవారు, నదిలోకి దిగేవారు మరియు సెల్ఫీలు తీసుకునేవారు నది ఒడ్డుకు లేదా ప్రవాహంలోకి వెళ్లరాదని ఎస్ఐ స్పష్టం చేశారు. ఉప్పొంగి ప్రవహిస్తున్న నదులు, వాగులు, చెరువుల వద్దకు చేపల వేటకోసం ఎవరూ వెళ్లవద్దు.వరద నీటిలో సెల్ఫీలు, రీల్స్ తీసుకోవడం, లేదా నదిలో ఈత కొట్టేందుకు ప్రయత్నించడం చేయకూడదు. రోడ్లపైకి వరద నీరు ప్రవహిస్తున్నప్పుడు కల్వర్టులు, వంతెనలు దాటే సాహసాలు చేయవద్దు. అత్యవసర సహాయం: ఎలాంటి ఆపద తలెత్తినా వెంటనే స్థానిక పోలీసులను లేదా డయల్ 100 నంబర్ కు సంప్రదించాలని తెలిపారు.

మొదటిపేజీ తరువాయి

# ఆయిల్ పామ్ విస్తరణలో అలసత్వం సహించం

ప్రభుత్వం తరపున ఇప్పటికే పలుమార్లు కంపెనీలతో సమావేశాలు నిర్వహించి, ఆయిల్ పామ్ విస్తరణను అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ, కంపెనీల పనితీరులో ఎలాంటి మార్పు కనిపించడంలేదని మంత్రి అన్నారు. రైతులు పెద్ద ఎత్తున ఆసక్తి చూపుతున్న సమయంలో కంపెనీలు నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేశారు.పనితీరు సరిగా లేని కంపెనీలకు ఇప్పటికే పలుమార్లు నోటీసులు జారీ చేసినట్లు మంత్రి తెలిపారు. జగిత్యాల జిల్లాలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న లోహియా కంపెనీకి, గద్వాల, నారాయణపేట, జనగామ జిల్లాలలో పనిచేస్తున్న ఆయిల్ ఫెడ్‌కు నాలుగు సార్లు నోటీసులు జారీ చేసినట్లు వెల్లడించారు.

# నాయీ బ్రాహ్మణ సంఘం నూతన కమిటీ ఎన్నిక

ముఖ్య అతిథులుగా హాజరైన కొత్త కిషోర్ గౌడ్, తుంగతుర్తి రవి, బండి శ్రీ రాములు, బొమ్మక్ కళ్యాణ్, పోగుల దిలీప్ రెడ్డి

**నేషనలిస్ట్ వాయిస్ మేడిపల్లి జూలై 31**

మేడిపల్లి మండల నాయీ బ్రాహ్మణ సంఘం నూతన కమిటీ ఏర్పాటుకు సంబంధించి శుక్రవారం నాడు బోడుప్పల్‌లో సమావేశం నిర్వహించారు. గతంలో నాలుగు డివిజన్ల పరిధిలో కొనసాగుతున్న కమిటీలను విలీనం చేసి మండల స్థాయిలో ఏకీకృత కమిటీని ఏర్పాటు చేసి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, 9వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, 10వ డివిజన్ అధ్యక్షులు బండి శ్రీరాములు, 11వ డివిజన్ బోడుప్పల్ అధ్యక్షులు బొమ్మక్ కళ్యాణ్, 12వ డివిజన్ చెంగిచర్ల అధ్యక్షులు పోగుల దిలీప్ రెడ్డి పాల్గొన్నారు.నూతన కమిటీలో అధ్యక్షులుగా అవదూత రమేష్, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్, కోశాధికారిగా సాయి, కార్యనిర్వాహక అధ్యక్షులుగా సతీష్ కుమార్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, మండలంలోని నాయీ బ్రాహ్మణులను ఐక్యంగా ఉంటూ సంఘ అభివృద్ధికి, సామాజిక సంక్షేమానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. అలాగే సంఘ బలోపేతానికి నూతన కమిటీ సమిష్టిగా పనిచేసి నాయీ బ్రాహ్మణుల హక్కులు, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమం లో రమేష్, రవి, దయానంద్, సాయన్న, ఆంజనేయులు, శ్రీనివాస్, నరసింహ, సుదర్శన్, యాకయ్య, యాదగిరి, నరేష్, నారాయణ దాస్ రాజు, భూపాల్, బాలు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# నాణ్యమైన చేపల ఆహారాన్ని ప్రజలకు అందించడమే లక్ష్యం

**హైదరాబాద్,జూలై31నేషనలిస్ట్ వాయిస్**

ఫిష్ క్యాంటీన్ సేవలను మరింత మంది ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు రాష్ట్ర పశు సంవర్ధక, పాడి పారిశ్రామికాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు / క్రీడల శాఖ మంత్రి శ్రీ వాకిటి శ్రీహరి దిశానిర్దేశం చేశారు.చేపలు అధిక ప్రోటీన్లు, పోషకాలు కలిగిన ఆహారమని, ప్రజలు చేపల వినియోగాన్ని పెంచుకోవాలని సూచించారు. క్యాంటీన్‌ను ఆధునిక సౌకర్యాలతో మరింత అభివృద్ధి చేసి ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని ఆదేశించారు. శుక్రవారం మాసబ్‌ట్యాంక్‌లోని రాష్ట్ర మత్స్యశాఖ ప్రధాన కార్యాలయాన్ని మంత్రి సందర్శించారు.

మొదటిపేజీ తరువాయి

# ప్రధాని మోడీ వీడియో మార్ఫింగ్

భారత ప్రధాని నరేంద్ర మోడీకి సంబంధించిన ఓ వీడియోను ఎఐ సాంకేతికతతో మార్ఫింగ్ చేసి, సోషల్ మీడియాలో వ్యాప్తి చేసినట్లు ఆరోపణలు రావడంతో ఈ చర్యలు తీసుకున్నారు.సీజేపీ నిరసన సమయంలో ప్రధాని మోడీ షేర్ చేసిన వీడియోను కొందరు ఎఐ సహాయంతో ఎడిట్ చేసి, తప్పుదోవ పట్టించే సమాచారాన్ని ప్రచారం చేశారని పోలీసులు తెలిపారు. మెటా యాజమాన్యంలోని ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లలో ఈ మార్ఫింగ్ వీడియోలు వైరల్ అయినట్లు విచారణలో తేలింది. ఈ విజువల్స్ ప్రజలను తీవ్రంగా తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని, నూతన భారతీయ న్యాయ సంహిత , ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం నిబంధనలను ఉల్లంఘిస్తున్నాయని దర్యాప్తు సంస్థలు వెల్లడించాయి. ఈ డీప్‌ఫేక్ వీడియోలను ఎవరు సృష్టించారు? సోషల్ మీడియాలో ఇవి అంత విస్తృతంగా ఎలా వ్యాపించాయి? ఎలాట్‌ఫామ్స్ వద్ద ఉన్న భద్రతా చర్యలు వీటిని అడ్డుకోవడంలో సరిపోలేదా? అనే కోణంలో సైబర్ క్రైమ్ పోలీసులు సమగ్ర విచారణ జరుపుతున్నారు. వీటిని రూపొందించి, షేర్ చేసిన ప్రతి ఒక్కరి పాత్రపై ఆరా తీస్తున్నారు.

మొదటిపేజీ తరువాయి

# తానొక ఆప్త మిత్రున్ని, ఉద్యమ సహచరున్ని కోల్పోయా

కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని కేసీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమకారుడు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం పట్ల పార్టీ అధినేత కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతితో తన సంతాపాన్ని ప్రకటించారు. ఉద్యమ సహచరున్ని, ఆప్త మిత్రున్ని కోల్పోయానని ఆవేదన వ్యక్తం చేస్తూ పెద్ది మరణం పట్ల కేసీఆర్ తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన మలిదశ పోరాటంలో, వరంగల్లు జిల్లా ఉద్యమంలో, తనతోపాటు కలిసి నడిచిన జ్ఞాపకాలను కేసీఆర్ ఈ సందర్భంగా స్మరించుకున్నారు. పెద్దిని బతికించుకోవడానికి పార్టీ చేసిన విశ్వప్రయత్నాలూ, డాక్టర్లు చేసిన కృషి విఫలం కావడం పట్ల కేసీఆర్ మనోవేదనను వ్యక్తం చేశారు. తెలంగాణనే శ్వాసగా, నీతి నిజాయితీతో ప్రజాజీవనం కొనసాగిస్తూ సాగించిన రాజకీయ ప్రస్థానం ఆదర్శప్రాయమన్నారు.

మొదటిపేజీ తరువాయి

# అమెరికా మార్కెట్ చరిత్రలో మైక్రోసాఫ్ట్ రికార్డు

ఫలితంగా ఒక్క రోజులోనే పొందిన ఈ అదనపు మార్కెట్ విలువ, దక్షిణాఫ్రికా, వియత్నాం, టర్కీ వంటి దేశాల మొత్తం స్టాక్ మార్కెట్ విలువల కంటే చాలా పెద్దది కావడం విశేషం. ఈ చరిత్రాత్మక ర్యాలీ వెనుక ఉన్న ప్రధాన కారణం మైక్రోసాఫ్ట్‌కు చెందిన 'అజూర్' క్లౌడ్ బిజినెస్. విశ్లేషకులు ఊహించిన దానికంటే అజూర్ క్లౌడ్ ఆదాయం మెరుగైన వృద్ధిని కనబరిచింది. గత కొద్ది కాలంగా మైక్రోసాఫ్ట్ ఏఐ మౌలిక వసతులు, డేటా సెంటర్లు, చిప్‌లపై బిలియన్ల కొద్దీ డాలర్లను గుమ్మరిస్తోంది. ఈ భారీ పెట్టుబడులు నిజంగానే లాభాలను తెచ్చిపెడతాయా అనే సందేహాలకు ఈ ఆర్థిక ఫలితాలు స్పష్టమైన సానుకూల సమాధానాన్ని ఇచ్చాయి. రాబోయే త్రైమాసికంలో కూడా ఏఐ-ఆధారిత క్లౌడ్ సేవల డిమాండ్ బలంగా ఉంటుందని కంపెనీ వేసిన అంచనాలు నిజమయ్యాయి.

మొదటిపేజీ తరువాయి

# నాంపల్లి ఎసిబి కోర్టుకు హాజరైన కెటిఆర్

ఈ విచారణకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు హాజరయ్యారు. ఏసీబీ కోర్టు నోటీసులతో తొలిసారిగా విచారణకు కేటీఆర్, ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి హాజరయ్యారు. ఫార్ములా-ఈ రేస్ కేసులో ఇప్పటికే చార్జ్‌షీట్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. కార్ రేస్‌తో ఊఓఆంకు రూ.54.88 కోట్ల నష్టం జరిగిందని చార్జ్‌షీట్‌లో ఏసీబీ అధికారులు పేర్కొన్నారు. కేటీఆర్, ఐఏఎస్ అర్వింద్ కుమార్, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి, ఈఇక్ష కంపెనీని నిందితులుగా ఏసీబీ అధికారులు ఈ కేసులో చేర్చారు. ఛార్జ్‌షీట్ ధాఖలు చేసిన తర్వాత మొదటి కేసును న్యాయస్థానం విచారణ చేపట్టింది. ఈ ఛార్జ్‌షీట్‌ను పరిగణలోకి తీసుకున్నామని కోర్టు తెలిపింది. తదుపరి ఈ కేసులో ట్రయల్ మొదలు పెట్టనుంది. తదుపరి విచారణను ఆగస్టు25వ తేదీకి ఏసీబీ కోర్టు వాయిదా వేసింది. కేటీఆర్ లక్ష పూచీకత్తు , 2 షూరిటీస్ సమర్పించాలని న్యాయస్థానం ఆదేశించింది.

మొదటిపేజీ తరువాయి

# మీ రాక కోసం ఎదురుచూస్తున్నాం మోదీజీ

విజయనగరం జిల్లా భోగాపురం మండలంలో నిర్మితమైన ఈ విమానాశ్రయాన్ని ఆగస్టు 1న శనివారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించనున్నారు. 'రేపు భోగాపురం ఎయిర్‌పోర్టును ప్రారంభిస్తున్నాం' అంటూ ఏపీ పర్యటనపై ఎక్స్‌లో ప్రధాని పోస్ట్ చేశారు. ఉత్తరాంధ్రకు మౌలిక సదుపాయాల కల్పనలో కీలక అడుగు పడుతోందని చెప్పారు. ప్రధాని పోస్ట్‌ను ట్రాక్ చేస్తూ సీఎం చంద్రబాబు రీ పోస్ట్ చేశారు. 'ఉత్తరాంధ్ర టేకాఫ్‌కు సిద్ధంగా ఉంది... మీ రాక కోసం ఎదురుచూస్తున్నాం మోదీ జీ' అంటూ పోస్టు చేశారు. ఉత్తరాంధ్ర కలలకు రెక్కలొచ్చాయని, ఉత్తరాంధ్రకు గేట్‌వేగా భోగాపురం ఎయిర్‌పోర్టు నిలుస్తుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఇక, ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొననున్నారు.

# ఆగస్ట్ చివరలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణాలకు శ్రీకారం

మొదటిపేజీ తరువాయి

ఆధార్‌తో పాటు ఓటర్ ఐడీ, డ్రైవింగ్ లైసెన్స్, బ్యాంక్ పాస్‌బుక్ కూడా చెల్లుబాటు అవుతుందని వివరించారు. ఇల్లు రాకపోతే రూ.10 వేల ఈఎండీ 100 శాతం రీఫండ్ చేస్తామని స్పష్టం చేశారు. యూపిఐ లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారా చెల్లిస్తే అదే ఖాతాకు నగదు రీఫండ్ చేస్తామని చెప్పారు. ఒక్కో ఫ్లాట్ మార్కెట్ విలువ రూ.40 లక్షల నుంచి రూ.60 లక్షల వరకు ఉందని వివరించారు. లబ్దిదారుల పేరుపై 20 నుంచి 22 గజాల అన్‌డివైడెడ్ షేర్ ఉచితంగా రిజిస్ట్రేషన్ చేస్తామని తెలిపారు. ఫలక్‌నుమా ప్యాలెస్ సమీపంలోనూ ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం చేపడతామని పేర్కొన్నారు. పేదలకు అభివృద్ధి చెందిన ప్రాంతాల్లో గౌరవప్రదమైన నివాసం కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి తెలిపారు.

# మేడిపల్లిలో తిరిగి వచ్చిన మహిళ మళ్ళీ అదృశ్యం

**నేషనలిస్ట్ వాయిస్ మేడిపల్లి జూలై 31**



మేడిపల్లి మండల పరిధి చెంగిచెర్ల లో రెండు నెలల క్రితం ఇంటి నుంచి వెళ్లి తిరిగి వచ్చిన మహిళ.. మళ్లీ అదృశ్యమైంది. ఈ ఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చెంగిచర్లకు చెందిన భూక్య బిక్షపతి భార్య తిరుమల(39) కుటుంబ ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో గతంలో ఇంటి నుంచి వెళ్లి మళ్లీ తిరిగి వచ్చింది. శుక్రవారం ఉదయం తన కారు (టూ08జీఎ2507)లో ఇంటి నుంచి వెళ్లిన ఆమె తిరిగి రాలేదు. అంతటా గాలించినా కుటుంబ సభ్యులు ఆచూకీ లభించలేదు. పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

# గోదావరి లోయ ప్రతిఘటన పోరాట యోధుడు అడవి తల్లి ముద్దుబిడ్డ కామ్రేడ్ పూనం లింగన్నకు విప్లవ జోహార్లు

### కామ్రేడ్ పూనం లింగన్న కు నివాళులర్పిస్తున్న న్యూ డెమోక్రసీ కార్యకర్తలు

**నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూలై 31**

యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ (ఎంఎల్ )న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ప్రతిఘటన ఉద్యమ నేత కామ్రేడ్ లింగన్న ఏడవ వర్ధంతి సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో భూధాన్ పోచంపల్లి పట్టణంలో జరిగింది. కామ్రేడ్ లింగన్నకి ఘనంగా నివాళులర్పిస్తూ సిపిఐ (ఎంఎల్ )న్యూడెమోక్రసీ భూదాన్ పోచంపల్లి పట్టణ కార్యదర్శి పగడాల శివ ఈ సందర్భంగా మాట్లాడుతూ, జులై 31 వ తారీఖున కామ్రేడ్ లింగన్న దళంపై పోలీసులు తెల్లవారుజామున కాపు కాశి దళంపై కాల్పులు జరిపి పట్టుకొని,చిత్రహింసలు పెట్టి కొట్టి చంపారని సక్రు అన్నారు.లింగన్న గ్రామంలో యువజన సంఘం లో గ్రామ నాయకుడిగా పార్టీలో కొనసాగే సమయంలో ప్రజా ప్రతిఘటన వైరుధ్యాల తోటి లింగన్న 1997లో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ అజ్ఞాత దళంలో చేరి దళ కమాండర్ గా తో పాటు అంచలంచలుగా ఎదిగినాడని ఆయన అన్నారు.ఈ గిరిజన ప్రాంతంలో ఆదివాసి గిరిజన గిరిజన నేతల ప్రజలు నిత్యం లింగన్నను తలుచుకునేవారని ఆయన అన్నారు.ఈ గిరిజన ప్రాంతంలో పేద ప్రజలు పోడు భూములు కొట్టుకొని సేద్యం చేసుకుని బ్రతుకుతున్నారంటే కామ్రేడ్ లింగన్న త్యాగం ఎంతో ఉన్నదని గుండాల మండలంలో ఓపెన్ కాస్ట్ లో తీయాలని ప్రయత్నిస్తే లింగన్న ఈ ప్రాంత ప్రజలు చాలా ఇబ్బందులకి గురవుతారని భూములు కోల్పోతారని ప్రజల్ని సమీకరించి ఉద్యమం చేసి ఓపెన్ కాస్టను ఆపడం జరిగిందని బావులు తీస్తే ప్రజలకు ఉద్యోగాలు వస్తాయని భూములు కోల్పోరని అన్నాడు. అందుకే లింగన్నను రాజ్యం హత్య చేసిందని ఆయన అన్నారు,ఎన్కౌంటర్లతో ఉద్యమాలను ఆపలేరని అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని అడ్డగించలేరని కామ్రేడ్ లింగన్నను ఎన్కౌంటర్ చేసినంత మాత్రాన ఉద్యమాలు ఆగవని కామ్రేడ్ లింగన్న ఏ ఆశయాల సిద్ధి కోసం ఉద్యమంలో చేరి ప్రాణాలు అర్పించాడు ఆశయాలకు అనుకూలంగా మనమందరం కృషి చేయాలని అప్పుడు మాత్రమే కామ్రేడ్ లింగన్నకు నిజమైన వారసులవుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు పోతగల నరసింహ,కొత్త బాబు రచ్చ వెంకటేష్,పి బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



# మూతపడే స్థితి నుండి మురిపించే స్థాయికి: ప్రభుత్వ బడి సక్సెస్ స్టోరీ!

**పెన్ పహాడ్ జూలై 31 నేషనలిస్ట్ వాయిస్:**

మండల పరిధిలోని మాచారం గ్రామపంచాయతీ ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాల నేడు విద్యార్థుల కోలాహలంతో కళకళలాడుతోంది. గత విద్యాసంవత్సరం (2024) ఒక్క అడ్మిషన్ కూడా లేక, పూర్తిగా మూతపడే అత్యంత క్లిష్ట స్థితికి చేరుకున్న ఈ ప్రభుత్వ పాఠశాల, నేడు ప్రైవేటు పాఠశాలలకు పోటీగా నిలుస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది.గత ఏడాది(2024) ఒక్క విద్యార్థి కూడా లేకపోవడంతో అధికారులు ఈ పాఠశాలను శాశ్వతంగా మూసివేసే పరిస్థితి ఏర్పడింది. ఒక్కసారి ప్రభుత్వ బడి మూతపడితే, దానిని తిరిగి ప్రారంభించాలంటే ఉన్నతాధికారుల నుండి, కమిషనరేట్ నుండి అనుమతులు తెచ్చుకోవడం ఎంతో కష్టతరమైన పని. అలాంటి విపత్కర సమయంలో స్థానిక మండల విద్యాధికారి నకిరేకంటి రవి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఆయన ప్రోత్సాహంతో మాచారం గ్రామానికి చెందిన గంగారపు సతీష్ అనే వ్యక్తి ముందుకు వచ్చి, తన ఇద్దరు పిల్లలను ఇదే పాఠశాలలో చేర్పించారు. ఆ ఇద్దరు పిల్లల అడ్మిషన్ పాఠశాల మనుగడకు తొలి ఊపిరి పోసింది.పాఠశాల మనుగడ ప్రశ్నార్థకంగా మారిన తరుణంలో జనరల్ ట్రాన్స్ఫర్ ద్వారా ఈ బడికి వచ్చిన ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, నూతన డీఎస్సీ ద్వారా విధుల్లో చేరిన ఉపాధ్యాయుడు సందీప్ లు పాఠశాల బాధ్యతలను భుజాన వేసుకున్నారు. వీరిద్దరూ కలిసి ప్రతిరోజూ 'డైలీ బడిబాట' కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటికీ తిరుగుతూ, తల్లిదండ్రులతో కౌన్సిలింగ్ జరిపారు. ప్రభుత్వ బడిలో లభించే నాణ్యమైన విద్య, వసతులపై అవగాహన కల్పించారు. ఈ ఇద్దరు ఉపాధ్యాయుల అలుపెరుగని శ్రమ, పట్టుదల వల్లే నేడు పాఠశాలలో అడ్మిషన్ల సంఖ్య 12కు చేరింది. సున్నా నుండి ఈ స్థాయికి పాఠశాలను తీసుకురావడంలో వారు బడికి నిజమైన జీవం పోసిన ఉపాధ్యాయులుగా నిలిచారు.ముందు ముందు ఈ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను మరింత పెంచాలనే సంకల్పంతో గ్రామ సర్పంచ్ ఇటికాల శ్రీను ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. పాఠశాల భవనానికి ఆకర్షణీయమైన రంగులు వేయించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి పిల్లలను ఆకట్టుకునేలా సుందరమైన బొమ్మలను గీయించారు. ప్రభుత్వ బడిని కార్పొరేట్ స్కూల్ స్థాయికి మించి తీర్చిదిద్దడంతో ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.మాచారం ఎస్సీ కాలనీ పాఠశాల సాధించిన విజయం మండలంలోని మిగిలిన పాఠశాలలకు ఆదర్శంగా నిలుస్తుందని ప్రశంసించారు ఎంఈఓ నకిరేకంటి రవి . తాను వెళ్లే ప్రతి సమావేశంలోనూ ఈ పాఠశాల పేరును ప్రస్తావిస్తూ ఉపాధ్యాయులను, గ్రామస్తులను అభినందిస్తున్నారు. మండలంలో ఏ ఒక్క ప్రభుత్వ పాఠశాల కూడా మూతపడకూడదనే సంకల్పంతో తాము పనిచేస్తున్నామని, గ్రామాలలోని పెద్దలతో సంభాషిస్తూ ప్రభుత్వ బడుల మనుగడను కాపాడుతున్నామని ఆయన తెలిపారు. 12 మంది విద్యార్థులను చేర్పించి, పాఠశాల రూపురేఖలు మార్చిన ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, ఉపాధ్యాయుడు సందీప్ ల కృషిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.




# తెలంగాణ రక్షణ సేనను గ్రామస్థాయి నుండి బలోపేతం చెయ్యాలి

### జిల్లాలో ఉన్న ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చెయ్యాలి.

### తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితమ్మ.

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

తెలంగాణ రక్షణ సేన పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధినేత్రి కవితమ్మ ఇటీవల ఇంచార్జ్ లుగా నియమితులైన లింగంపల్లి నాగరాజు కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్, అంకం శివరాణి కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ లుగా నియమితులైన సందర్భంగా ఈరోజు కరీంనగర్ జిల్లా పార్టీ బాధ్యుడు గుంజపడుగు హరిప్రసాద్ తో కలిసి రాష్ట్ర పార్టీ అధ్యక్షురాలు కవితమ్మను కలిసి వారిని నియామకం చేసినందుకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర పార్టీ అధ్యక్షురాలు కవితమ్మ కరీంనగర్ జిల్లా నాయకులతో ప్రత్యక్షంగా ఎర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలోని తెలంగాణ రక్షణ సేన గ్రామస్థాయి నుండి బలోపేతం చేయడానికి కృషి చెయ్యాలని వారు సూచించారు. అదేవిధంగా జిల్లాలో నెలకొని ఉన్న ప్రజా సమస్యల పైన ప్రజలను కలుపుకొని పోరాటం చేయాలని వారికి పిలుపు నిచ్చారు. పార్టీకి కార్యకర్తలే బలం కనుక గ్రామస్థాయి నుండి కమిటీల నిర్మాణం చెయ్యాలని అదేవిధంగా కరీంనగర్ జిల్లాలో మిగిలిన ప్రతి మండలాలలో టిఆర్ఎస్ పార్టీ జెండా గద్దెల నిర్మాణం జరగాలని వారు అన్నారు. పార్టీ ప్రవేశ పెట్టిన పాంచజన్య సూత్రాలను గడపగడపకి తీసుకువెళ్లాలని తెలంగాణ రక్షణ సేన పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్ర ప్రజలకు ఉచిత విద్య, ఉచిత వైద్య, యువకులకు ఉద్యోగ నియామకాలు, కష్టాలు లేని రైతాంగం రైతును రాజును చేసి చూపిస్తానని కవితమ్మ అన్నారు. ముఖ్యంగా సామాజిక తెలంగాణే లక్ష్యంగా తెలంగాణ రక్షణ సేన పార్టీ పనిచేస్తుందని బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం మహిళల హక్కుల సాధన కోసం పేద ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం పార్టీ ఎదుగుదల కోసం



నిత్యం ప్రజల మధ్యలో ఉండి పని చెయ్యాలని జిల్లా నాయకులకు సూచించింది అదేవిధంగా నూతనంగా నియమితులైన ఇంచార్జ్ లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో మానకొండూరు నియోజకవర్గం ఇంచార్జ్ చిన్నమల్ల చైతన్య, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు శ్రీరాముల రమేష్, ఆదివాసి విభాగం జిల్లా అధ్యక్షులు కుతాడి శ్రీనివాస్, జిల్లా సీనియర్ నాయకులు రంగరవేణి లక్ష్మణ్ ముదిరాజ్, బుడిగె పర్వారం గౌడ్, బండమీద అంజయ్య, చంటి శ్రీనివాస్, మ్యాక వినోద్, బాసవేణి రాజేందర్ ముదిరాజ్, పూసాల పవన్, చింతిరెడ్డి జయపాల్ రెడ్డి, మహిళ నాయకురాలు పిన్నింటి సంగీత రెడ్డి, ఎం.డి సల్మా, జంగా అపర్ణ, అతహర్, కొలిపాక గౌతమి, పొన్నం శిరీష, పల్లె శారద తదితరులు ఉన్నారు.

# కామ్రేడ్ లింగన్న ఆశయాలపై పోరాడుదాం

### - లింగన్న స్తూప నిర్మాణశీ కై పర్మిషన్ ఇవ్వండి - సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ జూలై 31.**

కార్యదర్శి రాష్ట్ర నాయకులు ఆదివాసి ముద్దుబిడ్డ కామ్రేడ్ పూనెం లింగన్న ఆశయాల సాధనలో పోరాడాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు,ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం ~ాంఖీ రాష్ట్ర కన్వీనర్ సూర్ణపాక నాగేశ్వరరావు, అన్నారు. ఈరోజు కొత్తగూడెం రైటర్ బస్తి ఐ ఎఫ్ టి యు కార్యాలయంలో కామ్రేడ్ లింగన్న ఏడో వర్ధంతి సభ కామ్రేడ్ యన్ సంజీవ్ అధ్యక్షతన జరిగింది.ఈ సభలో గౌని నాగేశ్వరావు, సూర్ణపాక నాగేశ్వరరావు మాట్లాడుతూ కామ్రేడ్ లింగన్న భూమికోసం భుక్తి కోసం ఈ దేశ విముక్తి కోసం యుక్త వయసులోనే ఆదివాసి ప్రాంతంలో అంచబడుతున్న హక్కుల రక్షణకై పోరాటంలోకి అడుగుపెట్టిన కామ్రేడ్ లింగన్న మరణించే వరకు మడమ తిప్పకుండా పోరాటంలో కొనసాగిన వ్యక్తి. కామ్రేడ్ లింగన్న కూడు,గూడు, నీడ లేని పేదవారిని కూడగట్టి పోరాటం నేర్పాడు. ఆదివాసీల పోడు భూముల రక్షణకై నిలబడ్డాడు.ఆదివాసులను రాజకీయంగా చైతన్యం చేసి పోడు భూములు,తునికాకు, గిట్టుబాటు ధర ఇలాంటి సమస్యలపై నినదించే విధంగా చేశాడు.గుండాలలో ఉన్నటువంటి ఖనిజ సంపదపై కన్నుపడ్డ కార్పొరేట్ శక్తులు కామ్రేడ్ లింగన్న లాంటి పోరాట యోధులు ఉంటే వారి ఆటలు సాగమని కుట్రలు పన్ని రాత్రికీ రాత్రే పోలీస్ బలగాలతో బూటకపు ఎన్కౌంటర్ చేపించారని ఆయన అన్నారు.ఆయన మరణించిన ఇంకా ప్రజల గుండెల్లో గూడు కట్టుకొని ఉన్నాడని పోరాట రూపంలో ఎగిరే జెండాగా ప్రజల చేతిలో ఉన్నాడని వారు కొనియాడారు.ఆయన మరణం హిమాలయం కొంటే గొప్పగా ఈ చరిత్రలో కీర్తించబడిందని వారు గుర్తు చేశారు. ఈరోజు వరకి కామ్రేడ్ లింగన్న



స్థూపం కట్టుకోవడానికి పాలకులు, ప్రభుత్వాలు పర్మిషన్లు ఇవ్వడం లేదు అంటేనే ఆయన పోరాటపటమయ ఏంటో అర్థమవుతుందని వారు అన్నారు.కన్నతల్లి పట్టా భూమిలో స్థూపం కట్టుకుంటే కూడా కూల్చివేశారు.ఎన్నిసార్లు అధికారులను పాలకులను కలిసిన కామ్రేడ్ లింగన్న స్థూపం కు పర్మిషన్ ఇవ్వలేదని ఇప్పటికైనా పాలకులు ప్రభుత్వాలు స్పందించి కామ్రేడ్ లింగన్న స్థూపానికి పర్మిషన్ ఇవ్వాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీగా కోరుతున్నాం. కామ్రేడ్ లింగన్న చిత్రపటానికి నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు కామ్రేడ్ మంకెన వెంకటేశ్వర్లు,వివిధ ప్రజాసంఘాల నాయకులు ఎన్ సంజీవ్ జి సంజీవరావు,ఎల్ నరేష్,బోనగిరి మధు,వెంకన్న రాజు మల్లేష్ రాజేశ్వరి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ రాష్ట్ర స్థాయి సమీక్ష సమావేశంలో పాల్గొన్న వేజండ్ల సాయికుమార్

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ జూలై**



యువజన కాంగ్రెస్ సంస్థను క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడం, భవిష్యత్తు కార్యాచరణను రూపొందించడం లక్ష్యంగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయికుమార్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వేజండ్ల సాయికుమార్ మాట్లాడుతూ, యువజన కాంగ్రెస్ సంస్థను గ్రామ స్థాయి వరకు మరింత బలోపేతం చేయడానికి ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. యువత సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు.సమావేశంలో సంస్థాగత బలోపేతానికి సంబంధించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రతి నెల 1వ తేదీ నుండి 10వ తేదీ వరకు అసెంబ్లీ స్థాయి సమీక్ష సమావేశాలు, 20వ తేదీ నుండి 30వ తేదీ వరకు జిల్లా స్థాయి సమీక్ష సమావేశాలు నిర్వహించాలని, నిర్వహించిన ప్రతి సమావేశాన్ని డబ్ల్యూఐటీ హెచ్ఐవై యాప్‌లో తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలని నిర్ణయించారు. అదేవిధంగా పట్టణ ప్రాంతాల్లో యువజన కాంగ్రెస్ కార్యకలాపాలను విస్తరించడం, సర్ అంశంపై కార్యాచరణ చేపట్టడం, అలాగే ఆగస్టు నెలాఖరు నాటికి గ్రామ స్థాయి వరకు అన్ని యువజన కాంగ్రెస్ కమిటీలను పూర్తి చేయడం లక్ష్యంగా రాష్ట్ర కమిటీ నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర నాయకత్వం నిర్దేశించిన






లక్ష్యాలను విజయవంతంగా అమలు చేసి, యువజన కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయడానికి ఖమ్మం జిల్లా నుంచి పూర్తి స్థాయిలో కృషి చేస్తామని వేజండ్ల సాయికుమార్ తెలిపారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను వంద శాతం పూర్తి చేయాలి

### జమలాపురం ఆలయానికి రెగ్యులర్ ఈవోను నియమించాలి: నెల్లూరి కోటేశ్వరరావు

**ఖమ్మం, బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ జూలై 31:**

ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను నిర్దేశించిన గడువులోగా వంద శాతం పూర్తి చేయాలని బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు పార్టీ శ్రేణులు, అధికారులకు సూచించారు. శుక్రవారం ఎర్రుపాలెం మండలంలో నిర్వహించిన 24 గంటల ఎస్ఐఆర్ ప్రవాస్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన రేవిడిచెర్లలో శక్తి కేంద్ర ఇన్‌చార్జులు, బీఎల్ఏలతో సమావేశమై బూత్ స్థాయి కార్యకలాపాలను సమీక్షించారు. అనంతరం మండలంలోని ఎనిమిది పోలింగ్ బూత్‌లను సందర్శించి ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిని పరిశీలించారు.ఈ సందర్భంగా నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని, ప్రతి అర్హుడి పేరు జాబితాలో ఉండేలా పార్టీ శ్రేణులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. బూత్ స్థాయి నాయకులు సమన్వయంతో పనిచేసి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని, ఎక్కడా నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రక్రియను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం మండలంలో 90.6 శాతం ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తయిందని, మిగిలిన పనులను రేపటికల్లా పూర్తి చేసి వంద శాతం లక్ష్యాన్ని సాధించాలని అధికారులతో నిర్వహించిన సమావేశంలో కోరారు.అనంతరం జమలాపురం శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన ఆలయ అభివృద్ధిపై ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా గుర్తింపు పొందిన ఈ దేవాలయంలో పూర్తిస్థాయి పరిపాలన లేకపోవడం విచారకరమని పేర్కొన్నారు. భక్తులకు మెరుగైన సేవలు అందించాలంటే వెంటనే రెగ్యులర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌ను నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆలయ అభివృద్ధి పనులకు ప్రత్యేక నిధులు కేటాయించి మౌలిక వసతులు మెరుగుపర్చాలని కోరారు. ఆలయ పవిత్రతను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్న ఆయన, ఆలయ సంప్రదాయాలు, ఆగమశాస్త్ర నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి కార్యకలాపాలు జరగకుండా దేవాదాయ శాఖ పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆలయ పరిసరాలు, మండలంలోని గ్రామాల్లో అక్రమంగా నిర్వహిస్తున్న మద్యం బెల్ట్ షాపులను వెంటనే మూసివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భక్తుల ఆధ్యాత్మిక వాతావరణానికి భంగం కలిగించే చర్యలను ఏమాత్రం సహించబోమని స్పష్టం చేశారు.కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ప్రతి కార్యకర్త కీలక పాత్ర పోషించాలని నెల్లూరి కోటేశ్వరరావు అన్నారు. బీజేపీ సంస్థాగత బలోపేతానికి బూత్ కమిటీలు మరింత చురుకుగా పనిచేయాలని, ప్రజల సమస్యల పరిష్కారానికి పార్టీ ఎల్లప్పుడూ ముందుం టుందని పేర్కొన్నారు. కార్య క్రమంలో మండలాధ్యక్షుడు అనుమోలు సురేష్, జిల్లా ఎస్ఐఆర్ కన్వీనర్ శ్యామ్‌రావు, మండల ప్రభారి శ్యామ్ కిరణ్, సీనియర్ నాయకుడు నూతక్కి నరసింహారావుతో పాటు శక్తి కేంద్ర ఇన్‌చార్జులు, బీఎల్ఏలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# జైల్లో చెరసాలలో ఇన్నయ్య (ఇన్నారెడ్డి) ప్రశ్నార్థకంగా మారిన “మా ఇల్లు” అనాధల పిల్లల బతుకులు

**తెలంగాణ రాష్ట్రం కోసం తన జీవితాన్ని అర్పించిన నిజమైన ఉద్యమకారుడు..**

**తెలంగాణ సమాజం ఆయన కోసం నిలబడాల్సిన సమయం**

**నేషనలిస్ట్ వాయిస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో జూలై 31**

తెలంగాణ రాష్ట్ర ఉద్యమ చరిత్రలో కొందరు నాయకులు అధికార పదవులతో గుర్తింపు పొందితే,మరికొందరు తమ జీవితాన్నే ఉద్యమానికి అంకితం చేసి ప్రజల మనసుల్లో శాశ్వత స్థానం సంపాదించారు.అలాంటి అరుదైన ఉద్యమ కారుల్లో గాదె ఇన్నయ్య ఒకరు. తెలంగాణ కోసం కలం పట్టిన రచయిత, సిద్ధాంతాన్ని నిర్మించిన మేధావి,ఉద్యమాన్ని గ్రామాలకు చేర్చిన నిర్వాహకుడు,వందలాది అనాథలకు తండ్రిగా మారిన సామాజిక సేవకుడు నేడు జైల్లో ఉండడం తెలంగాణ సమాజంలో చర్చనీయాంశంగా మారింది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర అవసరాన్ని దేశానికి వివరించడానికి తెలంగాణ స్టడీ ఫోరం ఏర్పాటు చేసి విద్యార్థులు,యువత, ఉద్యోగు లు,మేధావులను ఒకే వేదికపైకి తీసుకువచ్చిన వారిలో గాదె ఇన్నయ్య ప్రముఖులు, ఆయన రచించిన “దగా పడ్డ తెలంగాణ“ పుస్తకం ఉద్యమ కాలంలో ఒక సిద్ధాంత గ్రంథంలా మారింది.తెలంగాణకు జరిగిన అన్యాయా లను గణాంకాలు, ప్రభుత్వ నివేదికలు, చారిత్రక ఆధారాలతో వివరించి ఉద్యమానికి మేధో బలం చేకూర్చారు.టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ సమయంలో కూడా. గాదె ఇన్నయ్య (ఇన్నారెడ్డి) కీలక బాధ్యతలు చేపట్టారు. ప్రారంభ దశలో ప్రధాన కార్యదర్శిగా ఉద్యమాన్ని గ్రామాల నుంచి ఢిల్లీ వరకు విస్తరించే క్రమంలో చురుకైన పాత్ర పోషించారు. ఉద్యమం పార్టీ కంటే గొప్పదని, తెలం గాణ ప్రజల ఆకాంక్షే అంతిమ లక్ష్యమని విశ్వసించిన నాయకుడిగా ఆయనను అనేక మంది ఉద్యమకారులు గుర్తు చేసుకుంటున్నారు. సామాజిక కార్యకర్తగా సామాజిక సేవలోనూ ఆయనది ప్రత్యేక మార్గం. జనగామ జిల్లా జాఫర్ గఢ్ స్థాపించిన “మా ఇల్లు ప్రజాధరణ ఆశ్రమం“లో వందలాది వేలాది అనాథ, బడుగు బలహీన నిరుపేద బాలబాలికలకు ఓ ఆశ్రయం, ఆహారం,విద్య, తల్లి తండ్రి వలె ప్రేమను అందించారు.తన స్థిరమైన సొంత భూములను కూడా మా ఇల్లు అనాధ ఆశ్రమం పేరుమీద ఆనందంతో సంతోషంతో నిష్కపటముతో రాసిచ్చి, వ్యక్తిగత ఆస్తి కంటే సమాజమే గొప్పదని తన జీవితంతో నిరూపించారని ఆయనతో కలిసి పనిచేసిన వారు పిల్లోడి లక్ష్మయ్య చెబుతున్నారు.ఆ పిల్లలకు ఆయన నిర్వా హకుడు కాదు… నిజమైన “నాన్న“.

**“రాజీ పడని గాంభీరమైన అదే స్వరం“**

ప్రజాస్వామ్య హక్కులు, రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక న్యాయం వంటి అంశాలపై ఎప్పుడూ రాజీ పడని స్వరంగా నిలిచారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వ విధానాలను,ప్రజాస్వామ్య సంస్థలపై పెరుగుతున్న ఒత్తిడిని విమర్శిస్తూ దేశంలో పెరి గిపోతున్న పాసిజాన్ని ఎండగడుతూ “భారత్ బచావో“ కార్యక్రమాల్లో కూడా పాల్గొన్నారు. ప్రజాస్వామ్య హక్కుల కోసం ఆయన నిరంతరం పోరాడటం అధికార వర్గాలకు అసౌకర్యంగా మారిందని కొందరు రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. అయితే ఈ అభి ప్రాయాలు ఆయా పరిశీలకులవే: దీనిపై ప్రభు త్వానికి భిన్నమైన వైఖరి ఉంది. ప్రస్తుతం గాదె ఇన్నయ్య (ఇన్నారెడ్డి) పై నమోదైన కేసును జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) విచారి స్తోంది. ఎన్ఐఏ చేసిన ఆరోపణలను ఆయన కుటుంబ సభ్యులు, న్యాయవాదులు, మద్దతు దారులు ఖండిస్తూ న్యాయపోరాటం కొనసాగి స్తున్నారు. కేసు న్యాయస్థానాల పరిధిలో ఉన్నందున తుది నిర్ణయం కోర్టుదే. అయితే చట్టపరమైన ప్రక్రియతో పాటు మరో మానవీయ ప్రశ్న తెలంగాణ సమాజం

**తెలంగాణ సమాజం ముందు ప్రశ్నలు…**

తెలంగాణ కోసం జీవితాన్ని అంకితం చేసిన ఉద్యమకారుల సేవలను మనం గుర్తు పెట్టు కుంటున్నామా? అనాధలకు తండ్రిగా మారిన వ్యక్తి జైలులో ఉండగా ఆ పిల్లల భవిష్యత్తు బాధ్యత ఎవరిది? ముందుంది.గత కొన్ని నెలలుగా ఇన్నయ్య జైలులో ఉండడంతో ఆయన ఆశ్రమంలోని పిల్లలు తీవ్ర ఆవేదనలో ఉన్నారని అక్కడి నిర్వాహకులు చెబుతున్నారు.“నాన్న ఎప్పుడు వస్తారు?“ అని ఎదురుచూస్తున్న ఆ చిన్నారుల ప్రశ్నకు సమాధానం చెప్పలేని పరిస్థితి ఏర్పడింది.ఇప్పటికే పౌరహక్కుల సంఘాలు,సామాజిక కార్యకర్తలు, తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న పలువురు మేధావులు,



ప్రజాస్వామ్య వేదికలు ఇన్నయ్యను వెంటనే విడుదల చేయాలని లేదా కనీసం కేసు విచారణను వేగవంతం చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. న్యాయ ప్రక్రియ త్వరగా పూర్తై నిజానిజాలు వెలుగు లోకి రావాలని వారు కోరుతున్నారు. ఒక ఉద్యమకారుడిపై కేసు ఉండొచ్చు..దానిపై న్యాయస్థానం నిర్ణయం తీసు కుంటుంది. కానీ ఆయన కోసం ఎదురు చూస్తున్న వందలాది అనాథ పిల్లల కన్నీళ్లకు,వారి భవిష్యత్తుకు సమాజం సమాధానం చెప్పాల్సిన బాధ్యత మాత్రం తప్పదు. తెలంగాణ కోసం తన జీవితాన్ని అర్పించిన వ్యక్తికి న్యాయం జరిగేలా చూడాలన్న స్వరం రోజురోజుకూ బలపడుతోంది. న్యాయ ప్రక్రియ వేగంగా పూర్తయ్యేలా ప్రభుత్వం, న్యాయవ్యవస్థ చర్యలు తీసుకోవా ల్సిన అవసరం లేదా? తెలంగాణ ఉద్యమ చరిత్రలో సేవలందించిన వ్యక్తుల విషయంలో సమాజం మానవీయ కోణాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలా?

# వర్షాభావానికి ముందస్తు అప్రమత్తత

## ఆరుతడి పంటల సాగుపై రైతులకు సూచనలు

**శంకరపట్నం, జూలై 31 ( నేషనలిస్ట్ వాయిస్ ) :**

ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలున్న నేపథ్యంలో రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులు సూచించారు. శంకరపట్నం మండలంలోని తాడికల్, కరీంపేట గ్రామాల్లో శు క్రవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు ఎన్. శ్రీధర్, వ్యవసాయ అధికారి జి. వెంకటేశ్ రైతులకు పలు కీలక సూచనలు చేశారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అధిక నీటి అవసరమయ్యే వరి సాగును విస్తృతంగా చేపట్టకుండా, తక్కువ నీటితో అధిక ప్రయోజనం చేకూర్చే కంది, పెసర, మినుము వంటి పప్పు దినుసులు, నువ్వులు, వేరుశెనగ వంటి నూనె గింజలు, చిరుధాన్యాలు, కూరగాయల పంటలు సాగు చేయడం లాభదాయకమని తెలిపారు. వర్షపు నీటిని వృథా కాకుండా నిల్వ చేసుకునేందుకు రైతులు తమ పొలాల్లో ఫాం పాండ్లు, ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నీటి సంరక్షణతో పాటు శాస్త్రీయ పద్ధతుల్లో పంటల నిర్వహణ చేపడితే వర్షాభావ పరిస్థితులను సమర్థంగా ఎదుర్కోవచ్చని వివరించారు. వాతావరణ హెచ్చరికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ, వ్యవసాయ శాఖ సూచనలను పాటించడం ద్వారా నష్టాలను తగ్గించుకోవచ్చని అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



# మత్స్యగిరి దర్శనం ముగించుకొని వస్తుండగా.. ఆటో బోల్తా

## స్వల్ప గాయాలతో బయటపడ్డ కుటుంబ సభ్యులు

**శంకరపట్నం, జూలై 31 ( నేషనలిస్ట్ వాయిస్ ) :**

కొత్తగట్టు శ్రీ మత్స్యగిరీంద్ర స్వామి ఆలయాన్ని దర్శించుకుని తిరుగు ప్రయాణంలో ఉన్న ఓ కుటుంబం రోడ్డు ప్రమాదానికి గురైంది. మండలంలోని పోచమ్మ గుడి సమీపంలోని ప్రమాదకర మూలమలుపు వద్ద ఆటో ఒక్కసారిగా అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనతో స్థానికంగా కొద్దిసేపు ఆందోళన నెలకొంది. ఆటో బోల్తా పడిన సమయంలో అందులో కుటుంబ సభ్యులు ప్రయాణిస్తుండగా, ప్రమాదంలో వారికి స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులను ఆటో నుంచి బయటకు తీసి ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం వారు సురక్షితంగా తమ గమ్యస్థానాలకు వెళ్లినట్లు తెలిసింది. ప్రమాదంలో ఆటో పాక్షికంగా దెబ్బతినగా, ప్రాణనష్టం జరగకపోవడంతో కుటుంబ సభ్యులు, స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. మలుపు వద్ద వేగం అదుపు తప్పడమే ప్రమాదానికి కారణమై ఉండొచ్చని స్థానికులు భావిస్తున్నారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# ఆర్థిక స్వావలంబనకు కుట్టు శిక్షణ తోడ్పాటు

**శంకరపట్నం, జూలై 31 ( నేషనలిస్ట్ వాయిస్ ) :**

: మండలంలోని ఆర్కండ్ల గ్రామంలో ఆరాధ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు నిర్వహించిన ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా శిక్షణ అందించిన ట్రైనర్ సంగీతను గ్రామ సర్పంచ్ నేదూరు పవన్ శాలువాతో ఘనంగా సన్మానించారు.శిక్షణ పూర్తి చేసిన మహిళలకు త్వరలోనే సర్టిఫికెట్లు అందజేయడంతో పాటు, 50 శాతం సబ్సిడీపై కుట్టు మిషన్లు కూడా పంపిణీ చేయనున్నట్లు ట్రైనర్ సంగీత తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మహిళలు స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలని ఆమె సూచించారు. మహిళలకు ఉపాధి నైపుణ్యాలు పెంపొందించి ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేయడంలో ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని సర్పంచ్ నేదూరు పవన్ పేర్కొన్నారు. గ్రామీణ మహిళల సాధికారతకు ఆరాధ్య ఫౌండేషన్ చేస్తున్న సేవలు అభినందనీయమని ఆయన అన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఫౌండేషన్ ప్రతినిధులు, శిక్షణ పొందిన మహిళలు పాల్గొన్నారు.



# గ్రామసభ.. గ్రామాభివృద్ధి, జల సంరక్షణపై కీలక తీర్మానాలు

## - ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలి

## - సర్పంచ్ మాధవి, ఉప సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి

**హుజూరాబాద్ జూలై 31 నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి**

హుజూరాబాద్ మండలం తుమ్మనపల్లి గ్రామంలో గ్రామసభను నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మాధవి, ఉప సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్ మరియు పాలకవర్గ సభ్యులు ఈ సమావేశంలో పాల్గొని గ్రామాభివృద్ధిపై కీలక చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ‘జలసిరి‘ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ నీటి సంరక్షణ చర్యల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గ్రామంలో ఇంకుడు గుంతలు లేని ఇళ్ల యజమానులు వెంటనే వాటిని నిర్మించుకోవాలని, అలాగే రైతులు తమ పొలాల్లో ఫామ్ పాండ్స్ (పంట కుంటలు) ఏర్పాటు చేసుకోవాలని గ్రామసభలో ఏకగ్రీవంగా తీర్మానించారు. అలాగే గ్రామానికి సంబంధించిన సమగ్ర అభివృద్ధి ప్రణాళిక (ముసాయిదా) రూపకల్పనపై సభలో విస్తృతంగా చర్చించారు. గ్రామంలోని బాలలు, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# జలసిరి పారిశుధ్య కార్యక్రమాలపై గ్రామ స్థాయిలో ప్రత్యేక దృష్టి!

## - దోమల నివారణకు క్రమం తప్పకుండా ఫాగింగ్ చేపట్టాలి

## - గ్రామాల పరిశుభ్రతే ప్రజారోగ్యానికి పునాది

## - ఎంపీడీవో నీలగిరి దివ్య దర్శన్ రావు

**సుల్తానాబాద్ జూలై-31 నేషనలిస్ట్ వాయిస్**

సుల్తానాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో నీలగిరి దివ్య దర్శన్ రావు అధ్యక్షతన మండల పరిధిలోని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ క్షేత్ర సహాయకులతో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జలసిరి పారిశుధ్య కార్యక్రమాల అమలుపై అధికారులకు, ప్రజా ప్రతినిధులకు పలు కీలక సూచనలు జారీ చేశారు. జలసిరి కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి ఒక ఇంకుడు గుంత, ప్రతి హ్యాండ్‌బోర్ వద్ద కమ్యూనిటీ ఇంకుడు గుంత నిర్మించడంతో పాటు ప్రతి గ్రామంలో కనీసం ఐదు పంట కుంటలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇటీవల కురిసిన వర్షాల నేపథ్యంలో గ్రామాల్లో ఎక్కడా వర్షపు నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా వెంటనే పరిష్కరించాలని, మురుగు నీరు నిల్వ కాకుండా చూడాలని, దోమల వ్యాప్తిని నివారించేందుకు క్రమం తప్పకుండా ఫాగింగ్ నిర్వహించాలని సర్పంచులకు సూచించారు.ఈ సమావేశంలో పెద్దపల్లి జిల్లా డీఎల్పీఓ దేవకీదేవి, మిషన్ భగీరథ సహాయ ఇంజనీర్లు శ్రీకాంత్, సూర్యతేజ, పంచాయతీరాజ్ సహాయ ఇంజనీర్ సచిన్, మండల పంచాయతీ అధికారి మౌనిక తో పాటు సుల్తానాబాద్ మండల పరిధిలోని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు తదితరులు పాల్గొన్నారు..




# పట్టణ అభివృద్ధే ధ్యేయం!

## - స్మశానవాటికను పరిశీలించిన మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అంతటి పుష్పలత

**సుల్తానాబాద్, జూలై-31 నేషనలిస్ట్ వాయిస్**

పట్టణ అభివృద్ధి, పారిశుధ్య పరిరక్షణ, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పన లక్ష్యంగా సుల్తానాబాద్ మున్సిపాలిటీ వైస్ చైర్‌పర్సన్ అంతటి పుష్పలత శుక్రవారం పట్టణంలోని స్మశానవాటికను ఆకస్మికంగా సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు.ఈ సందర్భంగా స్మశానవాటికలో పేరుకుపోయిన చెత్త, అపరిశుభ్ర వాతావరణం, బాత్రూముల నిర్వహణ, వర్షపు నీరు నిల్వ ఉండటం వంటి సమస్యలను స్వయంగా గమనించారు. ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోకుండా స్మశానవాటికను పరిశు భ్రంగా, సౌకర్యవంతంగా తీర్చిదిద్దాలని సంబంధిత అధికారులకు సూచించారు. స్మశాన వాటికలోని చెత్తను వెంటనే తొలగించి పరిసరాలను శుభ్రపరచాలని, బాత్రూములను పరిశుభ్రంగా ఉంచుతూ నిరంతరం నిర్వహణ చేపట్టాలని, వర్షాల కారణంగా నిల్వ ఉన్న నీటిని యుద్ధ ప్రాతిపదికన తొలగించాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. అదేవిధంగా ప్రజలు ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా అవగాహన కల్పించేలా ఇక్కడ చెత్త వేయరాదు అనే హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు.పట్టణంలోని ప్రతి ప్రజా స్థలం పరిశుభ్రంగా ఉండేలా మున్సిపల్ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, పారిశుధ్య నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని వైస్ చైర్‌పర్సన్ స్పష్టం చేశారు. ప్రజల సహకారంతోనే పరిశుభ్రమైన, అభివృద్ధి చెందిన సుల్తానాబాద్ గా నిర్మించగలమని ఆమె పేర్కొన్నారు.స్మశానవాటికలో అవసరమైన మౌలిక వసతుల కల్పనతో పాటు పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే మున్సిపాలిటీ లక్ష్యమని తెలిపారు..



# ఉపాధ్యాయని ఉద్యోగ విరమణ సన్మానం

**గంపలగూడెం, నేషనలిస్ట్ వాయిస్**

ఉపాధ్యాయులు విద్యార్థుల విద్యా విజ్ఞాన అభివృద్ధికి కృషి చేస్తూ తద్వారా దేశ అభివృద్ధికి పట్టుగొమ్మలని, అందుకే గురుదేవోభవ, గురుబ్రహ్మ, గురు విష్ణు అన్న నానుడి ప్రాచీన కాలం నుండి ఉన్నదని ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ తెలుగు రైతు సంఘం అధ్యక్షులు రాజేశ్వరరావు, ఎంఈఓ పివిడిఎల్ నరసింహారావులు అన్నారు. శుక్రవారం నాడు ఊటుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంగ్లీష్ బోధన ఉపాధ్యాయురాలు శ్రీమతి జవహర్ జ్యోతి ఉపాధ్యాయ పదవీ విరమణ చేసిన సందర్భంగా ఊటుకూరు హైస్కూల్లో ఏర్పాటుచేసిన సన్మాన సభలో మండలంలోని డి పి ఆర్ టి యు, యుటిఎఫ్ తదితర యూనియన్ నాయకులు, ప్రధానోపాధ్యాయ, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు, సీ ఆర్ పి లు, నాన్ టీచింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొని ఉపాధ్యాయుని శ్రీమతి జవహర్ జ్యోతిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల నాయకులు, స్కూలు ప్రధానోపాధ్యాయులు గుమ్మా రామయ్య లు మాట్లాడుతూ ఉపాధ్యాయురాలిగా అంకిత భావంతో 29 సంవత్సరాలు విద్యార్థులకు విశిష్ట బోధన సేవలు అందించిన శ్రీమతి జవహర్ జ్యోతి ఉపాధ్యాయులకు, విద్యార్థులకు మార్గదర్శకత్వంగా నిలిచారని, భవిష్యత్తు జీవితంలో సకుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో ప్రశాంతంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు బూరుగు జమలయ్య, ఏవి నరసింహారావు, ఎన్ ఎన్ రావు, రాంబాబు, జి కోటేశ్వరరావు, ఎన్ రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.



# పెద్ది సుదర్శన్ రెడ్డి మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ జూన్ 31**



తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ సీనియర్ నేత, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అకాల మరణం పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పెద్ది సుదర్శన్ రెడ్డి విశిష్ట పాత్ర పోషించారని, ఉద్యమ స్ఫూర్తితో ప్రజా సేవకు అంకితమైన నాయకుడిగా గుర్తింపు పొందారని కొనియాడారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి, పార్టీ బలోపేతానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధిగా, పార్టీ నాయకుడిగా ఆయన చూపిన నిబద్ధత, అంకితభావం బీఆర్ఎస్ శ్రేణులకు ఆదర్శప్రాయమని తెలిపారు. ఆయన మరణం పార్టీకి, తెలంగాణ రాజకీయాలకు తీరని లోటని అన్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని వారికి ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని నామ నాగేశ్వరరావు ఆకాంక్షించారు.

# నేడు అంబేద్కర్ మనవడు ఖమ్మం రాక

**వెలుగుమట్ల ఇండ్లు కూల్చివేతకు నిరసనగా నేడు ఖమ్మంలో ర్యాలీ**

**అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళన**

**విలేఖరుల సమావేశంలో బీసీ ఎస్సీ, ఎస్టీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి పొడకండి రాంబాబు**

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ జూలై 31:**

వెలుగుమట్ల లో నిరుపేదల ఇండ్లు కూల్చివేతకు నిరసనగా నేడు ఖమ్మంలో పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ నిర్వహించనున్నట్లు బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి పొడకండి రాంబాబు తెలిపారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... వెలుగుమట్ల పేద ప్రజల ఇల్లు కూల్చడం దుర్మార్గపు చర్యను ఖండిస్తూ బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ విశారదన్ మహరాజ్ నేతృత్వంలో మహా ధర్నా అమర నిరాహార దీక్షల ఫలితంగా వెలుగుమట్లలోనే ప్రభుత్వం 311 మందికి ఇళ్ల స్థలాలు ఇవ్వడం మిగతా 500 మందికి ఆయా కారణాల చేత వారికి ఇవ్వకపోవడం దారుణం అని ఉన్నారు. మిగిలిన వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సుదీర్ఘ పోరాట ఫలితంగా వారికి కూడా ఇస్తామని ముందుకు రావడంమే కానీ వెలుగుమటలు కాకుండా వేరే ప్రాంతంలో ఇవ్వటాన్ని నిరసిస్తూ వెలుగుమట్లలోనే వారికి కూడా ఇల్లు ఇవ్వాలని ఆగస్టు ఒకటి మధ్యాహ్నం 12 గంటలకు జడ్పీ సెంటర్ వరకు వెలుగుమట్ల బాధితులతో భారీ నిరసన ర్యాలీని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చర్యల వల్ల గుడిసె వాసులకు తీరని అన్యాయం చేశారని ఆరోపించారు. నేడు ఖమ్మంలో జరిగే నిరసన ర్యాలీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మనవడు భీమ్‌రావు యశ్వంత్ అంబేద్కర్, మాజీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్, బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ విశారదన్ మహరాజ్ ఎందరో ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరు కానున్నట్లు తెలిపారు. ప్రజాతంత్ర అభ్యుదయ మానవతావాదులు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. బాధితులను సమూలత మాట్లాడుతూ ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే వెలుగుమట్లలో ఇల్లు ప్రకటించకపోతే రాహుల్ గాంధీ ఇల్లు ముట్టడి చేస్తామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో కేశరావు కృష్ణారావు , వెలుగుమట్ల బాధితులు పట్టే ఉదయ్, ఎండీ అమిత్, మట్ట నవ్య, మౌనిక, పోలారి రాము, శివరాత్రి కృష్ణ, బుజ్జి నరసింహారావు, హసీనా, డి. రాము, వేముల కోటేశ్వరరావు, ఖదీర్ పాషా తదితరులు పాల్గొన్నారు...




## మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆకస్మిక మరణవార్త ఎంతో బాధాకరం - తాతా మధు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ జూలై**



ప్రజాసేవకు అంకితభావంతో పనిచేసిన ఆయన మరణం ప్రజలకు, రాజకీయ రంగానికి తీరని లోటు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు, అభిమానులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ఆ భగవంతుడు వారికి ప్రసాదించాలని కోరుకుంటున్నాను. తాతా మధుసూదన్ ఎమ్మెల్సీ

# రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వివరాలను వెంటనే పంపించాలి

**నాగర్ కర్నూల్ జూలై 31 నేషనలిస్ట్ వాయిస్**





**గడువులోగా ప్రక్రియ పూర్తి చేయాలి, అర్హుల ఎంపికలో పూర్తి పారదర్శకత పాటించాలి, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్,**

ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం లక్ష్యాలను సకాలంలో సాధించాలంటే క్షేత్రస్థాయిలో అధికారులు మరింత అప్రమత్తంగా పనిచేయాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ స్పష్టం చేశారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, ఇన్చార్జి పిడి హౌసింగ్ గోపాల్ నాయక్ లతో కలిసి హౌసింగ్ ఏఈలు, వివిధ శాఖల జిల్లా అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల రెండో విడత లబ్ధిదారుల వివరాల ఎంపిక తదితర అంశాలపై కలెక్టర్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..ఇం. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు అధికారులు వేగవంతమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పథకం అమలులో పారదర్శకత, వేగం, సమర్థతకు ప్రాధాన్యతనిస్తూ అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో ప్రయోజనాలు అందేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేసి, అర్హుల పూర్తి వివరాలను నిర్ణీత గడువులోగా జిల్లా కేంద్రానికి పంపించాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయడానికి అవసరమైన చర్యలను ముమ్మరం చేయాలని, జిల్లాలోని అన్ని మండలాల్లో ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి అందిన ప్రతి దరఖాస్తును నిశితంగా పరిశీలించాలని ఆదేశించారు. ఫీల్డ్ వెరిఫికేషన్‌ను వేగవంతంగా పూర్తి చేసి అర్హుల తుది జాబితాను సిద్ధం చేసి వెంటనే జిల్లా కలెక్టరేట్‌కు పంపించాలని సూచించారు.గుడిసెల్లో నివసిస్తున్న నిరుపేదలు, గృహరహిత కుటుంబాలు, అత్యంత వెనుకబడిన వర్గాలకు చెందిన అర్హులను ప్రత్యేకంగా గుర్తించి, వారికి రెండో విడతలో ప్రాధాన్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. లబ్ధిదారుల వివరాలను పంపించడంలో ఎలాంటి జాప్యానికి తావివ్వొద్దని స్పష్టం చేశారు. మండలాల వారీగా అర్హుల జాబితాలను పూర్తిస్థాయిలో సిద్ధం చేసి, అవసరమైన అన్ని వివరాలతో వెంటనే జిల్లా కేంద్రానికి సమర్పించాలని సూచించారు. సమాచారం పంపడంలో నిర్లక్ష్యం లేదా ఆలస్యం జరిగితే పథకం అమలు కూడా జాప్యానికి గురయ్యే అవకాశం ఉంటుందని, ప్రతి అధికారి తన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ అర్హుల ఎంపికలో పూర్తి పారదర్శకతను కొనసాగించాలని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అనర్హులు జాబితాలో చోటు దక్కకుండా, అదే సమయంలో నిజమైన అర్హులు ఒక్కరూ మినహాయింపుకు గురికాకుండా అధికారులు క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన చేపట్టాలని ఆదేశించారు. గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి ఎంపిక ప్రక్రియను వేగవంతం చేయాలని, నిర్ణీత గడువులోగా లబ్ధిదారుల వివరాలను ప్రభుత్వానికి పంపించి రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రక్రియలో ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని, పథకం అమలులో నాణ్యత, పారదర్శకత, జవాబుదారీతనమే విజయానికి మూలమని, ప్రతి అధికారి ప్రజలకు జవాబుదారిగా పనిచేయాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో డిపిఓ శ్రీరాములు, హౌసింగ్ ఏఈ లు ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# "మాచన" లేఖ కు కేంద్రం స్పందన కోట్పా చట్టం అమలు కు ఆదేశాలు


F. No.Z.22022/2/2025-TC/PG
Government of India
Ministry of Health and Family Welfare
(Tobacco Control Section)

Nirman Bhawan, New Delhi
Dated: 24/07/2025

To,
The State Nodal Officer
Tobacco Control Cell
Department of Health
Government of Telangana

Subject: Forwarding of Public Grievance received from Shri Raghunandan Maachana—reg.

Sir,

I am directed to forward herewith a public grievance received from Shri Raghunandan Maachana through CP Gram (Grievance Registration No PRSEC/E/2025/0029037), which is self-explanatory.

2. The Ministry has also recently issued a detailed advisory to all States and Union Territories (Vide DO No.Z.22022/2/2025-TC/PG dated 18th July 2025), urging them to strengthen enforcement of existing laws and take proactive action through State Tobacco Control Cells, law enforcement agencies, and local authorities. (Copy enclosed)

3. You are requested to take appropriate action in accordance with the provisions of COTPA, 2003 and provide an Action Taken Report (ATR) to this Ministry and the petitioner at the earliest.

Encl.: As above.

Yours faithfully,
SURYA PRAKASH
Under Secretary to the Government of India

Copy for (information): Shri Raghunandan Maachana

"హలో! యే రఘునందన్ మాచన హై..?!" అంటూ..రాష్ట్రపతి భవన్ అధికార వర్గాలు తనకు ఫోన్ చేసి కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ను పొగాకు నియంత్రణ సెల్ ను రాష్ట్రపతి భవన్ ఆదేశించిన వైనం గురించి తనకు వివరించినట్టు రఘునందన్ చెప్పారు.శుక్రవారం నాడు ఆయన హైదరాబాద్ లో మాట్లాడుతూ.. గ్రామ స్థాయి లో పొగాకు నియంత్రణ కు ఆదేశిస్తూ.. కోట్పా చట్టం ను చిత్తశుద్ధి తో అమలు చేయాలని రాష్ట్రాలకు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ రాసిన లేఖ ను తనకు ఇ మెయిల్ ద్వారా అందించారని రఘునందన్ చెప్పారు. వివరాల్లోకి వెళ్తే.. విద్యార్థులు, యువత పొగాకు ఉత్పత్తుల కు,స్మోకింగ్ కు బలి కాకుండా సమాజ హితం దిశగా చర్యలు తీసుకోవాలని కోరుతూ.. పొగాకు నియంత్రణ అంతర్జాతీయ అవార్డు గ్రహీత,పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాశిల్దార్ మాచన రఘునందన్ రాష్ట్రపతి కి చేసిన విజ్ఞప్తి కి కేంద్రం సానుకూలంగా స్పందించింది. రాష్ట్రపతి భవన్ ఆదేశం మేరకు కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి నుంచి ఈ మేరకు అన్ని రాష్ట్రాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు.. టుబాకో కంట్రోల్ లో భాగంగా "కోట్పా" చట్టం ను పకడ్బందీగా ..అమలు చేయాలని సూచిస్తూ..కేంద్ర ఆరోగ్య శాఖ అదనపు కార్యదర్శి లేఖ రాశారు. ఈ విషయాన్ని మంగళ వారం నాడు ఇ మెయిల్ ద్వారా తెలియపరిచినట్టు మాచన రఘునందన్ తెలిపారు. గ్లోబల్ అడల్ట్ టుబాకో సర్వే(జి ఏ టి ఎస్) ప్రకారం దేశ వ్యాప్తంగా దాదాపు 26.7 కోట్ల మంది యువత వివిధ రూపాల్లో పొగాకు ఉత్పత్తుల వినియోగం వల్ల తీవ్రంగా ప్రభావితం అవుతున్నారని ఈ లేఖ లో వివరిస్తూ.. రాష్ట్రాలు కోట్పా చట్టం ను చిత్తశుద్ధి తో అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని హెల్త్ సెక్రెటరీ ల కు ఘాటు లేఖ రాశారు. గ్రామ పంచాయతీ స్థాయి వరకు పొగాకు నియంత్రణ చర్యలు తీసుకోవాలని స్పష్టం గా పేర్కొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతాల వికాసానికి సమగ్ర కృషి

**మౌలిక వసతులు, రవాణా మెరుగుదలపై ప్రత్యేక దృష్టి**

**ప్రణాళికాబద్ధంగా హైలెవెల్ వంతెనల నిర్మాణం పూర్తిచేస్తాం**

**ప్రజల అవసరాలు, సంక్షేమానికే ప్రథమ ప్రాధాన్యం**

**కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ జూలై 31.**

లక్ష్మీదేవిపల్లి ఏజెన్సీ ప్రాంతాల సమగ్ర వికాసానికి, మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తామని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని హేమచంద్రపురం – అనిశెట్టిపల్లి గ్రామాల మధ్య గల ముర్రేడు వాగుపై రూ.7.00 కోట్ల వ్యయంతో నిర్మించనున్న హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. అదేవిధంగా రేగళ్ల ప్రాంతంలోని మున్నాతండా – పెద్దతండా గ్రామాల మధ్య గంగమ్మగుడి వాగుపై రూ.1.80 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించబోయే మరో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు కూడా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాంతాల్లో గ్రామీణ రవాణా వ్యవస్థను మెరుగుపరచడం, గ్రామాల మధ్య అనుసంధానాన్ని పెంచడం అత్యంత కీలకమని పేర్కొన్నారు. వర్షాకాలంలో వాగులు ఉప్పొంగి బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయే మారుమూల గ్రామీణ, ఏజెన్సీ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వంతో పోరాడి నిధులు మంజూరు చేయించామని తెలిపారు. మౌలిక సదుపాయాల కల్పనకు నిధుల సమీకరణలో ఎక్కడా రాజీపడేది లేదని స్పష్టం చేశారు. ఈ వంతెనల నిర్మాణం పూర్తయితే పరిసర గ్రామాల ప్రజలకు సత్వర రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుందన్నారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, ఎంపిడిఓ సుస్మిత, తహశీల్దార్ శిరీష, అధికారులు రఘురామయ్య, శ్రీకాంత్, కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, మండల కార్యదర్శి దీటి లక్ష్మీపతి, రత్నకుమారి, సర్పంచులు అంజలి, పూర్ణ, హతిరామ్, వీరబాబు, దేవరగట్ల రాంబాబు, సపావట్ రవి, జర్పుల ఉపేందర్, గోవిందు, వెంకటనర్సయ్య, సత్యనారాయణ, ఎల్లావుల ఉపేందర్, బైటాని కృష్ణ, పూర్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వాటర్ ప్లాంట్ ప్రారంభించిన మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ జూలై 31**





ఖమ్మం నగర కార్పొరేషన్ 2వ డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు షేక్ మదర్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వాటర్ ప్లాంట్ ను మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా బచ్చు విజయ్ కుమార్, స్థానిక నాయకులతో కలిసి వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించి, ప్లాంట్‌లోని మోటార్లను ఆన్ చేసి తాగునీటి సరఫరాను ప్రారంభించారు. అనంతరం ప్లాంట్‌ను పరిశీలించి, ప్రజలకు నాణ్యమైన, స్వచ్ఛమైన తాగునీటిని అందించే లక్ష్యంతో ఈ సేవలను ప్రారంభించడం అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం షేక్ మదర్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి, ఆయన ప్రారంభించిన ఈ నూతన వ్యాపారం విజయవంతంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ దండ జ్యోతి రెడ్డి, అయ్యప్ప రెడ్డి, నాయకులు చిలుమూరు కోటి , సద్దాం షేక్, మాటేటి కిరణ్, ఎండీ.ఫయాజ్ , హెచ్. ప్రసాద్, హెచ్ వెంకటేశ్వర్లు, డివిజన్ నాయకులు. బి ఎస్ ఎన్ రెడ్డి, మెడబోయిన.పెద్ద మల్లేశం, కాట్రాల దినేష్, మెడబోయిన .ఉపేందర్, కొచ్చర్ల. రాజు, కొట్లా. ఉపేంద్ర చారి, కొట్టే .నాగేంద్రబాబు, వంగర కొండల్,గాజుల .అనిల్, తోట. సుధాకర్, గెలవయ్య , తంగెళ్లపల్లి శ్రీనివాస్ తీగల సతీష్ గౌడ్, మిర్యాల రమేష్, కొల్లేటి. సురేష్ మరియు కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# బ్యాంకుల వద్ద, ప్రజలు ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలి - ఎస్సై ఎస్.ఎం. నవీద్

**కృష్ణ నేషనలిస్ట్ వాయిస్**





బ్యాంకుల వద్ద, ప్రజలు ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై ఎస్.ఎం. నవీద్ సూచించారు. ప్రజల భద్రత లక్ష్యంగా కృష్ణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్‌బిఐ బ్యాంకు, యూనియన్ బ్యాంకు ను కృష్ణ ఎస్సై ఎస్.ఎం. నవీద్ శుక్రవారం పరిశీలించారు. బ్యాంకు లో అమలులో ఉన్న భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరు, సెక్యూరిటీ విధులు, నగదు లావాదేవీల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించి బ్యాంకు అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా బ్యాంకుకు వచ్చిన ఖాతాదారులకు నగదు లావా దేవీల సమయంలో తీసుకో వాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అలాగే సైబర్ మోసాలు, నగదు దొంగతనాలు, మోసగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ అవగాహన పోస్టర్లను బ్యాంకు ఆవరణలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై ఎస్.ఎం. నవీద్ మాట్లాడుతూ... బ్యాంకులకు వచ్చే ప్రజలు తమ ఖాతాలకు సంబంధించిన ఓటీపీలు, ఏటీఎం పిన్ నంబర్లు, బ్యాంకు వివరాలు, వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. అపరిచితుల సహాయం తీసుకుని నగదు డ్రా చేయడం, డిపాజిట్ చేయడం, ఏటీఎం వినియోగించడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని తెలిపారు.అధిక మొత్తంలో నగదు తీసుకెళ్లే సమయంలో సాధ్యమైనంత వరకు ఒంటరిగా వెళ్లకుండా కుటుంబ సభ్యులు లేదా నమ్మకమైన వ్యక్తిని వెంట తీసుకెళ్లాలని సూచించారు. బ్యాంకు పరిసరాల్లో అనుమానాస్పదంగా సంచరించే వ్యక్తులు, అనుమానాస్పద వస్తువులు కనిపించిన వెంటనే బ్యాంకు సిబ్బంది లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.బ్యాంకు అధికారులు సీసీ కెమెరాలు ఎప్పటికప్పుడు పనిచేసేలా చూడడంతో పాటు, భద్రతా సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు ఆలస్యం చేయకుండా వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.ప్రజలు అప్రమత్తంగా ఉంటేనే చోరీలు, మోసాలు, సైబర్ నేరాలను సమర్థవంతంగా అరికట్టవచ్చని ఎస్సై పేర్కొన్నారు. పోలీస్ శాఖ ప్రజల భద్రత కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని ఎస్సై నవీద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ సందేశ్, ఏఎస్ఐ సురేందర్, కానిస్టేబుల్ శివంద్ర చారీ, పోలీస్ సిబ్బంది, సర్పంచ్ వెంకటేష్ , మహదేవ్,ఖాతాదారులు , ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ప్రభుత్వ రాయితీలు పూర్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలి

**ఉద్యాన పంటలు, పాడి పరిశ్రమ, కూరగాయల సాగు, ఆయిల్ పామ్‌పై విస్తృత అవగాహన కల్పించాలి**

**వ్యవసాయ, ఉద్యాన శాఖల పనితీరుపై**

**జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ సమీక్ష**

**నాగర్ కర్నూల్ నేషనలిస్ట్ వాయిస్**

నాగర్‌కర్నూల్ జిల్లాలో వ్యవసాయ, ఉద్యాన శాఖల ద్వారా అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమల వుతున్నాయా లేదా అనే అంశంపై జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ శు క్రవారం సాయంత్రం వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, పాడి పరిశ్రమల శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్‌లో జరిగిన ఈ సమావేశంలో వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక శాఖల అధికారులు పాల్గొన్నారు. రైతులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాల అమలు, సబ్సిడీల పంపిణీ, పంటల విస్తరణ, అవగాహన కార్యక్రమాలు, రైతుల సమస్యలు తదితర అంశాలపై శాఖల వారీగా మండలాల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....., రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఆ దిశగా ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకం అర్హులైన రైతులకు సకాలంలో చేరేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలని ఆదేశించారు. రైతులు ప్రభుత్వ పథకాలపై సరైన సమాచారం లేక నష్టపోయే పరిస్థితి తలెత్తకుండా గ్రామస్థాయిలోనే విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మండల వ్యవసాయ శాఖ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి ఏ.ఈ.ఓ తమ క్లస్టర్ లోని రైతులు 100 ఎకరాల్లో కూరగాయలు సాగు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కూరగాయల సాగు చేస్తే రైతులకు ఒక ఎకరానికి 3000 రూపాయల నుండి 5000 రూపాయల వరకు రాయితీ ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. క్షేత్రస్థాయిలో రైతులను నేరుగా కలుసుకుని వారి సమస్యలను తెలుసుకొని, వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అందిస్తున్న వివిధ రకాల రాయితీలు, సబ్సిడీలు, ప్రోత్సాహక పథకాలు పారదర్శకంగా అర్హులైన రైతులకు అందేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, సాంకేతిక సూచనలు, వ్యవసాయ సలహాలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచాలని సూచించారు. ముఖ్యంగా ఉద్యాన పంటల సాగు విస్తరణపై ప్రత్యేక దృష్టి సారించాలని, కూరగాయల సాగు ద్వారా రైతులు తక్కువ వ్యవధిలో అధిక




ఆదాయం పొందే అవకాశాలు ఉన్నందున ఉద్యాన శాఖ అధికారులు రైతులను ప్రోత్సహించాలని సూచించారు. ప్రభుత్వం ఉద్యాన పంటలకు అందిస్తున్న సబ్సిడీలు, డ్రిప్ ఇరిగేషన్, మొక్కల పంపిణీ, ఇతర ప్రోత్సాహకాలపై రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని ఆదేశించారు. అదేవిధంగా ఆయిల్ పామ్ సాగును ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రోత్సహిస్తోందని, ఈ పంట సాగు వల్ల రైతులకు దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయం లభించే అవకాశం ఉందని తెలిపారు. ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, మొక్కల పంపిణీ, నిర్వహణ విధానాలు, మార్కెటింగ్ సదుపాయాలపై రైతులకు గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఉద్యాన శాఖ అధికారులకు సూచించారు. ఆయిల్ పామ్ సాగుకు అనుకూలమైన ప్రాంతాలను గుర్తించి రైతులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. వ్యవసాయ, ఉద్యాన శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ రైతులకు మెరుగైన సేవలు అందించాలని,ప్రతి మండలంలో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ రైతులతో నిరంతరం మమేకమై ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలని, పంటల పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించి అవసరమైన సాంకేతిక సూచనలు అందించాలని చెప్పారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించడం అధికారుల బాధ్యత అని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదని, ప్రతి దరఖాస్తును నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. రైతులు ప్రభుత్వంపై నమ్మకం పెంచుకునేలా పారదర్శకంగా సేవలు అందించాలని, అర్హులైన ఒక్క రైతు కూడా ప్రభుత్వ పథకాల ప్రయోజనాలకు దూరం కాకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్, హార్టికల్చర్ అధికారి వెంకటేశం, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జ్ఞాన శేఖర్ ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# టీఎన్జీవోఎస్ ఆధ్వర్యంలో కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్‌కు ఘన సన్మానం

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

టీఎన్జీవోఎస్ (తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ సంఘం) ఆహ్వానం మేరకు కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ టీఎన్జీవోఎస్ జిల్లా కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా టీఎన్జీవోఎస్ నాయకులు, సభ్యులు మేయర్ ని శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. నగరాభివృద్ధికి మేయర్ కొలగాని శ్రీనివాస్ చేస్తున్న సేవలను టీఎన్జీవోఎస్ నాయకులు అభినందించారు. ప్రజా సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుద్ధ్యం, పచ్చదనం వంటి అంశాల్లో మేయర్ తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ, టీఎన్జీవోఎస్ సభ్యులు అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తారని, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పరస్పర సహకారంతో పనిచేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి లక్ష్మణరావు, కిరణ్, అభేందర్ సింగ్, సందీప్ రాజేష్, రఘుతం రెడ్డి, అమరేందర్ రెడ్డి, పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు బొంకూరు శంకర్, మామిడి రమేష్, కరీంనగర్ జిల్లా నాయకులు, కార్యవర్గ సభ్యులు, వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.



# ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి

**పాత విధానంలోనే ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలు చేయాలి**

**ఆర్డీవోకు బీసీ యువజన సంఘం వినతి**

**కోరుట్ల, నేషనలిస్ట్ వాయిస్**

విద్యార్థుల ఫీజు బకాయిలను తక్షణమే విడుదల చేయడంతో పాటు, పాత విధానంలోనే ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కొనసాగించాలని కోరుతూ బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో కోరుట్ల ఆర్డీవో ఎల్. జీవాకర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య, బీసీ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, నిరుద్యోగ జేఏసీ అధ్యక్షులు నీలం వెంకటేష్ సంయుక్త పిలుపు మేరకు ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి షికారి గోపికృష్ణ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యను జిల్లా, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి విద్యార్థులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆర్డీవోను కోరారు. 14 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రూ.8,000 కోట్ల ఫీజు బకాయిలను యుద్ధప్రాతిపదికన విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. పాత విధానంలోనే ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కొనసాగించాలని, కొత్త విధానాలతో విద్యార్థులు ఇబ్బందులు పడకుండా చూడాలని అన్నారు. విద్యార్థుల హక్కు విద్య ఫీజు రీయింబర్స్‌మెంట్ మా హక్కు" అని నినదిస్తూ, విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటం ఆడకుండా తక్షణమే బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తుమ్మనపెల్లి రాజేంద్రప్రసాద్ సీనియర్ నాయకులు నిమ్మల రంజిత్ కుమార్ సురేందర్ పట్టణ అధ్యక్షులు ఏనుగందుల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# రూ.1.80 కోట్లతో రేగళ్ళ పెద్ద తండా మునియా తండా హై లెవెల్ బ్రిడ్జికి శంకుస్థాపన

**సర్పంచ్ లావుడ్య పూర్ణ అధ్యక్షతన సమావేశంలో**

**గ్రామ అభివృద్దే నా ధ్యేయం అంటున్న లౌడియా పూర్ణ నాయక్**

**ఘనంగా కార్యక్రమం గ్రామ అభివృద్ధికి సమగ్ర వినతిపత్రం అందజేత**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో నేషనలిస్ట్ వాయిస్**

లక్ష్మీదేవి పల్లి మండలం రేగళ్ళ పెద్ద తండా గ్రామపంచాయతీ పరిధిలోని రేగళ్ళ పెద్ద తండా నుండి మునియా తండా వెళ్లే ప్రధాన రహదారిపై రూ.1.80 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 0/100 హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు కొత్తగూడెం నియోజకవర్గ గౌరవ ఎమ్మెల్యే శ్రీ కూనంనేని సాంబశివరావు ఈరోజు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమం రేగళ్ళ పెద్ద తండా సర్పంచ్ శ్రీ లావుడ్య పూర్ణ అధ్యక్షతన ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ లావుడ్య పూర్ణ ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికి సన్మానించారు. సర్పంచ్ లావుడ్య పూర్ణ మాట్లాడుతూ, కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే శ్రీ కూనంనేని సాంబశివరావు కాంగ్రెస్ ప్రభుత్వం ఇంద్రమ్మ రాజ్యంలో గౌరవ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి నాయకత్వంలో, గౌరవ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీనివాస్ రెడ్డి తో కలిసి నిరంతరం కృషి చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తున్నారని కొనియాడారు. అనంతరం గ్రామ సమగ్ర అభివృద్ధికి సంబంధించిన వినతిపత్రాన్ని ఎమ్మెల్యే కి అందజేశారు. వినతిపత్రంలో ఉమ్మడి గ్రామపంచాయతీ పరిధిలోని గిరిజన రైతులకు పట్టా హక్కులు కల్పించడం, కేటీపీఎస్ మరియు ఎన్ఎండీసీ/నవభారత్ పరిశ్రమల సమీపంలో గ్రామం ఉన్నందున సీఎస్ఆర్ ( సి ఎస్ ఆర్ ) నిధుల ద్వారా అభివృద్ధి పనులు చేపట్టడం, అంగన్‌వాడీ కేంద్రానికి ప్రహరీ గోడ నిర్మాణం, గ్రామంలో డ్రైనేజీల నిర్మాణం, గట్టుమల్ల ఆర్ & బి రోడ్ నుండి మునియా తండా వరకు బీటీ రోడ్డు, ఆశ్రమ హాస్టల్ నుండి శేఖరం బంజారా రైల్వే స్టేషన్ వరకు బీటీ రోడ్డు నిర్మాణం వంటి అభివృద్ధి పనులను చేపట్టాలని కోరారు. అలాగే రేగళ్ల చెరువు నుండి కరకవాగు వరకు వేస్తున్నటువంటి బీటి రోడ్డు షోల్డర్ ఇరువైపులా చెరువు మట్టి వాడుతున్నారని నాణ్యత పరిణామాలోపం ప్లాస్టిక్ ఇండెక్స్ 6 శాతం కంటే తక్కువ ఉండదని భవిష్యత్తులో రోడ్డు కుంగిపోయే అవకాశం ఉందని ఇట్టి విషయాన్ని సంబంధిత అధికారులతో విచారణ జరిపి శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ని కోరడం జరిగింది. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే శ్రీ కూనంనేని సాంబశివరావు గ్రామ అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలను పరిశీలించి, అన్ని పనులు





పూర్తయ్యే వరకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దూదియా తండా సర్పంచ్ బానోత్ రమేష్ , బాబుజి తండా సర్పంచ్ హాతిరాం, ట్రైబల్ డీఈ శ్రీకాంత్, ఎమ్మార్వో , ఎంపీడీవో ,ఎస్ఐ, ఉపసర్పంచ్ సునీత, వార్డు సభ్యులు మోహన్, సీతారాం నూనావత్ శంకర్ ధారావత్ ధూమ్లు సిపిఐ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు మరియు అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆగస్టు 7న బెంగళూరులో జరగనున్న జాతీయ ఓబీసీ మహాసభలు విజయవంతం చేయాలి ఎమ్మెల్సీ : నెల్లికంటి సత్యం

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు మండలం జూలై 31**

నల్గొండ జిల్లా చండూరు మున్సిపాలిటీ కేంద్రంలో బీసీ యువజన సంఘం, విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఆగస్టు 7న బెంగళూరులో నిర్వహించనున్న జాతీయ ఓబీసీ మహాసభల పోస్టర్‌ను ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంత చంద్రశేఖర్ గౌడ్,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్ ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పాల్గొని మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఓబీసీల సామాజిక,విద్యా,రాజకీయ హక్కుల సాధన కోసం నిర్వహిస్తున్న ఈ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నల్ల మధు యాదవ్,కార్తీక్ వీరమల్ల మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు పాల్గొన్నారు.

**ప్రధాన డిమాండ్లు:**

1.దేశవ్యాప్తంగా నిర్వహించే జనగణనలో ఓబీసీ కుల గణనను తప్పనిసరిగా చేపట్టాలి. 2.మహిళా రిజర్వేషన్ బిల్లులో ఓబీసీ మహిళలకు ప్రత్యేక సబ్ కోటా కల్పించాలి. 3.జనాభా నిష్పత్తి ప్రకారం ఓబీసీలకు రిజర్వేషన్ల శాతాన్ని పెంచాలి. 4.పార్లమెంట్,అసెంబ్లీలు ఇతర చట్టసభల్లో ఓబీసీలకు తగిన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించే విధంగా రాజకీయ రిజర్వేషన్లను అమలు చేయాలి. 5.ఓబీసీల హక్కుల సాధన, సామాజిక న్యాయం, రాజ్యాంగబద్ధమైన అవకాశాలు. ఈ జాతీయ మహాసభలకు నల్లగొండ జిల్లాలోని విద్యార్థి నాయకులు,యువజన నాయకులు,మహిళా సంఘాల నాయకులు,ప్రజా సంఘాల ప్రతినిధులు, బీసీ ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని బీసీ యువజన సంఘం విద్యార్థి సంఘం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిపిఐ మండల కార్యదర్శి నలపరాజు సతీష్, బలపరాజు రామలింగం, ముక్కల వెంకన్న ,జిల్లా ధనమా శ్రీనివాస్,కో ఆప్షన్ కల్లెట్ల చంద్రకళ మారయ్య, వివిధ పార్టీ నాయకులు దోటి వెంకన్న ,అందరిక పరమేష్,రామకృష్ణ ,బోడ కిరణ్, దోటి చంద్రశేఖర్ , మారగోని శివ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి

**గడ్డంపల్లి గ్రామంలో పాఠశాల ఆకస్మిక తనిఖీ**

**మరియు కలుపు మొక్కల నివారణ కార్యక్రమం**

**గ్రామ సర్పంచ్ వెన్నెల శేఖర్**

**నాగర్ కర్నూల్ నేషనలిస్ట్ వాయిస్**





తెలకపల్లి మండల పరిధిలోని గడ్డంపల్లి గ్రామ పంచాయతీ లో గ్రామ సర్పంచ్ వెన్నెల శేఖర్ ఆధ్వర్యంలో, 8వ మరియు 10 వార్డు సభ్యులు పద్మ, రేనయ్య , తో కలిసి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత, పరిశుభ్రత మరియు నిర్వహణను పరిశీలించి, సంబంధిత సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు. విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా వచ్చే ఉచిత బట్టలు అందజేయాలని సూచించారు. పాఠశాలలో నమోదు ఉన్న తర్వాత ఏ ఒక్కరు కూడా బడి బయట ఉండరాదని ఎవరైతే బడికి రాకుంటే వారి కుటుంబాల దగ్గరికి వెళ్లి కౌన్సిలింగ్ నిర్వహిద్దామని సూచించారు. పాఠశాలలో విద్యార్థులకు క్రమం తప్పకుండా విద్యాబాదులో చేయాలని . రెగ్యులర్గా పాఠశాలకు రావాలని. విద్యార్థులందరూ ఆరోగ్యంతో ఉండే విధంగా సూచనలు పాటించాలని సూచించారు. అలాగే గ్రామంలోని వీధులు, ఖాళీ ప్రదేశాల్లో పెరిగిన కలుపు మొక్కలను నివారించేందుకు కలుపు మందు (వీడ్ కిల్లర్) పిచికారీ కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉంచేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు సర్పంచ్ వెన్నెల శేఖర్ తెలిపారు.

# 22వ డివిజన్‌లో మహాశక్తి స్టీల్ బ్యాంక్ ప్రారంభించిన నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

**ప్లాస్టిక్‌కు బదులుగా స్టీల్ వినియోగాన్ని ప్రోత్సహించాలి మేయర్**

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

కరీంనగర్ నగరంలోని 22వ డివిజన్‌లో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడే లక్ష్యంతో ఏర్పాటు చేసిన మహాశక్తి స్టీల్ బ్యాంక్ ను నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతోందని, అందువల్ల ప్రజలు ప్లాస్టిక్ వస్తువులకు బదులుగా స్టీల్ పాత్రలను వినియోగించే అలవాటు పెంపొందించుకోవాలని సూచించారు. సమాజంలో పర్యావరణహిత జీవన విధానాన్ని ప్రోత్సహించేందుకు మహాశక్తి స్టీల్ బ్యాంక్ ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. 22వ డివిజన్‌లో జరిగే వివాహాలు, శుభకార్యాలు, సామాజిక కార్యక్రమాల్లో ప్లాస్టిక్ పాత్రల వినియోగాన్ని పూర్తిగా నివారించే ఉద్దేశంతో లి1000 స్టీల్ ప్లేట్లు, 200 స్టీల్ గ్లాసులతో కూడిన స్టీల్ బ్యాంక్‌ను అందుబాటులోకి తీసుకువచ్చామనిలి తెలిపారు. ఈ స్టీల్ పాత్రలను డివిజన్‌లోని ప్రజలకు శుభకార్యాల సందర్భాల్లో ఉచితంగా అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రజల్లో అవగాహన పెంచి ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని మేయర్ అన్నారు. నగరంలో స్వచ్ఛతతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బండ రమణారెడ్డి, బొడ్ల కృష్ణ, పెద్ది శ్రీనివాస్, తిరుమల్ రెడ్డి, శ్రీకాంత్, వేణుగోపాల్, రాజశేఖర్ రెడ్డి, మల్లారెడ్డి, కొండలరావు, ప్రభాకర్ రెడ్డి, శ్రీధర్, రవి, సంతోష్ రెడ్డి, మధు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# "హకా రైతు సేవ కేంద్రం" ప్రారంభించిన ఎమ్మెల్సీ: నెల్లికంటి సత్యం





**నేషనలిస్ట్ వాయిస్ చండూరు మండలం**

నల్లగొండ జిల్లా చండూరు మున్సిపాలిటీ పరిధిలోని బస్టాండ్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'హకా రైతు సేవ కేంద్రం'శుక్రవారం ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ రైతులకు ఎరువులు అందు బాటులో ఉంటాయని దీనిని ప్రతి ఒక్క రైతు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు,వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు వీరితో పాటు కౌన్సిలర్ బుషిపాక వాసు, జెల్ల ధనమ్మ ,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఐతరాజు మల్లేష్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దోటి వెంకన్న సుజాత,నలపరాజు సతీష్, జాల వెంకన్న,దోటి వెంకన్న, కల్లెట్ల మారయ్య,హైమద్ ప్రజా ప్రతినిధులు,రైతులు పాల్గొన్నారు.

# ప్రజల భాగస్వామ్యంతోనే పారిశుధ్యం మెరుగవుతుంది

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు మండలం జులై 31**



నల్గొండ జిల్లా చండూరు మున్సిపాలిటీలో గత నాలుగు రోజులుగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ మల్లేశం ఆధ్వర్యంలో మున్సి పాలిటీలోని అన్ని వార్డులలో దోమల మందు పిచికారి చేయిం చడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లా డుతూ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో పారిశుధ్య పనులు చేపడుతున్నామని, పరి సరాలను మాతోపాటు, మున్సిపాలిటీ ప్రజల భాగస్వామ్యంతోనే పారిశుధ్యం వైపు అడుగులు వేస్తున్నామని, రోడ్లన్నీ పరిశుభ్రంగా ఉండాలి అంటే ప్రజల యొక్క భాగస్వామ్యం ముఖ్యమని,ప్రజలందరూ సహకరించి పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు.వర్షాకాలం రీత్యా పరిసరాలు పరిశుభ్రంగా లేకపోతే అంటువ్యాధులు సోకే ప్రమాదం ఉంది కాబట్టి పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా దోమల బారి నుండి మనకు మనం రక్షించుకోవాలంటే మన ఇంటి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కౌన్సిలర్లు, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు..

# పుష్పాలంకరణ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్

**నాగర్ కర్నూల్ జూలై 31 నేషనలిస్ట్ వాయిస్**

పెద్దకొత్తపల్లి మండలం నక్కలపల్లి గ్రామానికి చెందిన పుట్టపాగ లలిత చిన్న నాగులు దంపతుల కుమార్తె లలితలి పుష్పాలంకరణ కార్యక్రమం సందర్భంగా నిర్వహించిన ఆహ్వాన వేడుకకు పెద్దకొత్తపల్లి మండలం మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా బాలికకు అక్షింతలు వేసి ఆశీర్వదించిన ఆయన, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవిస్తూ, ఉన్నత విద్యను అభ్యసించి తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెద్దకొత్తపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వి. సత్యం, గ్రామ సర్పంచ్ మొట్టే కురుమయ్య, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ నాగపూర్ విష్ణు, మాజీ ఎంపీపీ వరదరాజుల వెంకటేశ్వరరావు, ఉపసర్పంచ్ కొత్త రవీందర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మేకల మల్లేష్, గ్రామ మాజీ ఎంపీటీసీ డి. రవికుమార్, గ్రామ వార్డు సభ్యులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు పాల్గొని బాలికకు అక్షింతలు వేసి తమ ఆశీర్వాదాలు అందజేశారు.



# భక్తుల విశ్వాసమే ప్రధానం సంప్రదాయాల పరిరక్షణే మా సంకల్పం

**బీజేపీ కొల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ ఎల్లేని సుధాకర్ రావు**

**నాగర్ కర్నూల్ జూలై 31 నేషనలిస్ట్ వాయిస్**

పెద్దకొత్తపల్లి మండలంలోని నాయినోనిపల్లి శ్రీ మైసమ్మ తల్లి దేవాలయం వేలాది మంది భక్తుల ఆరాధ్య దైవం. ఆలయ సంప్రదాయాలు, భక్తుల మనోభావాలు ఎలాంటి ఆటంకం లేకుండా కొనసాగాలనే లక్ష్యంతో, జట్కా పద్ధతి నిర్వహణకు అనువైన స్థలాన్ని బీజేపీ కొల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ ఎల్లేని సుధాకర్ రావు స్వయంగా పరిశీలించారు.ప్రజల సమస్యలను క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించి పరిష్కారం చూపడమే ఆయన పని తీరు. భక్తుల అభిప్రాయాలను తెలుసుకుంటూ, ఆలయ సంప్రదాయాలు కొనసాగేందుకు అవసరమైన చర్యలు చేపట్టే దిశగా ముందుకు సాగుతున్నారు. దేవాలయాల అభివృద్ధిడ ధర్మ పరిరక్షణడ భక్తుల గౌరవం ఈ మూడు అంశాలే ఎల్లేని సుధాకర్ రావు ప్రజాసేవకు నిదర్శనం. ధర్మాన్ని కాపాడే నాయకత్వం భక్తుల విశ్వాసాన్ని నిలబెట్టే సంకల్పం ప్రజల మధ్యే ఉండే ప్రజానాయకుడు శ్రీ ఎల్లేని సుధాకర్ రావు,భారతీయ జనతా పార్టీ పెద్దకొత్తపల్లి మండలం



# రైస్ మిల్లర్ల పై మరోసారి ఘాటు వ్యాఖ్యలు!!

- ఎమ్మెల్యే మీద ప్రేమ ఉంటే రైతులను నిండా ముంచుతారా
- మీ అవినీతి బయట పెడతా - ఆధారాలు సిబిఐకి ఈడీకి ఇస్తా
- నాతో బేరాలు లేవు, రైతుల కోసం ఎందాకైనా వెళ్తా
- రోజుకో ఆధారంతో బయట పెడతా - రైతుల మధ్య చర్చకు సిద్ధమా?
- రైస్ మిల్లర్లకు బీజేపీ నేత సూటి సవాల్
- ధాన్యం కుంభకోణంపై బీజేపీ నేత గొట్టి ముక్కుల సురేష్ రెడ్డి హెచ్చరిక



**సుల్తానాబాద్ జులై-31 నేషనలిస్ట్ వాయిస్**

రైతులను నిండా ముంచి వందల కోట్లు వెనకేసుకున్న రైస్ మిల్లులపై బీజేపీ నేత సురేష్ రెడ్డి మరోసారి నిప్పులు చెరిగారు. ఇటీవల పెద్దపల్లిలో ధాన్యం కొనుగోళ్లు, సీఎంఆర్ ధాన్యం తరలింపు అంశంలో ఏడు వందల కోట్ల స్కామ్ జరిగిందని ఆధారాలతో సహా బయటపెట్టిన సురేష్ రెడ్డి తాజాగా కొన్ని రైస్ మిల్లుల పై మళ్ళీ సంచలన ఆరోపణలు చేశారు. తనకు అవగాహన లేదంటూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టిన రైస్ మిల్ అసోసియేషన్ సభ్యులపై సురేష్ రెడ్డి నిప్పులు ఘాటు గా విమర్శలు చేశారు.పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు మీద రైస్ మిల్లర్లకు ప్రేమ ఉంటే.. రైతులను నిండా ముంచుతారా అని ప్రశ్నించారు. సివిల్ సప్లై అధికారులు, రైస్ మిల్లర్లు, గోదాం నిర్వాహకులు చేసిన అవినీతిని తాను బయట పెడితే కొందరు రైస్ మిల్లర్లకు ఎందుకంత నొప్పి అంటూ ఆయన ప్రశ్నించారు. ఎమ్మెల్యే విజయ రమణారావు కు దమ్ముంటే పెద్దపల్లి నియోజకవర్గంలోని రైస్ మిల్లుల్లో జరిగిన కుంభకోణాలపై విజిలెన్స్ ఎంక్వైరీ నిర్వహించి దొంగలపై కఠిన చర్యలు తీసుకునే దమ్ముందా అని సవాల్ విసిరారు. ఇటీవల ఏడు వందల కోట్ల హమాలీ చార్జీల కుంభకోణంపై తాను బయటపెట్టిన ఆధారాలను చూసి గోదాం నిర్వాహకులు, అధికారులు, రైస్ మిల్లర్లలో వణుకు పుట్టిందని అన్నారు.

**రైతుల మధ్య చర్చకు వెళ్దామా?**

పెద్దపల్లి నియోజకవర్గంలో కొనుగోలు జరిపిన మొదటి రోజు మాత్రమే బస్తాకు నలభై కిలోలు తూకం వేశారని, రెండో రోజు నుంచి ఒక బస్తాకు రెండు కిలోలు అదనంగా తూకం వేశారని సురేష్ రెడ్డి విమర్శించారు. పెద్దపల్లి నియోజకవర్గంలో ధాన్యం కొనుగోళ్లలో రైతులను నిండా ముంచలేదంటూ ఎమ్మెల్యే సహా కొందరు రైస్ మిల్లర్లు పబ్లిసిటీ చేస్తున్నారని, కానీ రెండో రోజు నుంచే క్వింటాలకు మూడు నాలుగు కిలోలు అదనంగా తూకం వేసి రైతులను నిండా ముంచారని తన దగ్గర వీడియోలు కూడా ఉన్నాయని సురేష్ రెడ్డి అన్నారు. ఓవైపు రైతులను మరోవైపు ప్రభుత్వాన్ని నిండా ముంచి డబ్బులను ఎక్కడెక్కడ కొందరు రైస్ మిల్లర్లు పెట్టుబడులు పెట్టారో తనకు తెలుసు అని అన్నారు. ఎమ్మెల్యే కు వకల్తా పుచ్చుకొని కొందరు రైస్ మిల్లర్లు మాట్లాడటం సిగ్గుచేటని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లలో అవకతవకలు జరగలేదని రైతుల దగ్గర అదనపు తూకం వేయలేదని రైస్ మిల్లర్ అసోసియేషన్ సభ్యులు నిరూపించగలరా అంటూ సవాల్ విసిరారు. రైస్ మిల్ అసోసియేషన్ లోని ఓ ముఖ్య సభ్యుడి గ్రామానికి వెళ్దామని అక్కడి రైతుల మధ్యలే చర్చ పెడదామని సవాల్ విసిరారు. రాజకీయాల్లోకి తాను దొంగ దందాలు చేయడానికి రాలేదని తనతో ఎమ్మెల్యే లాగా రహస్య డీల్స్ చేద్దాం అంటే కుదరదు అని సురేష్ రెడ్డి అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో జరిగిన ధాన్యం కుంభకోణంపై త్వరలోనే సిబిఐ, ఈడీ ని కలుస్తానని, ఆధారాలతో సహా కుంభకోణాన్ని బట్ట బయలు చేసి చర్యలు తీసుకునే వరకు పోరాడుతానని సురేష్ రెడ్డి అన్నారు. ధాన్యం కుంభకోణం విషయంలో కానీ రైతుల విషయంలో తన జోలికి వస్తే రోజుకు ఆధారంతో ప్రజల ముందుకు వస్తానంటూ హెచ్చరించారు. ఎమ్మెల్యే విజయరమణారావు కు దమ్ముంటే పెద్దపల్లి లో జరిగిన అనేక అవకతవకలపై విజిలెన్స్ విచారణకు ఆదేశాలు ఇచ్చేలా ప్రభుత్వాన్ని కోరాలని సవాలు విసిరారు. త్వరలోనే మరో ఆధారంతో ప్రజల ముందుకు వస్తానని సురేష్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మండల బీజేపీ అధ్యక్షులు కందుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులు కోట నాగేశ్వర్, కొల్లూరి సంతోష్ కుమార్, కొమ్మిడి రాజేందర్ రెడ్డి, బండారి లత,ఎర్రం సంతోష్ రెడ్డి,మల్క భాగ్యలక్ష్మి, వలస సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు...

# రైతుల సమస్యలపై సదస్సు

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు మండలం**

నల్గొండ జిల్లా చండూరు మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్లో ఇరిగి రామన్న ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రైతు సదస్సు కార్యక్రమానికి వివిధ ప్రాంతాల రైతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఇరిగి రామన్న మాట్లాడుతూ...నేను ఇక్కడ రాజకీయాల గురించి మాట్లాడటానికి రాలేదు.రైతు జీవితాన్ని కాపాడే సమస్య గురించి మాట్లాడటానికి వచ్చాననీ అన్నారు.మన దేశానికి అన్నం పెట్టేది రైతు.కానీ ఈ రోజు అదే రైతు యూరియా కోసం చేతిలో ఫోన్ పట్టుకుని ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఎదురు చూడాల్సిన పరిస్థితి రావడం చాలా బాధాకరం అని ఆవేదన వ్యక్తం చేసారు.ఒక రైతు తెల్లవారుజామున పొలానికి వెళ్లి పంటను చూసుకోవాలా? లేక ఫోన్ ముందు కూర్చొని యూరియా బుక్ చేయాలా? చదువు లేని రైతు పరిస్థితి ఏమిటి? స్మార్ట్‌ఫోన్ లేని రైతు పరిస్థితి ఏమిటి? వృద్ధ రైతు పరిస్థితి ఏమిటి? అని ఆయన ప్రశ్నించారు.బుకింగ్ ఓపెన్ అయిన కొన్ని నిమిషాల్లోనే "స్టాక్ లేదు" అని వస్తోంది. రైతు తప్పు ఏమిటి? పంటను పండించడం నేరమా? దేశానికి అన్నం పెట్టడం తప్పా? యూరియా అవసరం ఎంత ఉందో ప్రభుత్వానికి తెలుసు.మరి ముందుగానే సరిపడా నిల్వలు ఎందుకు ఉంచడం లేదనీ దుయ్యబట్టారు,రైతు ఎందుకు ఆన్‌లైన్ బుకింగ్ కోసం గంటల తరబడి వేచి ఉండాలి,గ్రామాల్లో రైతు సేవా కేంద్రాల ద్వారా నేరుగా యూరియా ఎందుకు ఇవ్వకూడదనీ ప్రశ్నించారు.

**మా డిమాండ్లు:**

- ప్రతి రైతుకు అవసరమైన యూరియా సమయానికి అందించాలి - ఆన్‌లైన్ విధానంతో పాటు గ్రామ స్థాయిలో ప్రత్యక్ష పంపిణీ కూడా ఉండాలి- సర్వర్ సమస్యలు, స్టాక్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి - చదువు లేని రైతులకు



ప్రత్యేక సహాయ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్నీ ఇరిగి రామన్న డిమాండ్ చేసారు.రైతు అంటె ఓటు వేసే రోజున మాత్రమే గుర్తొచ్చే వ్యక్తి కాదు. ప్రతి రోజు దేశానికి అన్నం పెట్టే మహాను భావుడు. అలాంటి రైతును ఇబ్బందులకు గురి చేయకండనీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు యూరియా కోసం రైతు క్యూలో నిలబడే రోజులు ముగియాలి. రైతు చేతిలో మొబైల్ కాదు... నాగలి ఉండాలన్నారు. రైతు సమయం బుకింగ్‌ల కోసం కాకుండా... పంటల కోసం, వ్యవసాయ పనుల కోసం వెచ్చించాలనీ అన్నారు.రైతు గెలిస్తేనే వ్యవసాయం గెలుస్తుంది.వ్యవసాయం గెలిస్తేనే తెలంగాణ రాష్ట్రం గెలుస్తుంది. రాష్ట్రం గెలిస్తేనే దేశం గెలుస్తుందనీ నినాదం చేసారు."రైతుకు సమయానికి యూరియా ఇవ్వాలి... రైతు గౌరవాన్ని కాపాడాలి... రైతు బతికితేనే దేశం బతుకుతుందనీ " ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్నీ డిమాండ్ చేశారు.

# సమర్థ దర్యాప్తు వేగవంతమైన విచారణతో సత్ఫలితలు సాధిస్తున్న జిల్లా పోలీసులు

**గడిచిన ఆరు నెలల కాలంలో 44 కేసులలో 66 మంది నిందుతులకు జైలు శిక్షలు.**

**05 హత్య కేసులలో 19 మందికి యావజ్జీవ కారాగార (జీవిత ఖైదు) శిక్షలు.**

**నిందితులకు శిక్ష పడటంలో విశేష కృషి చేస్తున్న అధికారులకు,సిబ్బందికి ప్రసంశలు, ప్రోత్సాహకాలు.జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.**

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి జులై 31**

సమర్ధవంతమైన దర్యాప్తు, పటిష్ఠమైన సాక్ష్యాధారాల సేకరణ, వేగవంతమైన విచారణతో నిందితులకు శిక్షలు పడేలా జిల్లా పోలీసులు విశేష ఫలితాలు సాధిస్తున్నారని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు.ఈసందర్భంగా ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో పలు కేసుల్లో నిందితులకు శిక్షల పడేలా కృషి చేసిన అధికారులకు, సిబ్బందిని అభినందించి ప్రశంస పత్రాలు,ప్రోత్సాహకాలు అందజేశారు.గడిచిన ఏడు నెలల్లో కోర్టులు విధించిన శిక్షల వివరాలు.1. 05 హత్య కేసుల్లో 19 మంది నిందితులకు యావజ్జీవ కారాగార (జీవిత ఖైదు) శిక్షలు.2. 03 కేసుల్లో నిందితులకు 20 సంవత్సరాల జైలు శిక్ష.3. 02 కేసుల్లో నిందితులకు10 సంవత్సరాల జైలు శిక్ష.4. 07 కేసుల్లో నిందితులకు 3 నుండి 5 సంవత్సరాల జైలు శిక్ష.5. 17 కేసుల్లో నిందితులకు1 నుండి 3 సంవత్సరాల జైలు శిక్ష.6. 10 కేసుల్లో నిందితులకు ఒక సంవత్సరం లోపు జైలు శిక్ష. మొత్తంగా గత ఆరు నెలల కాలంలో 44 కేసుల్లో 66 మంది నిందితులకు జైలు శిక్షలు విధించబడగా, అందులో 05 హత్య కేసుల్లో 19 మంది నిందితులకు జీవిత ఖైదు విధించడం విశేషమని ఎస్పీ తెలిపారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...నిందితులకు శిక్షలు పడటంలో పోలీసులతో పాటు పబ్లిక్ ప్రాసిక్యూటర్ల పాత్ర అత్యంత కీలకమని,పోలీసు అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ నేరస్థులకు ఖచ్చితంగా శిక్ష పడేలా కృషి చేయాలని సూచించారు.గడచిన ఆరు నెలల కాలంలో పలు క్రిమినల్ కేసుల్లో నిందితులకు కోర్టులు శిక్షలు విధించయని,ముఖ్యంగా హత్య, పోక్సో, హత్యాయత్నం, దోపిడీ, చోరీ తదితర కేసుల్లో పకడ్బందీగా త్వరగతిన దర్యాప్తు నిర్వహించి, సాక్ష్యాలను కోర్టులో సమర్పించడం వల్ల శిక్షల శాతం పెరిగాయని, ఇదే ఉత్సహంతో ప్రతిఒక్కరు పని చేయాలని సూచించారు.పోలీసు అధికారులు న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రతి కేసును బాధ్యతాయుతంగా విచారించాలని,ప్రస్తుత పరిస్థితుల్లో సాంకేతిక పరిజ్ఞానం దర్యాప్తులో అత్యంత కీలకమైందని, ప్రతి కేసులో శాస్త్రీయ ( సైంటిఫిక్ ) ఆధారాలను తప్పనిసరిగా సేకరించి కోర్టులో సమర్పించాలన్నారు. ఈసమావేశంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, కోర్టు మానిటరింగ్ ఎస్.ఐలు రవీంద్రనాయుడు, శ్రావణ్ యాదవ్, కోర్టు కానిస్టేబుళ్లు, కోర్టు మానిటరింగ్ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.



# శాంతి భద్రతల పరిరక్షణ కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

**అసాంఘిక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు**

**స్వీయారక్షణార్థం గ్రామాల్లో సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి.**

**గ్రామాల్లో అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి.**

**సరైన పత్రాలు లేని 39 ద్విచక్ర వాహనాలు గుర్తింపు.**

**వేములవాడ డిఎస్పీ శ్రీనివాసులు.**

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి జులై 31**

జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకు ఉదయం వేములవాడ డీఎస్పీ ఆధ్వర్యంలో కొనరవుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని గొల్లపల్లి గ్రామం మరియు కమ్మరి పేట తండాలల్లో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా సరైన పత్రాలు, నంబర్ ప్లేట్లు లేని 39 ద్విచక్ర వాహనాలను గుర్తించి,సంబంధిత యజమానులు అవసరమైన పత్రాలు సమర్పించి వాహనాలను తీసుకెళ్లాలని సూచించారు.నేరాల నియంత్రణలో భాగంగా పోలీసులు అనుమానిత వ్యక్తులను (సస్పెక్ట్స్) తనిఖీ చేసి, వారి ప్రస్తుత కదలికలు, స్థితిగతులపై ఆరా తీశారు. ప్రజల రక్షణతో పాటు వారికి భద్రతాభావం ( సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ ) కల్పించడం, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిఎస్పీ శ్రీనివాసులు తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రాంతాల్లోకి కొత్తగా వచ్చే వ్యక్తులు లేదా నేరస్తులు షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయాలు కూడా గుర్తించే అవకాశం ఉంటుందన్నారు. అలాగే స్వీయ రక్షణ కోసం కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ఈ విషయంలో పోలీస్ శాఖ పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. భద్రతా పరమైన అంశాల్లో మరియు నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.కాలనిలలో ఎవరైనా అనుమానాస్పదంగా తిరుగుతూ కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. యువత అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుపై దృష్టి పెట్టేలా ప్రోత్సహించాలని సూచించారు.గంజాయి అక్రమ రవాణా, నిల్వ, సరఫరా వంటి అంశాలపై ఎవరైనా సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు.ఎవరైనా ప్రజా జీవనానికి భంగం కలిగించిన, చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడిన చట్టపరమైన కఠినమైన చర్యలు తప్పవని డిఎస్పీ హెచ్చరించారు. ఈకార్యక్రమంలో చందుర్తి సర్కిల్ సి.ఐ రవీందర్, ఎస్.ఐ ప్రశాంత్ రెడ్డి, రమేష్, మోతిలాల్, సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయాలని వేలాదిమంది విద్యార్థులు మహాధర్నా

10 వేల కోట్లు విద్యార్థుల ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి

జీవో నెంబర్ 9,ఆర్ఆర్ యాక్ట్ ను రద్దు చేయాలి

విద్యార్థుల స్కాలర్షిప్ల మీద రాజ్యసభ ఎంపీ ఆర్ కృష్ణన్న మీద చేసిన వ్యాఖ్యలు వెంటనే సీఎం రేవంత్ రెడ్డి వెనక్కి తీసుకోవాలి

ప్రభుత్వ నాయకులు కమిషన్లు రావనే విద్యార్థుల స్కాలర్షిప్లు ఇవ్వట్లేదు.

పల్లగొర్ల మోదీరాందేవ్

**నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జులై 31.**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి విద్యార్థులకు రావలసిన 10వేల కోట్ల ఫీజు బకాయిలు విడుదల చేయాలని జీవో నెంబర్ 9ను ఆర్ఆర్ యాక్ట్ రద్దు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని వేల మంది విద్యార్థులతో భువనగిరిలో మహా ధర్నా రోడ్లన్నీ విద్యార్థులతో నిండిపోయాయి వందలాది మంది పోలీసులు,విద్యార్థి నాయకులు బస్సుల పైకెక్కి నినాదాలు తదినంతరం శాంతియుతంగా ధర్నా ముగించారు. బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, మాట్లాడుతూ,విద్యార్థులకు రావలసిన 10 వేలకోట్ల స్కాలర్షిప్ ఫీజు బకాయిలు ఇవ్వకుండా పేద విద్యార్థులను విద్యకు దూరం చేస్తుంది ఈ ప్రభుత్వం,విద్యార్థులకు వ్యతిరేకంగా తెచ్చిన జీవో నెంబర్ 9ను ఆర్ఆర్ యాక్ట్ రద్దు చేయాలి,పూర్తి ఫీజులను ప్రభుత్వమే భరించాలి పాత పద్ధతిలోనే విద్యార్థులకు బకాయిలు చెల్లించాలి విద్యాశాఖ మంత్రిని నియమించి వెంటనే విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి విద్యార్థుల స్కాలర్షిప్ల మీద రాజ్యసభ ఎంపీ.ఆర్. కృష్ణన్న మీద చేసిన వ్యాఖ్యలు సీఎం రేవంత్ రెడ్డి వెనక్కి తీసుకోవాలి, మూసి సుందరీకరణ ఫోర్త్ సిటీకి లక్షల కోట్లు ఉంటాయి గాని విద్యార్థులకు ఇవ్వడానికి ప్రభుత్వం దగ్గర డబ్బులు ఉండయా,ప్రభుత్వం స్కాలర్షిప్లు ఇవ్వక విద్యార్థులు అయోమయానికి గురవుతున్నారు.కాలేజ్ యజమాన్యాలు ఫీజులు కడితేనే సర్టిఫికెట్లు ఇస్తామని విద్యార్థులను వేధిస్తున్న ఈ ప్రభుత్వానికి ఏమాత్రం పట్టించుకోవడం లేదు రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా సమస్యలను పూర్తిగా విస్మరించింది అన్నారు. ఇంజనీరింగ్ ఎంబీఏ ఎంసీఏ చదివే విద్యార్థులకు పూర్తి ఫీజు ప్రభుత్వమే భరించాలి సంక్షేమ హాస్టల్లకు సొంతభవనాలు నిర్మించాలి అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరికి ఓవర్సీస్ స్కాలర్షిప్ ఇవ్వాలి మెస్ చార్జీలు పెంచాలి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో పెట్టిన విద్యార్థులకు 5 లక్షల భరోసా కార్డు ఇవ్వాలి, 100 రోజుల్లోనే విద్యార్థుల సమస్యలు పరిష్కరిస్తామని అధికారంలోకి వచ్చాక విద్యార్థుల చావులపై పేలాలు ఏరుకుంటుంది ప్రభుత్వం 100 రోజుల్లో రాజీవ్ గాంధీ ఇంద్రగాంధీ విగ్రహాలు తప్ప రాష్ట్రంలో ఎలాంటి మార్పు లేదు హాస్టలకు సొంత భవనాలులేవు ఉన్న అద్దె కొంపలకు బెచ్చులూడి విద్యార్థులు చనిపోయే ప్రమాదం ఉన్న ఈ ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తుంది ఆర్ కృష్ణన్న కొట్లాడి విద్యార్థుల కోసం పూర్తి ఫీజులను ప్రభుత్వమే భరించే విధంగా పెట్టిస్తే ఆ జీవోను తుంగలోకి తొక్కి ఈ ప్రభుత్వం ట్రస్ట్ బ్యాంక్ పెడతామని బెదిరిస్తుంది ఇక ఊరుకునే ప్రసక్తే లేదు ఈ ప్రభుత్వం వెంటనే విద్యార్థుల ఫీజు బకాయిలను విడుదల చేయాలి పెంచిన ఫీజులన్నీ ప్రభుత్వమే భరించాలి, ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలి, విద్యారంగానికి నిధులు కేటాయించాలని లేనియెడల పెద్ద ఎత్తున ఎం పి.ఆర్ కృష్ణన్న ఆధ్వర్యంలో ధర్నాలు రాస్తారోకోలు బస్సులు దానాలు చేసి ప్రభుత్వని అట్టుడికిస్తామని హెచ్చరిస్తున్నాం ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్,బీసీ సంఘం నాయకులు పల్లపు దుర్గయ్య,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సాయిలు,విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల అనిల్,చిల్లర యశ్వంత్,జినుకల జస్వంత్,అరుణ్,ప్రవీణ్,శివ,లవ్దే రామ్ చరణ్ నాయక్,లింగస్వామి, శ్రీకాంత్,హరీష్,దామోదర్, ప్రశాంత్,లోకేష్, మానస,సంతోష,శైలజ, విగ్నేశ్వరి,మౌనిక, సాత్విక,తదితరులు పాల్గొన్నారు






# ఆల్ఫోర్స్ లో ఘనంగా గోరింటాకు సంబరాలు

- గోరింటాకు చల్లదనంతో పాటు వేడిని తగ్గిస్తుంది
- ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి

**సుల్తానాబాద్ జులై-31 నేషనలిస్ట్ వాయిస్**

గోరింటాకు శరీరానికి చల్లదనంతో పాటు వేడిని తగ్గించడంలో కీలకపాత్ర పోషిస్తుందని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం సుల్తానాబాద్ లోని ఆల్ఫోర్స్ పాఠశాలలో విద్యార్థినీలచే ప్రత్యక్షంగా గోరింటాకు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధినేత నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆషాడ మాసంలో మహిళలంతా సామూహికంగా ప్రత్యక్షంగా జరుపుకునే పండుగ అని, భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రత్యేకంగా నిలిచే అందమైన వేడుకని అన్నారు. డిజిటల్ యుగంలో మన పండుగలకు ప్రాధాన్యత తగ్గుతున్నప్పటికీ ఆల్ఫోర్స్ లో విద్యార్థులకు ప్రతి అంశంపై అవగాహన కల్పిస్తున్నామన్నారు, దీంతో విద్యార్థుల్లో అవగాహన పెరగడంతో పాటు మన సంస్కృతి సాంప్రదాయాల పట్ల ఆసక్తి పెంపొందుతుందన్నారు. వివాహాలు, శ్రావణమాసం, బతుకమ్మ, వరలక్ష్మి, వ్రతం వంటి వేడుకలతో పాటు ప్రతి శుభకార్యాలలో మహిళలు గోరింటాకు పెట్టుకోవడం సాంప్రదాయంగా వస్తుందన్నారు. మహిళల చేతులకు అందంతో పాటు చల్లదనం ఇవ్వడంలో సహాయపడుతుందన్నారు. ఇలాంటి సాంప్రదాయాలు మన కుటుంబ బంధాలను మరింత దృఢ పరుస్తాయని, గోరింటాకు వేడుకలను ప్రతి ఏటా నిర్వహించి మన వారసత్వ భావితరాలకు అందించే గొప్ప కార్యక్రమం అన్నారు. ఈ వేడుకలో విద్యార్థినిలు ఉత్సాహంగా పాల్గొని విజయవంతంగా నిర్వహించడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో విద్యార్థినీలతో పాటు ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు..




# పొట్టి శ్రీరాములు చౌరస్తాలో నూతన హైమాస్ట్ లైట్లను ప్రారంభించిన నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

నగర సౌందర్యంతో పాటు రహదారి భద్రతకు ఆధునిక లైటింగ్ వ్యవస్థలు దోహదం చేస్తాయి మేయర్

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

కరీంనగర్ నగరంలోని పొట్టి శ్రీరాములు చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చౌరస్తాలో ఏర్పాటు చేసిన ఆధునిక లైటింగ్ వ్యవస్థను పరిశీలించిన మేయర్, నగరంలో ప్రధాన కూడళ్లను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దడంతో పాటు రాత్రి వేళల్లో ప్రజలకు మెరుగైన వెలుతురు సౌకర్యం కల్పించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని తెలిపారు.మేయర్ మాట్లాడుతూ, నగర సౌందర్యాన్ని పెంపొందించడంతో పాటు రహదారి భద్రతను మెరుగుపర్చేందుకు ఆధునిక లైటింగ్ వ్యవస్థలను దశలవారీగా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రజలకు సౌకర్యవంతమైన, సురక్షితమైన పట్టణ వాతావరణాన్ని కల్పించేందుకు నగరపాలక సంస్థ కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ వంగల పవన్ కుమార్, కో-ఆప్షన్ సభ్యులు కన్న కృష్ణ, నందకుమార్, నాయకులు గాజ శివరాం, ఎండి ముజీబ్, తనకు సాయి కృష్ణ, సొల్లు అజయ్ వర్మ, వరాల జ్యోతి, కైలాస నవీన్, కొడిత్యాల సురేష్ పాల్గొన్నారు.



# ఎస్.ఐ. సయ్యద్ అమీర్ ఆలీకి పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ కమిటీ ఘన సన్మానం

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ జూన్ 31**

ఖమ్మం: పోలీసు శాఖలో ఎస్.ఐ.గా పదవి విరమణ పొందిన సయ్యద్ అమీర్ ఆలీని పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. పోలీస్ శాఖలో అందించిన విశిష్ట సేవలను కొనియాడుతూ శాలువాతో సత్కరించి, పూల బోకేలు అందజేశారు.అనంతరం వాకర్స్ కమిటీ అధ్యక్షులు రామనాథం మాట్లాడుతూ, సయ్యద్ అమీర్ ఆలీ తన పోలీస్ శాఖ ఉద్యోగ జీవితంలో నిబద్ధత, నిజాయితీతో విధులు నిర్వహించి అందరికీ ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం కూడా సమాజ సేవలో చురుకుగా పాల్గొని ఆరోగ్యకర జీవనశైలిని ప్రోత్సహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ సభ్యులు, విశ్రాంతి ఎం.ఇ.ఓ. పెద్దా రెడ్డి, సొంటి వెంకట్, మంద వెంకటేశ్వర్లు, వి.విజయకుమార్, పండు శ్రీనివాస్, నర్సింహారావు,షఫీ, మూర్తి, శ్రీనివాస్ రెడ్డి, సాంబశివరావు, సుదర్శన్ రెడ్డి, వెంకట్ బాబు, పాల్గొని సయ్యద్ అమీర్ ఆలీకి శుభాకాంక్షలు తెలియజేశారు.



# మానేరు తీరంలోని ఫిల్టర్ బెడ్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

- తాగునీటి సరఫరాలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి అధికారులకు మేయర్ ఆదేశాలు

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

కరీంనగర్ నగరంలోని మానేరు తీరంలో ఉన్న ఫిల్టర్ బెడ్‌ను నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. నగర ప్రజలకు సరఫరా చేస్తున్న తాగునీటి శుద్ధి ప్రక్రియ, ఫిల్టర్ బెడ్ నిర్వహణ, యంత్రాల పనితీరు, నీటి నిల్వలు, పరిశుభ్రత తదితర అంశాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, నగర ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన తాగునీటిని అందించడం నగరపాలక సంస్థ ప్రధాన బాధ్యత అని అన్నారు. తాగునీటి శుద్ధి ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా, నీటి నాణ్యతను నిరంతరం పరీక్షిస్తూ ప్రభుత్వ ప్రమాణాలకు అనుగుణంగా సరఫరా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఫిల్టర్ బెడ్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, అవసరమైన మరమ్మతులు మరియు నిర్వహణ పనులను వెంటనే చేపట్టాలని సూచించారు. నీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని మేయర్ స్పష్టం చేశారు. మేయర్ వెంట ఙజు దేవేందర్ రెడ్డి, మున్సిపల్ ఇంజినీరింగ్ మరియు వాటర్ సప్లై విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ఆర్టిజెన్ పిల్లి ఎల్లయ్య పదవి విరమణ కార్యక్రమం లో పాల్గొన్న

- ఎస్సీ ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల సంఘం భువనగిరి డివిజన్ అధ్యక్షులు బాలెంల దుర్గయ్య

**నేషనలిస్ట్ వాయిస్ అడ్డగూడూర్ మండలం జులై 31**

యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రం లో విద్యుత్ ఉపకేంద్రం లో ఆర్టిజెన్ గా విధులు నిర్వహిస్తున్న పిల్లి ఎల్లయ్య ఈరోజు పదవి విరమణ కార్యక్రమం గుండాల అసిస్టెంట్ ఇంజనీర్ నర్సింహా అధ్యక్షతన ముఖ్య అతిధులు స్త్రుమోత్కార్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ బాలు నాయక్ పాల్గొన్న సన్మాన కార్యక్రమానికి ఎస్సీ ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల సంఘం భువనగిరి డివిజన్ అధ్యక్షులు బాలెంల దుర్గయ్య పాల్గొని ఎల్లయ్య ను సాల్వతో సత్కారించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియ జేయడం జరిగింది ఈ సందర్బంగా దుర్గయ్య మాట్లాడుతూ పదవి విరమణ అనేది ప్రతి ఉద్యోగికి తప్పదు కాని ఉద్యోగం చేసి ఎంత జీతం తీసుకున్న కాని పెన్షన్ లేక పోవడం వల్ల ఉద్యోగుల జీవితంలో చీకటి కోణం గా మిగిలింది అని అన్నారు ఇప్పటి కైనా ప్రభుత్వం పాత పెన్షన్ విధానం అమలు చేసి ప్రభుత్వం యొక్క చిత్త శుద్ధి నిరూపణ చేసుకోవాలి అని అన్నారు ఉద్యోగులు కొత్త గా అడగడం లేదా మీరు ఎన్నికల మ్యానిఫెస్టో లో పెట్టి న వాటిని మాత్రమే అమలు చేయండి అని అన్నారు ఈ కార్యక్రమం లో బద్దుల శివ,శ్రీను మల్లయ్య. నరేష్. నర్సింహా పాల్గొన్నారు



# మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి జిందం కళ చక్రపాణి అధ్యక్షతన ఈనెల పురపాలక సంఘ సాధారణ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి జులై 31**

ఈ సందర్భంగా గౌరవ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి జిందం కళ చక్రపాణి మాట్లాడుతూ..ప్రజల అవసరాలను మరియు పట్టణ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని రూపొందించిన 25 అంశాలతో కూడిన ఎజెండాను ఈ మున్సిపల్ సాధారణ సమావేశంలో ప్రవేశపెట్టగా గౌరవ మున్సిపల్ పాలకవర్గ సభ్యుల తో సమగ్రంగా చర్చించి వారి ఆమోదంతో 24 అంశాలను ఈ సాధారణ సమావేశంలో ఆమోదించుకోవడం జరిగింది అని అన్నారు..ఇందులో ముఖ్యంగా రాబోయే వినాయక చవితి పండుగను దృష్టిలో పెట్టుకుని నిమజ్జనం సందర్భంగా మున్సిపల్ చేపట్టవలసిన వివిధ పనుల కోసం దాదాపు 20 లక్షల రూపాయలను కేటాయించుకోవడం జరిగింది. అంతేకాకుండ పారిశుధ్య నిర్వహణలో భాగంగా స్ప్రేయింగ్ మెషిన్ల కొనుగోలు కు దోమల నివారణకై కెమికల్స్ కొనుగోలుకు ఫాగింగ్ మిషన్ల మరమ్మతులకు అదే విధంగా విధి నిర్వహణలో భాగంగా పారిశుధ్య కార్మికులకు తప్పనిసరి అయిన హ్యాండ్ గ్లాస్ కొనుగోలు చేయుటకు నిధులను కేటాయించుకోవడం జరిగిందని అన్నారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం సిరిసిల్లలోని పవర్ బోర్ల చుట్టూ ఇంకుడు గుంతలు నిర్మించాలని తీర్మానించుకోవడం జరిగిందన్నారు. ఇలా ప్రజా సంక్షేమం పట్టణ అభివృద్ధి ధ్యేయంగా 24 అంశాలను ఆమోదిస్తూ తీర్మానాలు చేయడం జరిగిందని అన్నారు..ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎండి ఖాదిర్ ఫాషా,వైస్ చైర్మన్ దార్ల సందీప్, కౌన్సిలర్ సభ్యులు మరియు కోఆప్షన్ సభ్యులు మరియు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు..






# సెప్టెంబర్ 1 లోపు పి ఆర్ సీ అమలు చేయాలి

పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ

**నేషనలిస్ట్ వాయిస్ బ్యూరో కోరుట్ల న్యూస్ (జులై 31):**

సి పి ఎస్ రద్దు, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయడం,అలాగే 2వ పిఆర్సి ను అమలు చేయడం వంటి ప్రధాన డిమాండ్లను 2026 సెప్టెంబర్ 1లోపు ప్రభుత్వం అమలు చేయాలని , లేనిపక్షంలో పి ఆర్ టి యు టి ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమ కార్యాచరణను ప్రకటిస్తామని జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు యాల్ల అమర్నాథ్ రెడ్డి అన్నారు శుక్రవారం కోరుట్ల పట్టణంలోని ప్రాథమిక పాఠశాల అల్లమయ్య గుట్ట లో పనిచేస్తూ ఉద్యోగ విరమణ చేస్తున్న సెకండరీ గ్రేడు ఉపాధ్యాయులు సోమ గంగాధర్ ను సన్మాన మహోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించకపోతే సెప్టెంబర్ 1 నాడు ఇందిరాపార్క్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపడతామని అన్నారు సోమ గంగాధర్ ను ఘనంగా సన్మానించి సేవలను కొనియాడారు ఇట్టి కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రామకృష్ణ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఆనందరావు జ్యోష్న్ గంగాధర్ కోరుట్ల పట్టణ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అబ్దుల్ వాజిద్ నవీన్ ధరందీప్ పాటిల్ శేఖర్ శశాంక్ శ్రీనివాస్ ఉపేందర్ హరనాథ్ జ్యోతి భవాని రాధ తదితరులు పాల్గొన్నారు



# సంకట హరణ హనుమాన్ దేవాలయంలో శాఖాంబరి దేవిగా దర్శనం

**నార్సింగి: నేషనలిస్ట్ వాయిస్**

నార్సింగి సంకట హరణ హనుమాన్ దేవాలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శాఖంబరిగా దర్శనమిచ్చిన రాజరాజేశ్వరి దేవిని భక్తులు భక్తి శ్రద్ధలతో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో రాజరాజేశ్వరి దేవిని శాఖాంబరిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించటంతో తిలకించటానికి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చారు.



# అవుట్సోర్సింగ్ కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పించి వీధుల్లోకి తీసుకోవాలి

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి జులై 31**

సిరిసిల్ల మున్సిపల్ లో అవుట్సోర్సింగ్ కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పించిఔట్సోర్సింగ్ ఉద్యోగులుగా పనిచేస్తు చనిపోయిన కార్మికుల మరియు 60 సంవత్సరాల వయస్సు పైబడి విధుల నుండి తొలగించిన అవుట్సోర్సింగ్ కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పించి విధుల్లోకి తీసుకో మిగత కార్మికులకు పని భారం తగ్గించాల్సిందిగా కోరుతూ జ×ఖ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు ఎగమంటి మల్లారెడ్డి మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి కోడం రమణ గౌరవ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి జిందం కళ చక్రపాణి గారికి వినతి పత్రాన్ని అందించారు..ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి జిందం కళా చక్రపాణి మాట్లాడుతూ..సిరిసిల్ల మున్సిపల్ లో విధులు నిర్వహిస్తూ చనిపోయిన కార్మికుల స్థానంలో మరియు 60 సంవత్సరాల వయసు పైబడి విధుల నుండి తొలగించబడిన కార్మికుల స్థానంలో వారి వారసులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా ప్రభుత్వం దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్లి కార్మికులకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని అన్నారు..ఇలాంటి కారణాలవల్ల సరిపడా కార్మికులు లేక మిగతా కార్మికులకు పని భారం పెరుగుతున్న మాట వాస్తవమేనని కార్మికులకు పని భారం కాకుండా అధికారులతో చర్చించి తగిన చర్యలు చేపడతామని కార్మికులకు పని భారం కాకుండా వారి సంక్షేమానికి ఖచ్చితంగా మా పాలకవర్గం పెద్దపీట వేస్తుందని అన్నారు..



# ఉద్యోగ విరమణ పొందిన ధనసరి కోటయ్య దంపతులకు సన్మానం

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్ ,జులై 31.**

బయ్యారం మండలంలోని ఇర్సులాపురం ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధనసరి కోటయ్య శుక్రవారం ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా కోటయ్య దంపతులకు పాఠశాలలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శోభన్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ సహజమేనని పాఠశాల అభివృద్ధికి ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. ఉద్యోగంలో బదిలీలతో పాటు పదవి విరమణ ఉద్యోగ రీతిలో సహజమని పేర్కొన్నారు. విద్యార్థులకు ఎన్నో విద్యాబుద్ధులు నేర్పి విద్యార్థులకు క్రమశిక్షణకు మార్గదర్శకుడైనటువంటి ఆయన పదవీ విరమణ పొందడం చాలా గర్వకారణమని పలువురు అన్నారు. ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి తన వంతు ఎంతో కృషి చేశారని పాఠశాల అభివృద్ధి తన ధ్యేయంగా పనిచేసే గొప్ప వ్యక్తి కోటయ్య అని కొనియాడారు. ఈ సందర్భంగా కోటయ్య, కోటమ్మ దంపతులకు ఉపాధ్యాయులు ఘనంగా శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,పాఠశాల సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో వాతావరణ పరిస్థితుల దృష్ట్యా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉంటూ తగిన జాగ్రత్తలు పాటించాలి

:జిల్లా అదనపు ఎస్పీ శ్రీ. ఎన్. వెంకటేశ్వర్లు

**నాగర్ కర్నూల్ జూలై 31 నేషనలిస్ట్ వాయిస్**



వాహనదారులు వాహనాలు సరైన కండిషన్లో ఉండేలా చూసుకోవాలి,అధిక వేగంతో వెళ్ళరాదు. వాహనం నడిపేటప్పుడు సిట్ బెల్ట్/హెల్మెట్ ధరించాలి. ఇండికేటర్స్ ఉపయోగిస్తూ వాహనం నడపాలి.ప్రజలు లోతట్టు ప్రాంతాలకు,నిరు ప్రవహిత ప్రాంతాలకు వెళ్ళరాదు, చెట్ల క్రింద నిల్చోరాదు, పాత ఇల్లు, విద్యుత్ పరికరాలు వద్ద అప్రమత్తంగా ఉండాలి. పర్యాటక ప్రాంతాలకు వెళ్లేవారు అక్కడ సూచించిన సూచికలను తప్పనీ సరిగా పాటించాలి.అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100/ స్థానిక పోలీస్ స్టేషన్ ను సంప్రదించండి.

# విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యం

జమ్మికుంటలో బీసీ, ఎస్సీ బాలుర వసతి గృహాలను

ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

విద్యార్థులతో మమేకమై..

ఆప్యాయంగా పలకరిస్తూ సమస్యలు తెలుసుకున్న కలెక్టర్..

కూలంకషంగా మాట్లాడి మెరుగైన వసతులపై అధికారులకు ఆదేశాలు..

**కరీంనగర్, బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ జూలై 31**

: జమ్మికుంటలోని బీసీ, ఎస్సీ బాలుర వసతి గృహాలకు వచ్చిన కలెక్టర్ చిత్రా మిశ్రా మాత్రం ముందుగా విద్యార్థుల మధ్యకు వెళ్లి వారితో ఆత్మీయంగా మమేకమయ్యారు. ఒక్కో విద్యార్థిని పలకరిస్తూ చదువు, భోజనం, వసతి, ఆరోగ్యం, పాఠశాలకు వెళ్లే విధానం గురించి ఆరా తీశారు. విద్యార్థులు చెప్పిన ప్రతి విషయాన్ని ఓపికగా వింటూ, సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడిన తీరు అక్కడ ఉన్న వారందరినీ ఆకట్టుకుంది. శుక్రవారం రాత్రి జమ్మికుంటలోని బీసీ, ఎస్సీ బాలుర వసతి గృహాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్‌లోని గదులు, పడకగదులు, వంటగది, స్టోర్‌రూమ్‌లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ, "ఎలా చదువుకుంటున్నారు... స్కూల్‌కు ఎలా వెళ్తున్నారు... నడుచుకుంటూ వెళ్తున్నారా... భోజనం బాగుంటుందా... మెనూ ప్రకారం టిఫిన్లు పెడుతున్నారా... దోమల సమస్య ఉందా... ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా..." అంటూ ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని, తల్లిదండ్రులకు, పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం వంటగది, స్టోర్‌రూమ్‌లోని బియ్యం, పప్పులు, కూరగాయలు, నూనె తదితర నిత్యావసర సరుకులను పరిశీలించారు. గడువు ముగిసిన ఆహార పదార్థాలు



లేదా ఇతర సామగ్రిని ఎట్టి పరిస్థితుల్లోనూ వినియోగించరాదని సిబ్బందిని హెచ్చరించారు. ప్రతి వస్తువు గడువు తేదీలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని, విద్యార్థుల ఆరోగ్యం విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, దోమల నివారణ చర్యలు చేపట్టాలని, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, మరుగుదొడ్ల వంటి మౌలిక వసతులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. రెండు వసతి గృహాల్లో అవసరమైన మరమ్మతులను వెంటనే చేపట్టి అత్యుత్తమంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. భవనాల్లో ఉన్న లోపాలను గుర్తించి సమగ్ర అంచనా వ్యయం (ఎస్టిమేషన్) సిద్ధం చేయాలని టీజీడబ్ల్యూఐడీసీ ఈఈ అశోక్‌కుమార్‌కు ఆదేశాలు జారీ చేశారు. రిపేర్లను ఆలస్యం చేయకుండా పూర్తి చేసి విద్యార్థులకు మెరుగైన వసతి కల్పించాలని స్పష్టం చేశారు. ఈ తనిఖీలో హుజూరాబాద్ డిప్యూటీ తహసీల్దార్ శంకర్, టీజీడబ్ల్యూఐడీసీ ఏఈ రమేష్, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కీర్తిశేషులు ఆచార్య కొత్తపెల్లి జయశంకర్ సార్ గారి జయంతి సభను విజయవంతం చేయండి

- టి టి ఎల్ ఎఫ్ వ్యవస్థాపకులు అండ్

రాష్ట్ర అధ్యక్షుడు మాసం రత్నాకర్ రెడ్డి పిలుపు మేరకు

పోస్టర్ ఆవిష్కరించిన ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్

వూట్కూరి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

రాజన్న సిరిసిల్ల జిల్లా టి టి ఎల్ ఎఫ్ అధ్యక్షుడు జక్కుల రాజు

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి జులై 31**

విద్యా వ్యవస్థను జాతీయస్థాయిలో ప్రక్షాళన చేసే ఉద్దండులు ప్రముఖ భారతదేశ స్థాయి విద్యావేత్త మరియు ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ ఊట్కూరి నరేందర్ రెడ్డి గారితో ఆగస్టు 6వ తేదీన కీర్తిశేషులు కొత్తపెల్లి జయశంకర్ గారి 92వ జన్మదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఫోరం రాష్ట్ర కమిటీ మరియు రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ ఆధ్వర్యంలో దక్షిణ కాశీ అయిన శ్రీ రాజరాజేశ్వర స్వామి సమక్షంలో వేములవాడ పట్టణంలో శ్రీ రాజరాజేశ్వర మున్నూరు కాపు నిత్య అన్నదాన సత్రంలో ఆగస్టు 6 న సాయంత్రం 5-00 గంటల నుండి కీర్తిశేషులు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సభను టిటిఎల్ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఊట్కూరి నరేందర్ రెడ్డి గారితో జయంతి సభకు సంబంధించి గోడ ప్రతిని ఆవిష్కరించడం జరిగింది. నరేందర్ రెడ్డి గారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కొత్తపల్లి జయశంకర్ సార్ ఆశయాలను వారి సంకల్పాలను నెరవేర్చే బాధ్యత టీటీఎల్ఎఫ్ తీసుకోవాలని ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా తెలంగాణ టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఫోరమ్ వ్యవస్థాపకులు మరియు రాష్ట్ర అధ్యక్షులు మాసం రత్నాకర్ పటేల్ మాట్లాడుతూ కొత్తపల్లి జయశంకర్ సార్ మన మధ్య భౌతికంగా లేనప్పటికీ వారి ఆశయ సాధనకు టిటిఎల్ఎఫ్ నిరంతరం కృషి చేస్తుందని తరమెళ్లి పోతుందో త్యాగాల తరం వెళ్ళిపోతుందో, స్వరం వెళ్ళిపోతుందో ధిక్కార స్వరం వెళ్ళిపోతుందో, మీ తలవంచని తెలంగాణ ఉద్యమాన్ని తలకి ఎత్తుకుంటాం, తెలంగాణ జెండాను ఎదగద్దు కుంటాం అని ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు, అధ్యాపకుడు, బోధనేతర సిబ్బంది వారి జయంతి సభకు స్వచ్ఛందంగా హాజరై వారికి ఘన నివాళి అర్పించాల్సిందిగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం, మరియు ప్రతి మండలం నుంచి తరలివచ్చి వారికి ఘన నివాళి అర్పించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిటిఎల్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కనపర్తి జగదీశ్వర్, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు జక్కుల రాజు తదితరులు పాల్గొన్నారు.




# "సర్" పైన ఆర్డీఓ కార్యాలయంలో అఖిలపక్ష నేతలతో ఆర్డీఓ సమీక్ష సమావేశం!

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి జులై 31**

"సర్"గడువు ఆగస్టు 3వ తేదీతో ముగియనున్నందున అర్హులైన ప్రతి ఓటరు ఓటు నమోదుకై ఆర్డీఓ విజ్ఞప్తి!"సర్" ప్రక్రియలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని, సంబంధిత పత్రాలను బీఎల్ఓ లకు అందించి సహకరించాలని ఆర్డీఓ విజ్ఞప్తి! కె. ఎస్. బి.కుమారి ఆర్డీఓ వేములవాడ "సర్"గడువు ఆగస్టు 3 వ తేదీతో ముగిస్తుందనీ,అర్హులైన ప్రతి ఓటరు తప్పిపోకుండ ఓటు నమోదు చేసుకోవాలని,"సర్"ప్రక్రియ గడువు చివరి నిముషం వరకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఈ రోజు వేములవాడ ఆర్డీఓ కార్యాలయంలో జరిగిన అఖిలపక్ష నేతల సమీక్ష సమావేశంలో ఆర్డీఓ కె. ఎస్. బి.కుమారి అన్నారు. ఓటు మన హక్కు - మన బాధ్యత అని,ఓటు నమోదుకు సంబంధిత పత్రాలను గడువు లోపున బీఎల్ఓ లకు అందించి సహకరించాలని ,వేములవాడ నియోజకవర్గంలో మొత్తం 2,29,132 మంది ఓటర్లకు గాను నేటి వరకు 2,01,487 మంది ఓటును నమోదు చేసుకున్నారని,87.93 శాతం నమోదు కావడం జరిగిందని, "సర్" ప్రక్రియ సంపూర్ణంగా,పారదర్శకంగా జరుగుటకు గాను గడువు లోపున ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని,కృషి చేయాలని ఆర్డీఓ విజ్ఞప్తి చేశారు. సమావేశంలో అఖిలపక్ష నేతలు వి.నిత్యానంద రావు కాంగ్రెస్, పొలాస నరేందర్ బీఆర్ఎస్,చింతలకోటి రామస్వామి గౌడ్ టి డి పి, పిన్నింటి హన్మాండ్లు బీ జే పి లతో పాటుగా శ్రావణ్ ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.



# గంజాయి అమ్ముతున్న వ్యక్తులకు జైలు శిక్ష

**కరీంనగర్ లీగల్ నేషనలిస్ట్ వాయిస్**

తిమ్మాపూర్ ప్రాంతంలోని ఇంజనీరింగ్ విద్యార్థులకు గంజాయి అమ్మేందుకు వచ్చి పోలీసులకు పట్టుబడిన నేరంలో నిందితులు ముగ్గురికి ఐదు సంవత్సరముల జైలు శిక్ష, 5000 రూపాయల చొప్పున జరిమానా విధిస్తూ కరీంనగర్ మొదటి అదనపు జిల్లా జడ్జి వెంకటేష్ శుక్రవారం తీర్పునిచ్చారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం విశాఖపట్నం సత్యవరం కు చెందిన ఏనుగు సురేష్ (22 )కీర్తి ఇజ్రాయిల్ (22)లు స్నేహితులు. త్వరగా డబ్బు సంపాదించాలని విశాఖ మన్యం ప్రాంతంలో గంజాయి కొని దానిని హైదరాబాద్ బోయినపల్లి కి చెందిన వెల్లూరు కట్ట సందీప్ కుమార్ (24) తో కలిసి అమ్మాలనుకున్నారు. దీనిలో భాగంగా 2022 అక్టోబర్ 19న సాయంత్రం తిమ్మాపూర్ మండల కేంద్రం ప్రాంతంలో ఉన్న ఇంజనీరింగ్ విద్యార్థులకు అమ్మేందుకు వచ్చి వేచి ఉండగా ఎల్ ఎం డి ఎస్ ఐ ప్రమోద్ రెడ్డి పట్టుకోగా వారి వద్ద కిలోన్నర గంజాయి లభించింది. ఈ సంఘటనపై ఎల్ఎండి పోలీసులు ముగ్గురిపై కేసు నమోదు చేయగా సిఐ శశిధర్ రెడ్డి దర్యాప్తు జరిపారు. ఈ కేసులో సాక్షులను సి ఎం ఎస్ హెడ్ కానిస్టేబుల్ ఎం రాజేందర్ కోర్టులో ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి శరత్ వారిని విచారించారు. సాక్షాధారాలు పరిశీలించిన జడ్జి నిందితులు ముగ్గురికి జైలు శిక్ష జరిమానా విధించారు.

# చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

- ఆడెపు వేణు, లోక్ అదాలత్ సభ్యులు/న్యాయవాది

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి జులై 31**

చట్టాలపై అవగాహన ఉండటం వల్ల వ్యక్తులు తమ హక్కులను పరిరక్షించుకోవడంతో పాటు విధులను సక్రమంగా నిర్వర్తించగలరని లోక్ అదాలత్ సభ్యులు/న్యాయవాది శ్రీ.ఆడెపు వేణు గారు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సిరిసిల్ల, మండేపల్లి మహాత్మ జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో జిల్లా న్యాయ సేవాధికర సంస్థ అధ్యక్షురాలు, జిల్లా ఇంచార్జి ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి.బి.పుష్పలత గారి ఆదేశాలతో సీనియర్ సివిల్ జడ్జి/కార్యదర్శి, ఇూూూ శ్రీ. పి.లక్ష్మణాచారి గారి సమన్వయంతో న్యాయ అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పౌరుడు దేశ చట్టాలను తెలుసుకోవడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. అలాగే సమాజంలో శాంతి, సామరస్యం, న్యాయం నెలకొల్పడంలో ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. జిల్లా న్యాయ సేవా సంస్థ ద్వారా అర్హులైన పేదలు, మహిళలు, చిన్నారులు, వృద్ధులు, దివ్యాంగులు మరియు ఇతర అర్హులైన వారికి ఉచిత న్యాయ సహాయం అందించబడుతుందని వివరించారు. న్యాయ సహాయం అవసరమైన వారు జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యాలయాన్ని సంప్రదించి ఉచిత న్యాయ సేవలను పొందవచ్చని తెలిపారు. అవగాహన సదస్సులో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఎస్. మల్లేశ్ యాదవ్, న్యాయవాదులు గుర్రం ఆంజనేయులు, బూర మధుసూదన్, గురుకులాల ప్రధానోపాధ్యాయులు విష్ణు, సుజాత మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.



# ఖమ్మం జిల్లా సర్ సమావేశంలో పాల్గొన్న జిల్లా మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ జూలై 31**

శుక్రవారం ఖమ్మం జిల్లా కలెక్టర్ మరియు అన్ని అసెంబ్లీ ఈఆర్ఓ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో మరియు ఖమ్మం జిల్లాలో జరుగుతున్న సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం లో భాగంగా ఇప్పటివరకు ఖమ్మం జిల్లాలో జరిగినటువంటి సర్ సంబంధించిన వివరాలు అందించడం జరిగింది అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల పాల్గొన్నారు సమావేశంలో ఖమ్మం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య ప్రతినిధిగా సమావేశం లో పాల్గొనడం జరిగింది



# సుదీర్ఘకాలం పోలీస్ శాఖలో సేవాలందించడం అభినందనియం

## ఉద్యోగ విరమణ పొందుతున్న అదనపు ఎస్పీ(అడ్మిన్) చంద్రయ్య కి ఘన సన్మానం

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి జులై 31**

జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) చంద్రయ్య గారి ఉద్యోగ విరమణ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు,సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే గారు ముఖ్య అతిథిగా హాజరై అదనపు ఎస్పీ చంద్రయ్య గారిని ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... పోలీస్ శాఖలో అదనపు ఎస్పీ చంద్రయ్య ఎన్నో సంవత్సరాల పాటు అంకితభావంతో, నిజాయితీతో, క్రమశిక్షణతో సేవలందించారని కొనియాడారు. తన విధి నిర్వహణలో సమర్థత, బాధ్యతాయుతమైన వ్యవహారశైలి, సహోద్యోగులతో సత్సంబంధాలు కలిగి శాఖకు మంచి గుర్తింపు తీసుకువచ్చారని పేర్కొన్నారు.ఉద్యోగ విరమణ అనేది సేవా జీవితానికి ముగింపు మాత్రమేనని, సమాజ సేవకు కాదని ఎస్పీ అన్నారు. పదవీ విరమణ అనంతరం కూడా ఆరోగ్యంగా, ఆనందంగా కుటుంబ సభ్యులతో కలిసి సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈసందర్భంగా సహచర అధికారులు, పోలీస్ సిబ్బంది చంద్రయ్య గారితో తమ అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ, ఆయన సేవలను ప్రశంసించారు.అనంతరం పుష్పగుచ్ఛాలు అందించి, శాలువాతో సత్కరించి, జ్ఞాపికను బహూకరించి ఘనంగా వీడ్కోలు పలికారు. అదనపు ఎస్పీ చంద్రయ్య పోలీస్ శాఖ ప్రస్థానం.. అదనపు ఎస్పీ చంద్రయ్య 1991 సంవత్సరంలో ఎస్.ఐ గా పోలీస్ శాఖలో చేరి శిక్షణ అనంతరం ఎస్.ఐ తొలిసారిగా కొత్తగూడ పోలీస్ స్టేషన్ వరంగల్ లో భాధ్యతలు చేపట్టి, వరంగల్ లో పలు పోలీస్ స్టేషన్ లలో విధులు నిర్వహించారు.అనంతరం 2007 సంవత్సరంలో ఇన్స్పెక్టర్ గా పదవి బాధ్యతలు స్వీకరించి ఇన్స్పెక్టర్ గా వరంగల్, ఆదిలాబాద్,ఖమ్మం జిల్లాలో తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో పని చేసారు. 2017 సంవత్సరం లో డిఎస్పీ గా పదవి బాధ్యతలు



స్వీకరించి రామగుండం కమిషనరేట్ లో క్రైమ్ ఏ.సి.పి గా హన్మకొండ, సైబరాబాద్ లలో ఏసీపీ క్యాడర్ లో ముఖ్య బ్యాధ్యతలు అందించారు. అనంతరం కరీంనగర్ పోలీస్ ట్రేనింగ్ కళాశాలలో పనిచేసే సమయంలో 2021 సంవత్సరంలో అదనపు ఎస్పీగా పదోన్నతి పొంది రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు ఎస్పీ గా బాధ్యతలు స్వీకరించి నాలుగున్నర సంవత్సరాలుగా జిల్లాలో విశిష్ట సేవలు అందించి నేడు గౌరవప్రదంగా ఉద్యోగ విరమణ పొందారు. రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ శాఖలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను సేవ పథకం, ఉత్తమ సేవ పథకాలతో అందించడం జరిగింది.35 సంవత్సరాల సుదీర్ఘ సేవలను గుర్తించి భారత ప్రభుత్వం ప్రెసిడెంట్ పోలీస్ మెడల్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్ మెడల్ తో సత్కరించింది. ఈకార్యక్రమంలో డిఎస్పీ లు, సి.ఐ లు, ఆర్.ఐ లు, ఎస్.ఐ లు, ఏ. ఓ, కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సృజన హాస్పిటల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్య & ఆరోగ్య అధికారి డా. ఏంజెలా ఆల్ఫ్రెడ్

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి జులై 31**

జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రుల్లో ప్రజలకు అందుతున్న వైద్య సేవల నాణ్యతను పరిశీలించేందుకు జిల్లా వైద్య & ఆరోగ్య అధికారి డా. ఏంజెలా ఆల్ఫ్రెడ్ సిరిసిల్ల పట్టణంలోని సృజన హాస్పిటల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ఓపీ, ఐపీ విభాగాలు, ప్రసూతి వార్డు, లేబర్ రూమ్, ఆపరేషన్ థియేటర్, ప్రయోగశాల, ఫార్మసీ, అత్యవసర వైద్య సేవలు, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ, రోగుల రికార్డుల నిర్వహణ, పారిశుధ్య పరిస్థితులు, ఇన్‌ఫెక్షన్ కంట్రోల్ చర్యలు, అవసరమైన మందులు, పరికరాల లభ్యత తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా డా. ఏంజెలా ఆల్ఫ్రెడ్ మాట్లాడుతూ, ప్రైవేట్ ఆసుపత్రులు తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం మరియు ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. రోగులకు నాణ్యమైన, పారదర్శకమైన వైద్య సేవలు అందించాలని, అవసరం లేని వైద్య పరీక్షలు, శస్త్రచికిత్సలు చేయకుండా వైద్య నైతిక విలువలను పాటించాలని ఆదేశించారు. అలాగే సాధ్యమైనంత వరకు సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, గర్భిణులు మరియు నవజాత శిశువులకు ప్రమాణాలకు అనుగుణంగా సేవలు అందించాలని, ఆసుపత్రిలో పరిశుభ్రతను మెరుగుపరచడంతో పాటు రోగుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అన్ని చట్టబద్ధ రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, ప్రభుత్వ మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని, రోగుల పట్ల సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని ఆసుపత్రి యాజమాన్యానికి సూచించారు



# ఫీజు రీయింబర్స్ మెంట్ నిధులు విడుదల చేయాలని ఆర్డిఓ కార్యాలయ ముట్టడికి యత్నించిన బీసీ విద్యార్థి సంఘం నాయకులు రాకేష్ దత్త

కాల్వొడ్డు నుండి ఆర్డీఓ ఆఫీస్ వరకు ర్యాలీ... వెంటనే 8 వేల కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్ నిధులు విడుదల చేయాలని డిమాండ్, అడ్డుకున్న పోలీసులు...

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ జూలై**



తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని ఆర్డిఓ ఆఫీస్ ముట్టడికి బీసీ విద్యార్థి సంఘం నాయకుడు రాకేష్ దత్త యత్నించారు. మొదట విద్యార్థులతో కలిసి కాల్వొడ్డు నుండి ఆర్డీఓ ఆఫీస్ వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. పాత బస్టాండ్ సమీపంలో రోడ్డు పై నిరసన తెలపడంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. అనంతరం ఆర్డీఓ ఆఫీసు ఎదుట ఆందోళన చేపట్టి, లోపలికి వెళ్ళే ప్రయత్నం చేయగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఆర్డీఓ కార్యాలయం నుండి బయటకు వచ్చి బీసీ విద్యార్థి సంఘం నుండి వినతి పత్రం స్వీకరించారు. ఆర్డీఓ నుండి స్వీకరించిన వినతి పత్రాన్ని సీఎం కు చేరేలా చేయాలని విద్యార్థి సంఘం నాయకులు రాకేష్ దత్త డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ రాష్ట్ర కార్యదర్శి భాషాబోయిన ఉపేందర్ , టౌన్ ప్రెసిడెంట్ శీలం ఉపేందర్ , ఆర్.ధర్మ , బి జె.వై.ఏం జిల్లా అధ్యక్షులు శాసనాల సాయిరాం , శ్యామ్ , సాయి హర్షిత్ బీసీ విద్యార్థి నాయకురాలు కావేరీ , 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు.




# ఫీజు రియంబర్స్మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలి

## - బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరేందర్ గౌడ్

**శంషాబాద్. జూలై 31 . నేషనలిస్ట్ వాయిస్ .**

తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు ద్రోహం చేస్తున్నదని ఫీజు రియంబర్స్మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తూర్ల వీరేందర్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . శుక్రవారం శంషాబాద్ పట్టణంలోని చైతన్య కాలేజీ విద్యార్థులు చేస్తున్న ఆందోళనలో బీజేవైఎం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు చేవెళ్ల మహేందర్ తో కలిసి వీరేందర్ గౌడ్ పాల్గొన్నారు. విద్యార్థులను సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడంలేదని రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేకపోవడంతో ఈ రంగం అస్తవ్యస్తంగా మారిందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని భ్రష్టు పట్టిస్తున్నదని విద్యాలయాలని సమస్యలను వలయంలో ముంచెత్తారని ఆరోపించారు. విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ నిధులను తక్షణం విడుదల చేసి ప్రభుత్వం చిత్తశుద్ధిని చాటుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పైకి చెబుతున్నది ఒక విధంగా ఉంటే ఆచరణలో మరో విధంగా ఉన్నదని విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారని ఆయన తీవ్రంగా దుయ్యబట్టారు . విద్యార్థులతో కలిసి లాకార్డులు పట్టుకొని ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వీరేందర్ రెడ్డి , ఏబీవీపీ నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చిన సోమ గంగాధర్

**కోరుట్ల, నేషనలిస్ట్ వాయిస్**

పట్టణంలోని ఎంపీపీస్ ఏజి కోరుట్ల పాఠశాలలో ఎస్జీటీ గా విధులు నిర్వహిస్తున్న సోమ గంగాధర్ ఉద్యోగ విరమణ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపిడీవో రామకృష్ణ ఎస్టియుటిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బైరం హరికిరణ్ , పాలెపు శివరామకృష్ణలు ఆయనను ఘనంగా సన్మానించి మాట్లాడుతూ ఉపాధ్యాయుడు ఉద్యోగం నుంచి మాత్రమే విరమిస్తారని, ఆయన అందించిన జ్ఞానం, విద్యార్థుల జీవితాలపై చూపిన ప్రభావం చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. గంగాధర్ సేవలు ఉపాధ్యాయ లోకానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు.అనంతరం గంగాధర్‌ను శాలువా, పుష్పగుచ్ఛంతో సత్కరించి ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన విశ్రాంత జీవితం ఆయురారోగ్యాలు, ఆనందం, సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోతి స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ఆనందరావు గంగాధర్ , జ్యోత్స్న , కోరుట్ల మండలం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సిరిపురం రాజేష్ ,అన్నం మహేష్ , కథలాపూర్ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నల్ల సాయికుమార్, నల్ల రాజ్ కిరణ్ జిల్లా కార్యవర్గ సభ్యులు పూర్ణచందర్, కవిత , మహేష్ పరంధం, ఆడేపు రాజశేఖర్ తోపాటు సోదర సంఘాల బాధ్యులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు



# బురదలోనే బతుకులు.. కేశవపట్నం ఎస్సీబీసీ కాలనీ వాసుల అవస్థలు

ప్రధాన రహదారి నుంచి కాలనీ వరకు సీసీ రోడ్డు నిర్మించాలని విజ్ఞప్తి

**శంకరపట్నం, జూలై 31 ( నేషనలిస్ట్ వాయిస్ ) :**

రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు శంకరపట్నం మండలంలోని కేశవపట్నం ఎస్సీబీసీ కాలనీ రహదారి పూర్తిగా బురదమయంగా మారింది. వర్షపు నీరు రహదారిపై నిల్వ ఉండటంతో అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి నెలకొంది. దీంతో కాలనీవాసులు, చిన్నారులు, విద్యార్థులు, వృద్ధులు నిత్య రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు బురదలో నడుచుకుంటూ వెళ్లాల్సి వస్తోందని, పలుమార్లు జారిపడిన ఘటనలు కూడా చోటుచేసుకున్నాయని స్థానికులు తెలిపారు. వర్షం పడిన ప్రతిసారి ఇదే దుస్థితి నెలకొంటోందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంటి నుంచి బయటకు రావాలన్నా బురదలో నడవాల్సి రావడంతో పనులకు వెళ్లే కార్మికులు, ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ద్విచక్ర వాహనాలు సైతం రాకపోకలు సాగించలేని పరిస్థితి ఏర్పడిందని, అత్యవసర సమయాల్లో అంబులెన్స్ వంటి వాహనాలు కాలనీలోకి రావడం కూడా కష్టంగా మారుతుందని పేర్కొన్నారు. కాలనీలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం, రహదారి పూర్తిగా మట్టి రోడ్డుగా ఉండటంతో వర్షపు నీరు నిలిచిపోయి బురదగా మారుతోందని స్థానికులు చెబుతున్నారు. ప్రధాన రహదారి నుంచి ఎస్సీబీసీ కాలనీ వరకు సీసీ రోడ్డు నిర్మించాలని పలుమార్లు గ్రామపంచాయతీ అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని ఆరోపించారు. వర్షాకాలం ప్రారంభమైనప్పుడల్లా ఇదే సమస్య పునరావృతమవుతోందని, చిన్నారులు, గర్భిణులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రధాన రహదారి నుంచి కాలనీ వరకు సీసీ రహదారి నిర్మించడంతో పాటు డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసి శాశ్వత పరిష్కారం కల్పించాలని కాలనీవాసులు కోరుతున్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



# ఎంపీ వద్దిరాజు మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ పెద్దికి ఘన నివాళులు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ జూలై 31**



బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రులు కే.టీ.రామారావు, తన్నీరు హరీష్ రావు, ఎర్రబెల్లి దయాకర్ రావు,గంగుల కమలాకర్,గుంటకండ్ల జగదీష్ రెడ్డి తదితర ప్రముఖులతో కలిసి నల్లబెల్లిలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పార్థివదేహాన్ని సందర్శించి ఘనంగా నివాళు లర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. స్వర్గీయ సుదర్శన్ రెడ్డి అంతిమ యాత్రలో ఎంపీ రవిచంద్ర పాల్గొని ఆయనతో తనకున్న సాన్నిహిత్యాన్ని గుర్తు చేసుకున్నారు, దివంగత నాయకుని ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.

# ప్రతి అర్హత కలిగిన ఓటరు ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఎస్ఐఆర్ ఫారాన్ని పూర్తి తీయాలి

## కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**నాగర్ కర్నూల్ జూలై 31 నేషనలిస్ట్ వాయిస్**



కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలందరికీ విజ్ఞప్తి కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన గడువు త్వరలో ముగియనున్న నేపథ్యంలో, కల్వకుర్తి నియోజకవర్గంలోని ప్రతి అర్హత కలిగిన ఓటరు ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఎస్ఐఆర్ ఫారాన్ని పూర్తి చేసి సంబంధిత ఎన్నికల అధికారులకు సమర్పించి తమ ఓటరు నమోదును నిర్ధారించుకోవాలని కల్వకుర్తి ఎమ్మెల్యే శ్రీ కసిరెడ్డి నారాయణరెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రతి పౌరుడు తన పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదై ఉందో లేదో ఒకసారి తప్పనిసరిగా పరిశీలించుకోవాలని, ఏవైనా లోపాలు లేదా సవరణలు అవసరమైతే వెంటనే సంబంధిత ఎన్నికల అధికారులను సంప్రదించి సరిచేసుకోవాలని ఆయన సూచించారు. గడువుకు చాలా తక్కువ సమయం మాత్రమే మిగిలి ఉన్నందున, ప్రతి అర్హత కలిగిన ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని ఆయన కోరారు. అలాగే, ఓటరు జాబితా ఖచ్చితత్వం, పారదర్శకత మరియు విశ్వసనీయతను మరింత బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించి, ఎన్నికల సంఘం చేపట్టుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి దాతల సహకారం

**కోరుట్ల, నేషనలిస్ట్ వాయిస్**

కోరుట్ల మండలంలోని నాగులపేట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు నలుగురు విద్యా వాలంటీర్లను దాతల సహకారంతో నియమించడం జరిగిందని గ్రామ సర్పంచ్ గంగజల భాస్కర్ రెడ్డి తెలిపారు.ఈ నలుగురు వాలంటీర్ ఉపాధ్యాయుల వేతనాల కోసం గ్రామ సర్పంచ్ కేతిరెడ్డి గంగజాల భాస్కర్ రెడ్డి ఒక ఉపాధ్యాయునికి సంవత్సరానికి అవసరమైన రే0,000 ఇందులో భాగంగా ఈ రోజు రే0,000 ఉపాధ్యాయులకు అందజేశారు.అలాగే పాఠశాల అభివృద్ధి కి సహకరిస్తూ -నూతిపెల్లి రాజశేఖర్ వీవీవో 10,000-సత్యనారాయణ ప్రధానోపాధ్యాయులు రే,000 -మంతెన రాజేష్ 10,000చింతకుంట నాగరాజు 10,000-ఆరే రాజు రే,000 లింగంపల్లి నరేష్ రే,000విరాళాలు అందించేందుకు ముందుకు వచ్చారని వీరందరికీ నాగులపేట గ్రామ ప్రజల తరఫున మరియు పాఠశాల కుటుంబం తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఇంకా గ్రామంలోని దాతలు, సేవాభావం కలిగిన వ్యక్తులు ముందుకు వచ్చి తమ వంతు సహాయాన్ని అందించి నాగులపేట ప్రాథమిక పాఠశాల మరింత అభివృద్ధి చెందేందుకు తోడ్పడవలసిందని, విరాళాలు అందించదలచిన వారు నూతిపెల్లి రాజశేఖర్ ను సంప్రదించి తమ సహాయాన్ని అందించవచ్చు నని మీ ప్రతి సహకారం పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది అవుతుందని గ్రామ సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# కళాశాల విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

## తెలుగుదేశం పార్టీ ఖమ్మం జిల్లా అడహక్కు కమిటీ సభ్యులు కేతినేని హరీష్ చంద్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ జూలై 31**

శుక్రవారం ఖమ్మం తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో ఒక ప్రెస్ నోట్ విడుదల చేయటం అయినది, ఈ సందర్భంగా, హరీష్ మాట్లాడుతూ.... ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , గత బిఆర్ఎస్ ప్రభుత్వం చెల్లించదని ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు తమ కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించదని, ప్రస్తుత బకాయిలే చెల్లిస్తుందని వారు తెలిపారు, గత ప్రభుత్వం చేసిన అప్పులు ఎలాగైతే కాంగ్రెస్ ప్రభుత్వం తీరుస్తుందో, అలాగే ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు కూడా చెల్లించాలని, ఎవరి స్వతంత్ర అధికారాలు వాళ్లవి అన్నట్టు వ్యవహరించకూడదనిఅయినా రేవంత్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరం అవుతున్న ఇప్పుడు వరకు ఫీజు రియంబర్స్మెంట్ చేయలేదని, కావున ఏ సంవత్సరం బకాయిలు ఆ సంవత్సరం విడుదల చేయాలని , ఇప్పటికే చాలామంది విద్యార్థులు చదువుకి దూరం అయ్యారని అలాగే అనేక కళాశాలలు మూతపడ్డాయని కావున, విద్యార్థుల జీవితాలతో ఆడుకోవద్దని,వెంటనే ఫీజు రియంబర్స్మెంట్ బకాయలు చెల్లించాలని హరీష్ డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో చింతనిప్పు నాగేశ్వరరావు , మీగడ రామారావు , బానోత్ శ్రీను , తాళ్లూరి నారాయణరావు , మద్దినేని శ్రీనివాస్ , బాబు తదితరులు పాల్గొన్నారు.



# వీబీజీ రామ్ జి పథకం ఉద్యోగులకు పే స్కేల్ అమలుచేయాలి

- 5-8 గ్రామాల బాధ్యతతో సతమతమవుతున్న సాంకేతిక నిపుణులు
- సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్‌కు వినతి

**నాగర్ కర్నూల్ జూలై 31 నేషనలిస్ట్ వాయిస్**

నాగర్ కర్నూల్ జిల్లాలో వీబీజీ రామ్ జి – సాంకేతిక సహాయకులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సాంకేతిక సహాయకులు ఏపీవోలు,ఈసీలు, టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు శుక్రవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.ఆ సంఘం జేఏసీ చెర్మన్, వాయిస్ చెర్మన్, నాయకులు మాట్లాడుతూ....వీబీజీ రామ్ జి పథకం లో 2006 నుంచి పనిచేస్తున్నాము.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాలుగు నెలల్లోనే పే స్కెల్ ఇస్తామని ఇంద్రవెల్లి సభలో మంత్రి సీతక్క తెలిపారు. పే స్కేల్ అమలు, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని స్టేట్ జేఏసీ ఆదేశాల మేరకు నిరసన కార్యక్రమం చేపడుతున్నాము. నాలుగో రోజు షట్ డౌన్.. పెన్ డౌన్ కార్యక్రమంలో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ను కలిసి వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లో ఈ పథకం కింద పని చేస్తున్నామని, అయితే క్షేత్ర స్థాయిలో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. వాటిని పరిష్కరించి న్యాయం చేయాలని కోరారు.ప్రధానంగా ఒకే సాంకేతిక సహాయకుడు 5 నుండి 8 గ్రామాల బాధ్యత చూడాల్సి వస్తుండటంతో, ప్రతి స్థాయిలో లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయలేకపోతున్నాము. దీనికి తోడు పరికరాల కొరత ఏర్పడింది.పనులు సులభంగా చేయడానికి ప్రభుత్వం తరపున ల్యాప్‌టాప్‌లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. డిమాండ్ అలోకేషన్ సమస్య కూడా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ప్రతి నెల ఒకటో తారీఖు జీతాలు ఇవ్వాలి అని డిమాండ్ చేశారు.తమ సమస్యలను పరిగణలోకి తీసుకొని తక్షణమే పరిష్కరించాలని వారు జిల్లా కలెక్టర్‌ను కోరారు.ఈ కార్యక్రమం లో 20 మండలాల వీబిజి రాంజీ ఉద్యోగులు పాల్గొన్నారు.



# పదవి విరమణ పొందిన పోలీస్ ఆఫీసర్స్ ను ఘనంగా సన్మానించిన జిల్లా అడిషనల్ ఎస్పీ.ఎన్.వెంకటేశ్వర్లు

**నాగర్ కర్నూల్ జూలై 31 నేషనలిస్ట్ వాయిస్**

నాగర్ కర్నూల్ జిల్లా పోలీస్ శాఖలో విశిష్ట సేవలందించిన ఏ. గోపాల్ ఏఎస్ఐ చారకొండ పోలీస్ స్టేషన్,ఎండి.మహమ్మద్ పాషా హెచ్ సి ఊరకొండ పోలీస్ స్టేషన్ ఈరోజు పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ ఎస్పీ.ఎన్. వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ ప్రజల భద్రత కోసం ఎన్నో సంవత్సరాల పాటు నిజాయితీ, క్రమశిక్షణ, అంకితభావంతో పోలీసు శాఖలో మీరు అందించిన సేవలు చిరస్మరణీయమైనవి ,మీ వృత్తి జీవితంలో సాధించిన విజయాలు, సంపాదించిన గౌరవం, ప్రజల అభిమానమే మీ సేవలకు నిదర్శనం.పదవీ విరమణ అనేది ఉద్యోగానికి ముగింపు మాత్రమే, మీ సేవలకు కాదు. ఇక పై మీరు మీ కుటుంబ సభ్యులతో ఆనందంగా, ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి డిఎస్పి సాయి వెంకట్ రెడ్డి , అచ్చంపేట డిఎస్పి శ్రీనివాసులు ,సి సి ఎస్ సి ఐ శంకర్ ,ఏవో కృష్ణయ్య,జిల్లా పోలీస్ వెల్ఫేర్ సంఘం అధ్యక్షుడు ఏఎస్ఐ గునవర్ధన్ తో పాటు వారి కుటుంబ సభ్యులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఆగష్టు 1 నుండి 7 వ తేదీ వరకు తల్లి పాల వారోత్సవాల ను జయప్రదం చేయండి

## ఆరు నెలల వరకు కేవలం తల్లి పాలు మాత్రమే త్రాగించాలి

## జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జి.ఎంజేలాఅల్బ్రేడ్.

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి జూలై**

ఆగష్టు 1 నుండి 7 వ తేదీ వరకు తల్లి పాల వారోత్సవాల ని పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ తల్లి పాల ప్రాముఖ్యతను గుర్తించి మొదటి 6 నెలలు తల్లి పాలను మాత్రమే తాగిశీచాలని, కాన్పు అయిన మొదటి కొద్ది రోజులు తల్లిపాలు చిక్కగా, పసుపు రంగులో ఉంటాయని, దీనిని ముర్రుపాలు లేదా కొలెస్ట్రాశీ అంటారని ఇందులో ప్రోటీన్లు, రోగాలను ఎదుర్కొనే శక్తిని పెంచే గుణం ఎక్కువగా ఉంటుందని. వీటికి తోడుగా విటమిన్ ఎ,బి లతో పాటు తగినంత ఐరన్ కూడా ఉంటుందని, ముర్రుపాలు బిడ్డకు సంజీవని వంటివని, ఇవి అమృతంతో సమానమని ఆమె పేరుకొన్నారు. ముర్రుపాలతో శిశువులు చక్కగా పెరుగుతారని అప్పుడే పుట్టిన బిడ్డ ప్రేగులకు జీర్ణశక్తిని బాగా ఉంచడంలో తోడ్పడతాయని అంతేకాక, కామెర్లు, విరేచనాల వంటి ప్రమాదకరమైన రోగాల నుండి కాపాడతాయని తెలిపారు.6 నెలలదాకా తల్లిపాలివ్వటం అత్యంత ప్రయోజనకరం1. తల్లిపాలు బిడ్డకు అత్యంత సహజమైన, సురక్షితమైన పుష్టికరమైన ఆహారం, సీసా పాలు త్రాగే పిల్లల కన్నా తల్లిపాలు త్రాగే పిల్లలు ఎక్కువ బలంగా తెలివిగా వుంటారు వారికి రోగాలను ఎదుర్కునే శక్తి ఎక్కువగా వుంటుంది.2. తల్లి పాలు తేలికగా అరుగుతాయి. ఇవి శుభ్రంగా, ఎటువంటి క్రిములు లేకుండా వుంటాయి.3. తల్లిపాలు పిల్లలను శ్వాసకోశ వ్యాధులు, అలర్జీలు, ఆస్తమా, చర్మవ్యాధుల నుండి రక్షిస్తాయి.4. తల్లిపాలు త్రాగే బిడ్డ యొక్క దవడలు బాగా బలపడతాయి.5. బిడ్డకు పాలు త్రాగించే తల్లికి మనసులో తృప్తితో బాటు, నెలసరిలో రక్తస్రావం కూడా తక్కువగా ఉంటుంది. పాలిచ్చినంత కాలం గర్భం రాకుండా గర్భ నిరోధకంగా కూడా పని చేస్తుంది.6. కేవలం తల్లిపాలే బిడ్డ యొక్క మానసిక మరియు శారీరక వికాసానికి అవసరమైన పోషణ ఇస్తాయి.వగలూ, రాత్రీ కలిపి బిడ్డకు కనీసం 8–10 సార్లు పాలివ్వాలి.పుట్టిన దగ్గర నుండి 6 నెలలు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టాలని పై ఆహారం వద్దు అని 7 నుండి 8 నెలల వయస్సు లో తల్లిపాల తో పాటు 3 సార్లు పై ఆహారం ఇవ్వాలని,9 నుండి 11 నెలలు, తల్లిపాల తో పాటు 4 సార్లుపై ఆహారం ఇవ్వాలని తెలిపారు.బిడ్డ పుట్టిన గంటలోగా తల్లిపాలు త్రాగించాలి దీనివల్ల పాలు బాగా పడి బిడ్డకు సమృద్ధిగా పాలు లభిస్తాయి.కాన్పుకాగానే వచ్చే మొదటి చిక్కని, పసుపు రంగులో ఉండే ముర్రుపాలు బిడ్డకు తప్పక త్రాగించాలి. సంపూర్ణ పోషకవిలువలతో కూడిన ఈ ముర్రుపాలు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. తల్లికి లేదా బిడ్డకూ ఒకవేళ ఒంట్లో బాగా లేకపోయిన' బిడ్డకు పాలివ్వడం మానవద్దు బిడ్డకు ఒకవేళ విరేచనాలు అవుతున్నా తప్పకుండా తల్లిపాలే ఇవ్వాలి.తల్లి ఎప్పుడూ తగినంత సంతులిత ఆహారం తీసుకుంటూ ఉండాలి. పంచదార నీళ్ళు తేనె, ఆవుపాలు లేదా మేకపాలు,వస, గోమూత్రం బిడ్డకు పట్టవద్దు. 6 నెలలు పూర్తయ్యే వరకూ బిడ్డను తల్లి పాలు తప్ప మరి ఏ ఇతర పదార్థాలు ఇవ్వవద్ద ని బిడ్డకు ఏ రుతువులోనైనా మంచినీరు పట్టనక్కర లేదని సీసా పాలు కూడా ఇవ్వవద్దని పేర్కొన్నారు. బిడ్డకు పాలిచ్చే సరైన విదానం బిడ్డ తల శరీరం అడ్డంగా ఉండేలా పట్టుకోవాలి. బిడ్డ తల స్తనం వైపుకి, ముక్కు చనుమొన వైపుకి ఉండాలి.బిడ్డ శరీరం పూర్తిగా తల్లి ఒడిలో ఉంచినందువల్ల బిడ్డకు చక్కటి ఆసరా లభిస్తుంది. దీని వల్ల తల్లి మరియు బిడ్డకు



చక్కని అనుబంధం ఏర్పడుతుంది, బిడ్డకు వెచ్చదనం లభిస్తుంది. బిడ్డ నోరు తెరవగానే చనుమొనను బిడ్డ నోటికి అందించాలి. బిడ్డ యొక్క క్రింది పెదవి, చనుమొన పూర్తిగాబిడ్డ నోటిలోకి వెళ్ళాలి.బిడ్డకు రెండు స్తనాల నుంచి పాలు త్రాగించాలి ఒక స్తనంలో పాలు బిడ్డ పూర్తిగా త్రాగటానికి దాదాపు 20 నిముషాలు పడుతుంది.6. బిడ్డకు పాలివ్వాలని తల్లికి స్వయంగానే స్తనాలు నిండినట్లు ఉండటం ద్వారా తెలుస్తుంది. అందువల్ల, పాలిచ్చిన ప్రతిసారి, తల్లికి మనసులో తృప్తిగా ఉంటుంది. ఇది మరింత పాల ఉత్పత్తికి దోహదపడుతుందని ఆమె తెలిపారు.

# పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటానికి ఘన నివాళులు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ జులై 31.**

హైదరాబాద్‌లోని బీఆర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు, జిల్లా పార్టీ నాయకులు సంకుబాపన అనుదీప్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వేల్పుల దామోదర్, వేల్పుల కుమార్ తదితరులు పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పెద్ది సుదర్శన్ రెడ్డి పార్టీ అభివృద్ధికి, ప్రజా సేవకు విశేషంగా కృషి చేసిన నాయకుడని కొనియాడారు. ఆయన ఆశయాలు, సేవా స్ఫూర్తి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఆయన చూపిన బాటలో నడుస్తూ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.



# ఎక్సైజ్ సీఐ బధ్యానాయక్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపినఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్

**నాగర్ కర్నూల్ జూలై 31 నేషనలిస్ట్ వాయిస్**

ఎక్సైజ్ సీఐ బధ్యానాయక్ చౌహాన్ జన్మదిన సందర్భంగా శుక్రవారం ఆయన కార్యాలయంలో ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సిఐ బద్యా నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెంకట్రాంరెడ్డి, తలకొండపల్లి మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు కటికల శేఖర్ యాదవ్, మాజీ సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు గోపాల్ నాయక్, కల్వకుర్తి తాలూకా గౌడ్ సంఘ కన్వీనర్ ముకురాల అశోక్ గౌడ్, ఆమనగల్ కౌన్సిలర్ ఆంజనేయులు, జగన్, రమేష్,విక్రమ్,శ్రీశైలం, ఉప సర్పంచ్ కోటేశ్వర్, కోనాపూర్ శేఖర్, వినోద్ ఆమనగల్ యువకులు, తలకొండపల్లి నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# ఆగస్టు 15 నుండి కాంగ్రెస్ కొత్త పెన్షన్ల పంపిణీ పటేల్ రమేష్ రెడ్డి

**పెన్‌పహాడ్, జులై 31 నేషనలిస్ట్ వాయిస్ :**

తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలను అందిస్తోందని, అందులో భాగంగానే రాబోయే ఆగస్టు 15 నుండి నూతన పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టబోతోందని తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి వెల్లడించారు.మండల పరిధిలోని గాజుల మల్కాపురం గ్రామంలో ఎస్ ఐ ఆర్ కార్యక్రమం 100 శాతం విజయవంతంగా పూర్తయిన సందర్భంగా గ్రామ సర్పంచ్ నాతాల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విధులను సమర్థవంతంగా నిర్వహించి శతాధిక శాతం పూర్తి చేసిన బీఎల్ఓలను శాలువాలతో ఘనంగా సత్కరించారు.అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ, టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. కొన్ని రాష్ట్రాల్లో ఒక పార్టీ వారు మతాల వారీగా రాజకీయ లబ్ధి పొందడం కోసం ఓట్లను తొలగిస్తోందని ఆయన ఆరోపించారు. కానీ, తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం కులం, మతం, పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా పారదర్శకంగా చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం, ఉచిత విద్యుత్, సబ్సిడీ గ్యాస్ సిలిండర్ వంటి ఆరు గ్యారెంటీలను అత్యంత విజయవంతంగా అమలు చేస్తోందని ఆయన వివరించారు. అలాగే, హైడ్రా వ్యవస్థను తీసుకొచ్చి, చెరువులు, కుంటలను ఆక్రమణల నుండి కాపాడుతూ, లక్షల కోట్ల విలువైన ప్రభుత్వ ఆస్తులను రక్షించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని ఉద్ఘాటించారు.గాజుల మల్కాపురం గ్రామ




సాగునీటి సమస్యపై ముఖ్యమంత్రితో, సంబంధిత మంత్రులతో మాట్లాడి శాశ్వత పరిష్కారం చూపిస్తామని రమేష్ రెడ్డి హామీ ఇచ్చారు. గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలన్న గ్రామస్తుల విన్నపానికి ఆయన సానుకూలంగా స్పందిస్తూ, త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో స్థ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు భూక్య రాజు, లింగమ్మ హుస్సేన్, పందుల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ శ్రీరాములు, కాంగ్రెస్ నాయకులు కుందూరు వెంకటరెడ్డి, గుర్రం అమృతా రెడ్డి, రణబోతు శ్రీనివాస్ రెడ్డి, ముదిరెడ్డి రంగారెడ్డి, యాట ఉపేందర్, పంచాయతీ కార్యదర్శి లావణ్య, జిపిఓ మధు, లక్ష్మి, మంగమ్మ, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# వరదలు,ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి - ఆర్డీవో రాజేశ్వరి

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్ ,జులై 31.**

బయ్యారం మండలంలో రాబోయే రోజుల్లో ఊహించని భారీ వర్షాలు, వరదలు,ప్రమాదాలు, విపత్తులు సంభవించినప్పుడు అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండి సమర్థవంతంగా ఎదుర్కోవడానికి ముందస్తు ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని మండల స్పెషల్ ఆఫీసర్ ఆర్డివో రాజేశ్వరి అన్నారు.విపత్తుల నిర్వహణపై మండల అధికారులకు అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మండలంలో విపత్తుల నిర్వహణపై అధికారులకు పలు దిశానిర్దేశాలు చేశారు.విపత్తుల సమయంలో వేగంగా స్పందించడం, వివిధ శాఖల మధ్య సమన్వయం ఎంతో కీలకమని ఆర్డివో పేర్కొన్నారు.ఇటీవల వాతావరణ మార్పుల వల్ల ఆకస్మికంగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో దీపిక,ఏఈ రఫీ,మెడికల్ ఆఫీసర్ విజయ్ కుమార్,ఏవో కే.రాజు, హెడ్ కానిస్టేబుల్ కాజా తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచ ఆదివాసి దినోత్సవం దినోత్సవాలు ఆదివాసి గ్రామాలలో నవోత్సవాలు జరుపుకుందాం

## - ఏవిఎస్పి సోందే మల్లు దొర పిలుపు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ జూలై 31.

దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం కేంద్రం లో ఆదివాసి నాయకులు వరస ముద్దరాజు అధ్యక్షునలో ఏర్పాటైన సమావేశంలో ఏవీఎస్పీ జిల్లా అధ్యక్షుడు సోందె మల్లుదొర మాట్లాడుతూ ఆదివాసి గూడే గ్రామాల్లో ప్రతి ఒక ఆదివాసి తన బాధ్యతగా ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని జరుపుకుంటూ ఏ గ్రామానికి వారే ఆదివాసులు ఆకుపచ్చ జెండా ఎగరవేస్తూ నవోత్సవ ప్రపంచ ఆదివాసి దినోత్సవ కార్యక్రమాన్ని జరపాలని పిలుపునిచ్చారు ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఆదివాసులకు ఒకరోజు పండగ ఈ దినోత్సవ కార్యక్రమాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పే దిశగా మన ఆదివాసులు జరుపుకోవాలని మాట్లాడారు షెడ్యూల్ ప్రాంత మండలాల ఆదివాసులు జరుపుకొని ఆదివాసులకు గుడి అయినటువంటి ఐటీడీఏ ప్రాంగణంలో భద్రాచలం కేంద్రంలో అనేకమంది అధికారుల ముందు ఆదివాసులు ఐక్యమత్యంతో వేలాది ఆదివాసి జనాలతో డోలు సన్నాయి మోతలతో తరలి ఐటిడిఏ ముందు తొమ్మిదో తారీఖున చేరుకొని ఆదివాసిల వేషధారణాలతో ఆదివాసిల సంస్కృతి సాంప్రదాయాలను ప్రదర్శించాలని ఎందుకంటే అడ్డగోలు నక్లి ఎస్టి వాళ్లంతా ఆదివాసీల మంటూ అధికారులు ముందు నక్క వినియాలు చేస్తూ నిజమైన ఆదివాసులకు దక్కాల్సిన పలాలను దోచుకుంటూ నకిలీ ఎస్టీలు గిరిజనేతర్లను చేసుకున్న ఆదివాసి మహిళలు వారికి పుట్టిన నకిలీ వాలు ఎస్టీ పేరు చెప్పుకొని చాలా రాజా బోగాలు ఎస్టిలో అనుభవిస్తున్న వారు ఎందలో ఉన్నారని ఆదివాస సమాజం గమనించాలి నిజమైన కోయ ఆదివాసులకు అన్యాయం చేస్తున్నారు ఇలాంటి దుర్ఘట సంఘటలను చిత్త శుద్ధితో అధికారులు పూర్తిగా పరిశీలించడంలో విపల మవుతున్నారు కనుక నిజమైన ఆదివాసులగా మనమే అని చాటి



చెబుతూ ప్రపంచవ్యాప్తంగా తెలిసేలా ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని జరిపి ఈ యొక్క పండగ వాతావరణాన్ని ఎనిమిది రోజులపాటు ఆదివాసి గ్రామాలలో జరుపుకుంటూ ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని తొమ్మిదో తారీఖున అధికారికంగా జరుపుకోవాలని అదేవిధంగా ఆ రోజున సెలవు దినంగా ప్రకటించాలని ఆదివాసులంతా అధికారులను డిమాండ్ చేయాల్సిన పరిస్థితి ఉందని ఆయన వ్యాఖ్యానించారు ఈ కార్యక్రమంలో ఆదివాసి నాయకులు అపక రాజేష్ ఏవీఎస్పీ నాయకులు సొందె వెంకటరాముడు సోందె లోకేష్ తెల్లం రవి జగడి మోహన్ వరస సర్వే ష్ తదితర నాయకులు పాల్గొన్నారు

# బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు దక్కాల్సిందే

## బిసి పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు ధన్నోజు అరవింద్ చారి

నాగర్ కర్నూల్ జూలై 31 నేషనలిస్ట్ వాయిస్

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో శుక్రవారం రోజున విద్యార్థులు ఏర్పాటు చేసిన సమావేశంలో బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశంలో అసమానతలు, కుల వివక్షతలు ఉన్నంతకాలం సామాజిక రిజర్వేషన్లు కొనసాగించాలని అన్నారు. రాజకీయ రిజర్వేషన్లు లేకపోవడం వలన విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాలలో వెనుకబాటు తనం వలన మనము ఏకతాటి పైకి రాక వారి హక్కుల కోసం పోరాటం చేయలేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. దేశంలో 60% ఉన్నాం బీసీలు ఈ దేశానికి ఆర్థిక సంపద పన్నులు కట్టేది బీసీలే కాబట్టి బీసీల అభివృద్ధి దేశ అభివృద్ధి అని అన్నారు. 60 శాతం ఉన్న బీసీ సంక్షేమానికి ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని అన్నారు. అదేవిధంగా బీసీ బిల్లు పెట్టాలని. చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని అన్నారు. తెలంగాణలో కులగణన ఆధారంగా 42% రిజర్వేషన్లు కల్పించాలని తీర్మానం చేసి కేంద్రానికి పంపారని అది అమల ఏవిధంగా కృషి చేయాలని అన్నారు. అలాగే పెండింగ్లో ఉన్న విద్యార్థుల ఫీజు రీమార్స్మెంటు బకాయిలను ఎన్ని వేల కోట్ల రూపాయలు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బిసి పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దన్నోజు



అరవింద్ చారి కోరారు. సమావేశంలో బీసీ పొలిటికల్ జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గొడుగు రాజు, శంకర్, రాము, ఉదయ్ నాయకులతోపాటు, కాశన్న, శివయ్య. మన్సూర్ సఫియా, చరణ్,కాజాపాష, వేణు కుమార్, శివ, నాని, లక్ష్మణ్, సురేష్, గణేష్, జగన్ రామాంజనేయులు తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల వల్ల ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

## - రైతులు పంటల సాగులో సమతుల్యత పాటించాలి - రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి

నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి నిర్మల్....

ఇటీవల కురిసిన భారీ వర్షాలు, ప్రాజెక్టుల పరిస్థితి, పంటల సాగు, ఎల్నినో ప్రభావం తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.జిల్లాల్లో భారీ వర్షాల వలన ప్రాజెక్టుల నీటి నిల్వలు, ఇన్ఫ్లోఔట్ఫ్లో పరిస్థితులు, దెబ్బతిన్న రహదారులు, వంతెనల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మాట్లాడుతూ, రహదారులు, వంతెనలు దెబ్బతిన్నట్లయితే వెంటనే మరమ్మతులు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని సూచించారు. ప్రాజెక్టులకు వస్తున్న ఇన్ఫ్లోను దృష్టిలో ఉంచుకుని అవసరమైన మేరకు గేట్లు ఎత్తి నీటిని విడుదల చేయాలని తెలిపారు.ఎల్నినో ప్రభావం వల్ల రానున్న రోజుల్లో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున రైతులకు పంట మార్పిడి విధానాలపై వ్యవసాయ శాఖ అధికారులు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. అధిక నీటి అవసరమున్న వరి పంటకు బదులుగా ఆయిల్పామ్, కంది, నువ్వులు, పత్తి తదితర ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని తెలిపారు. కొత్త పంటల సాగుకు అవసరమైన విత్తనాల సరఫరాకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని పేర్కొంటూ రైతులు పంటల సాగులో సమతుల్యత పాటించాలని సూచించారు.సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) డెలివరీ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ, గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలతో జిల్లాలోని ప్రాజెక్టులు, చెరువులు, కుంటలు నిండాయని తెలిపారు. భారీ వర్షాలతో దెబ్బతిన్న రహదారుల మరమ్మతు పనులు వేగంగా చేపడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రానున్న రోజుల్లో ఎల్నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఎదురైనా ప్రస్తుతం కురిసిన వర్షాల కారణంగా తాగునీటి సమస్య ఉండదని పేర్కొన్నారు. రైతులు పంట మార్పిడి విధానాలు పాటించేలా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, జిల్లాలో ఆయిల్పామ్ సాగు విస్తరిస్తోందని వెల్లడించారు.ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, గతంలో




జిల్లాలో 38 శాతం వర్షపాతం లోటు ఉండగా ప్రస్తుతం అది 6 శాతానికి తగ్గిందని తెలిపారు. జిల్లాలోని 21 మండలాల్లో 17 మండలాలు సాధారణ వర్షపాతం స్థితికి చేరుకున్నాయని పేర్కొన్నారు. గతంలో నీటి ఎద్దడి మండలాలుగా ఉన్న ఇంద్రవెల్లి, భోరజ్, సిరికొండ, బోథ్, గుడిహత్నూర్, ఇచ్చోడ మండలాలు ప్రస్తుతం సాధారణ పరిస్థితికి చేరుకున్నాయని వివరించారు. ఈ ఏడాది జిల్లాలో 5,93,670 ఎకరాల్లో పంటల సాగు నమోదైందని, అందులో 4,37,698 ఎకరాల్లో పత్తి సాగు జరిగిందన్నారు. గత ఏడాదితో పోలిస్తే కంది సాగు 44 వేల ఎకరాల నుంచి 56,751 ఎకరాలకు పెరిగిందని తెలిపారు. సాత్నాల, మత్తడి వాగు ప్రాజెక్టుల్లో ప్రస్తుతం ఉన్న నీటి నిల్వలు వ్యవసాయంతో పాటు తాగునీటి అవసరాలకు ఎంతో ఉపయోగపడనున్నాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, నిర్మల్, ఆదిలాబాద్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, ఎస్. రాజేశ్వర్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డీఆర్వో రాథోడ్ రమేష్, డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నాగర్కర్నూల్ జిల్లా రేషన్ కార్డుదారులకు అలర్ట్ ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలల - రేషన్ ఒకేసారి పంపిణీ: అదనపు కలెక్టర్

నాగర్ కర్నూల్ జూలై 31 నేషనలిస్ట్ వాయిస్

రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని, రవాణా ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టిందని నాగర్కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ (పౌరసరఫరాలు) ఒక ప్రకటనలో తెలిపారు. పౌరసరఫరాల శాఖ కమిషనర్ ఉత్తర్వుల ప్రకారం జిల్లాలోని రేషన్ లబ్ధిదారులకు 2026 నెలలకు సంబంధించిన 3 నెలల ఉచిత కోటా ఆహార ఆగస్టు, సెప్టెంబర్ మరియు అక్టోబర్ -ధాన్యాలను (రేషన్ బియ్యం) ముందస్తుగా ఆగస్టు నెలలోనే పంపిణీ చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు.ఈ ముందస్తు పంపిణీ ప్రక్రియ ఆగస్టు 1వ తేదీ నుండి ప్రారంభమై, ఆగస్టు 31, 2026 లోపు ముగుస్తుంది. ఈ పంపిణీకి సంబంధించిన ముఖ్యమైన నిబంధనలు మరియు వివరాలు క్రింది విధంగాఉన్నాయి:3 నెలల బయోమెట్రిక్ తప్పనిసరి: లబ్ధిదారులు రేషన్ షాపునకు వెళ్లి బయోమెట్రిక్ (ఈ-పోస్) ద్వారా మూడు నెలలకు విడివిడిగా (ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్) వేలిముద్రలు వేసి, వేర్వేరు రశీదులు తీసుకోవాల్సి ఉంటుంది.ఒకేసారి పంపిణీ: బయోమెట్రిక్ ధృవీకరణ పూర్తయిన వెంటనే 3 నెలల కోటా బియ్యాన్ని ఒకే లావాదేవీ ద్వారా లబ్ధిదారులకు అందజేస్తారు. డీలర్ల బాధ్యత: రేషన్ డీలర్లు తమకు కేటాయించిన స్టాక్ను సకాలంలో నిల్వ చేసుకుని, ఎలాంటి ఫిర్యాదులు రాకుండా పంపిణీ చేయాలి. స్టాక్ కొరత నెపంతో లబ్ధిదారులను వెనక్కి పంపితే కఠిన చర్యలు తీసుకొనబడును.అధికారుల నిఘా: పంపిణీ ప్రక్రియను పర్యవేక్షించడానికి ప్రత్యేక రూట్ ఆఫీసర్లను నియమించడమే కాకుండా, తహశీల్దార్లు, డీఎస్ఓలు (ఇూూం), ఆర్డీఓలు (=ఇూం) నిరంతరం రేషన్ షాపులను తనిఖీ చేస్తారు.జిల్లాలోని గ్రామ, మండల, పట్టణ స్థాయిల్లోని లబ్ధిదారులందరికీ రేషన్ డీలర్లు, స్థానిక మీడియా మరియు బ్యానర్ల ద్వారా ఈ విషయమై అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించనైనది. కార్డుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆగస్టు 31వ తేదీ లోపు తమ 3 నెలల కోటాను పొందవలసినదిగా కోరనైనది.

# ఆగస్టు 06 నుంచి సెంట్రల్ ఫర్టిలైజర్ యాప్ అమల్లోకి మండల వ్యవసాయ అధికారి అనిల్

నాగర్ కర్నూల్ జూలై 31 నేషనలిస్ట్ వాయిస్



ఫార్మర్స్ రిజిస్ట్రీ లేకుంటే ముందుగా ఎరువులు బంద్... తర్వాత రైతు భరోసా, ఇతర పథకాల ప్రయోజనాలకూ ఇబ్బందే! ఆగస్టు 06వ తేదీ నుంచి సెంట్రల్ ఫర్టిలైజర్ యాప్ అందుబాటులోకి రానుంది. యూరియా, డి ఏ పి కాంప్లెక్స్ తదితర ఎరువుల కొనుగోలుకు ఫార్మర్స్ రిజిస్ట్రీ ఫార్వర్డ్ ఐడి తప్పనిసరి కానుంది.- ముందుగా ఎరువుల కొనుగోలుకు రైతు ఐడి అవసరం. రాబోయే రోజుల్లో రైతు భరోసా సహా ఇతర వ్యవసాయ పథకాల ప్రయోజనాలు పొందేందుకు కూడా ఫార్మర్స్ రిజిస్ట్రీ కీలకం కానుంది.లింగాల మండలంలో మొత్తం మంది రైతులకు గాను 13,360 మంది రైతులు రిజిస్ట్రీ లో 10114 నమోదు కాగా, ఇంకా 3246 మంది నమోదు కావాల్సి ఉంది.కావున నమోదు కాని రైతులు ఆలస్యం చేయకుండా ఆగస్టు 06వ తేదీలోపు ఫార్మర్స్ రిజిస్ట్రీ పూర్తి చేసుకొని ఫార్మర్ ఐడి పొందాలి. - ఫార్మర్ రిజిస్ట్రీ కోసం సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి గారిని సంప్రదించండి. మండల వ్యవసాయ అధికారి, అనిల్ తెలిపారు

# ప్రజాస్వామ్య స్ఫూర్తికి ప్రతీకగా హర్ష హై స్కూల్ విద్యార్థి ఎన్నికలు!

సుల్తానాబాద్ జులై-31 నేషనలిస్ట్ వాయిస్




సుల్తానాబాద్ మండలంకనుకుల గ్రామం లోని హర్ష హై స్కూల్లో విద్యార్థుల్లో ప్రజాస్వామ్య స్ఫూర్తి, నాయకత్వ లక్ష ణాలు, రాజ్యాంగ విలువలపై అవగాహన పెంపొందించే లక్ష్యంతో విద్యార్థి ఎన్నికలను ఘనంగా నిర్వహించారు. ఈ ఎన్నికలను నిజమైన ఎన్నికల తరహాలో నిర్వహించి, విద్యార్థులకు ఓటు హక్కు విని యోగం, ఎన్నికల ప్రక్రియ, ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రాముఖ్యతను ప్రత్యక్షంగా వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విద్యావేత్త ఎం. శంకరయ్య హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు, బాధ్యతలను కల్పించిందని తెలిపారు. చిన్నప్పటి నుంచే విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలు, నాయకత్వ నైపుణ్యాలు, సామాజిక బాధ్యత పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయన్నారుఓటు హక్కు విలువను ప్రతి ఒక్కరూ అర్థం చేసుకొని బాధ్యతాయుతంగా వినియోగించాలని సూచించారు. అనంతరం హర్ష హై స్కూల్ కరస్పాండెంట్ ఎం. ఉమాదేవి మాట్లాడుతూ, విద్యార్థుల సమగ్ర వికాసమే తమ విద్యాసంస్థ లక్ష్యమని, పాఠ్యాంశాలతో పాటు రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, సామాజిక బాధ్యతలపై అవగాహన కల్పించే కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో దేశానికి ఆదర్శ పౌరులుగా ఎదగాలంటే విద్యార్థులు రాజ్యాంగ విలువలను ఆచరణలో పెట్టాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియలో క్రమశిక్షణ, పారదర్శకత, నిష్పాక్షికత వంటి అంశాలను విద్యార్థులు నేర్చుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు.ఎన్నికల్లో పోటీ చేసిన విద్యార్థులు తమ ప్రచారాన్ని నిర్వహించి, సహ విద్యార్థుల మద్దతు కోరగా, విద్యార్థులు ఉత్సాహంగా ఓటు హక్కును వినియోగించారు. అనంతరం ఎన్నికల ఫలితాలను ప్రకటించి విజేతలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చార్వాక స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, సాధన డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వి. కిరణ్, హర్ష హై స్కూల్ డైరెక్టర్ ఎస్.కె. ఇక్బాల్,హర్ష హై స్కూల్ అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

# ఆషాఢ మాసం సందర్భంగా గడ్డంపల్లి ప్రభుత్వ పాఠశాలలో చిన్నారులకు పరింటాకు గ్రామ సర్పంచ్ వెన్నెల శేఖర్

నాగర్ కర్నూల్ జూలై 31 నేషనలిస్ట్ వాయిస్



ఆషాఢ మాసం సందర్భంగా గడ్డంపల్లి ప్రభుత్వ పాఠశాలలో చిన్నారులకు సంప్రదాయబద్ధంగా పరింటాకు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెన్నెల శేఖర్ మరియు 10వ వార్డు సభ్యురాలు శ్రీమతి పద్మా రేణయ్య పాల్గొని చిన్నారులతో ఆప్యాయంగా మమేకమయ్యారు.ఈ సందర్భంగా పిల్లలకు మంచి అలవాట్లు, విద్య యొక్క ప్రాముఖ్యత, పరిశుభ్రత, క్రమశిక్షణ, పెద్దలను గౌరవించడం వంటి విలువైన విషయాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులతో కలిసి ఆనందంగా గడుపుతూ వారిని చదువులో రాణించాలని, మంచి పౌరులుగా ఎదగాలని ప్రోత్సహించారు.ఇలాంటి కార్యక్రమాలు మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు చేరవేయడంతో పాటు పిల్లల్లో మంచి విలువలను పెంపొందించడంలో ఎంతో ఉపయోగపడతాయి.

# కుల వివక్షకు పూర్తిగా స్వస్తి చెప్పి, ఐక్యతతో గడ్డంపల్లిని ఆదర్శ గ్రామంగాతీర్చిదిద్దుకుందాం.“ గ్రామ సర్పంచ్ వెన్నెల శేఖర్

నాగర్ కర్నూల్ జూలై 31 నేషనలిస్ట్ వాయిస్

“మన గడ్డంపల్లి గ్రామంలో కుల, మత భేదాలకు ఎలాంటి స్థానం లేదు. అందరం ఒకే కుటుంబ సభ్యులమనే భావంతో కలిసి మెలిసి జీవిస్తున్నాం. ఎవ్వరినీ వారి కులం లేదా మతం ఆధారంగా తక్కువగా చూడకూడదు. పరస్పర గౌరవం, సమానత్వం, సోదరభావంతో ముందుకు సాగితేనే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుంది. కుల వివక్షకు పూర్తిగా స్వస్తి చెప్పి, ఐక్యతతో గడ్డంపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుకుందాం.“గ్రామ సర్పంచ్ వెన్నెల శేఖర్



PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656